RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973

SRAVANTHI Enterprises

OFFSET PRINTERS



We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ | 13 సెప్టెంబర్ 2025 శనివారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:88

## గోదావరి పుష్కరాలను దక్షిణ భారత కుంభమేళాగా నిర్వహించాలి :సీఎం రేవంత్ రెడ్డి





**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**గోదావరి పుష్కరాలను దక్షిణ భారత కుంభమేళాగా ఘనంగా నిర్వహించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గోదావరి పుష్కరాలకు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు చేయాలన్నారు. అందుకు అవసరమైన ముందస్తు ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

రాష్ట్రంలో గోదావరి తీరం వెంట ఉన్న ప్రధాన ఆలయాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యమివ్వాలని ఆదేశించారు. అదే క్రమంలో పుష్కరాల ఏర్పాట్లు, రాబోయే భక్తుల రద్దీని అంచనా వేసుకొని మౌలిక వసతులు కల్పించాలని చెప్పారు. పుష్కర స్నానాలు ఆచరించేందుకు వచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని చెప్పారు.

గోదావరి పుష్కరాల ఏర్పాట్లు, ముందస్తు సన్నద్ధతపై శుక్రవారం కమాండ్ కంట్రోల్ సెంటర్లో ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. సీఎంతో పాటు మంత్రి కొండా సురేఖ, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎం ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజు, ధార్మిక సలహాదారు గోవింద హరి తదితరులు పాల్గొన్నారు.

2027లో జులై 23వ తేదీ నుంచి గోదావరి పుష్కరాలు ప్రారంభమవుతాయి. ఇప్పటి నుంచి దాదాపు 22 నెలల వ్యవధి ఉన్నందున శాశ్వతమైన మౌలిక వసతులు, అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మహారాష్ట్ర నుంచి తెలంగాణలో ప్రవేశించే గోదావరి నదికి రాష్ట్రంలో 560 కిలోమీటర్ల తీర ప్రాంతముంది. దాదాపు 74 చోట్ల పుష్కర ఘాట్లను ఏర్పాటు చేయాల్సిన అవసరముంటుందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరం వెంట ఉన్న ధర్మపురి, కాళేశ్వరంతో పాటు అన్ని ప్రధాన ఆలయాలను మొదటగా అభివృద్ధి చేయాలని ఆదేశించారు. ప్రధాన ఆలయాల వద్ద భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని, ఆలయ పరిసరాల్లోని పుష్కర ఘాట్ల అభివృద్ధిని మొదటి ప్రాధాన్యంగా ఎంచుకోవాలని చెప్పారు. ఆలయ అభివృద్ధితో పాటు అక్కడ శాశ్వత పుష్కర ఘాట్ల నిర్మాణం చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు.

రెండో ప్రాధాన్యంగా పుష్కర స్నానాలకు వీలుగా ఉండే గోదావరి తీర ప్రాంతాలను అభివృద్ధి చేయాలని చెప్పారు. ఒకే రోజు రెండు లక్షల మంది భక్తులు పుష్కర ఘాట్లకు తరలివచ్చినా ఇబ్బంది లేకుండా రోడ్లు, రహదారుల నిర్మాణంతో పాటు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా వాహనాల పార్కింగ్, తాగు నీరు, స్నానాల ఘాట్లతో పాటు భక్తులకు అవసరమైన వసతి సదుపాయాలన్నీ ఉండేలా ప్లాన్ చేసుకోవాలన్నారు.

బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి పరివాహకంలోని ఆలయాలన్నింటినీ క్షేత్రస్థాయిలో సందర్శించి, అక్కడ అవసరమైన అభివృద్ధి పనుల జాబితాను తయారు చేయాలని చెప్పారు. ఆలయ కమిటీలు, అధికారులతో చర్చించి అక్కడ అవసరమైన ఏర్పాట్ల ప్రణాళిక రూపొందించాలన్నారు. మహా కుంభమేళాతో పాటు గతంలో వివిధ రాష్ట్రాల్లో పుష్కరాలు, ఆలయాల అభివృద్ధి, భక్తులకు అవసరమైన సౌకర్యాల రూపకల్పనలో అనుభవమున్న కన్సల్టెన్సీలను నియమించుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు.

బాసర, కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలంతో పాటు గోదావరి తీరం వెంట ఉన్న అన్ని ఆలయాలన్నింటినీ సందర్శించి విడివిడిగా ప్రాజెక్టు రిపోర్టులు సిద్ధం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న ఘాట్స్ ను విస్తరించడంతో పాటు రోడ్లు, ఇతర సౌకర్యాలను శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టేందుకు చర్యలు చేపట్టాలన్నారు. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఆలయాల అభివృద్ధికి డిజైన్లు రూపొందించాలన్నారు.

పుష్కరాల ఏర్పాట్లకు కేంద్రం ప్రభుత్వ ప్రాయోజిత పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. స్వచ్ఛ భారత్. జల్ జీవన్ మిషన్తో పాటు అందుబాటులో ఉన్న కేంద్ర పథకాలన్నింటితో సమన్వయం ఉండే పనులు గుర్తించి, వాటికి అవసరమైన అనుమతులు తీసుకోవాలని ఆదేశించారు. దక్షిణ భారత కుంభమేళాకు వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం నుంచి స్పెషల్ ప్యాకేజీ కోరేందుకు వీలుగా ఈ పనుల జాబితాను సిద్ధం చేయాలని చెప్పారు.

పుష్కరాల నిర్వహణకు ముందస్తు ఏర్పాట్లలో పర్యాటక శాఖ, నీటి పారుదల శాఖ, దేవాదాయ శాఖ సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అనుభవమున్న ఏజెన్సీలు, కన్సల్టెన్సీల సేవలను వినియోగించుకోవాలన్నారు.

## ఉపరాష్ట్రపతిగా సిపి రాధాకృష్ణన్ ప్రమాణస్వీకారం



న్యూ ఢిల్లీ సెప్టెంబర్ 12 : ఉపరాష్ట్రపతిగా సిపి రాధాకృష్ణన్ ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో రాధాకృష్ణన్ చేత రాష్ట్రపతి ద్రౌపది ముర్మూ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ, హెూంశాఖ మంత్రి అమిత్ షా, కేంద్రమంత్రులు, ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పలు రాష్ట్రాల గవర్నర్లు, ముఖ్యమంత్రులు పాల్గొన్నారు.సిపి రాధాకృష్ణన్ పూర్తి పేరు చంద్రపురం పొన్నుస్వామి రాధాకృష్ణన్. 1957లో అక్టోబర్ 20న తమిళనాడు రాష్ట్రం తిరుప్పూర్‌లో జన్మించారు. 1998, 1999లో కోయంబత్తూరు నుంచి ఎంపిగా గెలిచారు. 2004 నుంచి 2007 వరకు తమిళనాడు బిజెపి అధ్యక్షుడిగా పని చేశారు. తమిళనాడులో గతంలో 93 రోజుల పాటు 19 వేల కిలో మీటర్లు రథయాత్ర నిర్వహించారు. ఝూర?ండ్, తెలంగాణ, మహారాష్ట్ర గవర్నర్‌గా సేవలందించారు. తమిళనాడు మోడీగా రాధాకృష్ణన్‌కు బిజెపిలో మంచి పేరు ఉంది. తమిళనాడు నుంచి ఉపరాష్ట్రపతి పీఠం అధిష్ఠించిన మూడో వ్యక్తిగా ఉన్నారు. గతంలో తమిళనాడు నుంచి ఉపరాష్ట్రపతిగా సర్వేపల్లి రాధాకృష్ణన్, ఆర్ వెంకట్ రామన్ పని చేశారు.67 ఏళ్ల రాధాకృష్ణన్ మంగళవారం జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో గెలిచారు. ఆయన తన ప్రత్యర్థి బి.సుదర్శన్ రెడ్డిపై 152 ఓట్ల తేడాతో గెలిచిన విషయము తెలిసిందే. జగ్దీప్ ధనఖడ్ జూలై 21న అర్ధాంతరంగా రాజీనామా చేయడంతో ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నిక తప్పలేదు. మహారాష్ట్రలో గవర్నరుగా అదనపు బాధ్యతలు నిర్వహించడానికి గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవ్‌వ్రత్‌ను రాష్ట్రపతి ముర్మ నియమించారు. ఉపరాష్ట్రపతిగా ఎన్నికయ్యాక సి.పి.రాధాకృష్ణన్ గురువారం తన మహారాష్ట్ర గవర్నర్ బాధ్యతలను వదులుకున్నారు.

## ఆదాయ లక్ష్యాలు అందుకోవాలి క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెరగాలి

### కమర్షియల్ టాక్స్ అధికారుల సమీక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**నిర్దేశించిన లక్ష్యాలను అందుకునేందుకు కమర్షియల్ ట్యాక్స్ యంత్రాంగం యావత్తు కృషి చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో డిప్యూటీ సీఎం కమర్షియల్ టాక్స్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆదాయం కోల్పోతున్న ప్రాంతాలను గుర్తించాలని, క్షేత్రస్థాయిలో సిబ్బంది పనితీరు, వ్యాపార లావాదేవీలను కేంద్ర కార్యాలయం నుంచి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఇకనుంచి ప్రతి 15 రోజులకు ఒకసారి కమర్షియల్ ట్యాక్స్ శాఖ ప్రగతి పై సమీక్ష నిర్వహిస్తానని డిప్యూటీ సీఎం తెలిపారు. Gst రేట్ రేషనలైజేషన్ ద్వారా రాష్ట్రము కోల్పోతున్న ఆదాయాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేసి ఓ నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.



జీఎస్టీ ఎగవేత దారుల పైన కఠినంగా వ్యవహరించాలని, అదేవిధంగా నిఘా వ్యవస్థ నిరంతరం ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలని, అధికారుల నిర్లక్ష్యం మూలంగా రాష్ట్ర ఆదాయానికి గండి పడే ప్రమాదం ఉందని అన్నారు. ఉన్నత స్థాయి అధికారులు నిత్యం ఏఐ టెక్నాలజీని వినియోగించుకుని పర్యవేక్షణ సాగించాలని ఆదేశించారు.

రాష్ట్ర వ్యాప్తంగా జరిగే లావాదేవీలు పన్నుల వసూలులో వస్తున్న సమస్యలను అధిగమించడానికి యాక్షన్ ప్లాన్ రూపొందించాలని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు. గత సంవత్సరానికి ఈ సంవత్సరానికి కమర్షియల్ ట్యాక్స్ శాఖలోని ఎన్ఫోర్స్మెంట్, ఆడిట్ తదితర విభాగాల్లో సాధించిన ప్రగతిని సమీక్షించారు. ఆదాయం పెంచుకునేందుకు కమర్షియల్ ట్యాక్స్ శాఖలో అంతర్గతంగా కమిటీలు వేసి అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని సూచించారు. సమావేశంలో ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, కమర్షియల్ టాక్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ SA రిజ్వీ, కమిషనర్ హరిత, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్, ఎక్సైజ్ శాఖ కమిషనర్ హరి కిరణ్, డిప్యూటీ కమిషనర్లు సౌజన్య, వాసవి, సంయుక్తారాణి, సునీత, గీత తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంస్కృతి, సంప్రదాయాల ప్రకారం సమ్మక్క, సారలమ్మ ఆలయ ఆధునీకరణ

### మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, సీతక్క, లక్ష్మణ్ కుమార్



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**హైదరాబాద్ :- ఆసియా ఖండములో అత్యంత ప్రసిద్ధిగాంచిన సమ్మక్క, సారలమ్మ దేవాలయాన్ని గిరిజన సంస్కృతి సంప్రదాయాలు వారి మనోభావాలకు అనుగుణంగా ఆధునీకరణను చేపడుతున్నామని ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సూచనల మేరకు ఆధునీకరణకు సంబంధించిన మాస్టర్ ప్లాన్ పై శుక్రవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో పంచాయితీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఎస్.సి. అభివృద్ధి మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరామ్ నాయక్ తో కలిసి మంత్రి గారు సమీక్షించారు.గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారు ఆధునీకరణ పనులకు తుది ఆమోదం తెలిపిన తరువాత తక్షణమే పనులు ప్రారంభించి వంద రోజుల్లో పూర్తయ్యేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులకు మంత్రులు సూచించారు. భక్తులకు మరింత సౌకర్యవంతముగా ఉండేలా చేపట్టే ఆధునీకరణ పనుల్లో గిరిజనుల సాంప్రదాయాలను ప్రతిబింబించేలా ఉండాలని, ఈ విషయములో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే మేడారం ఆలయాలకు సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పరిశీలించారని, వచ్చే వారంలో ముఖ్యమంత్రి గారు స్వయంగా క్షేత్రస్థాయి పరిశీలనకు వస్తున్నందున తగు ప్రణాళికలు, సమాచారంతో సిద్దంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో పార్లమెంట్ సభ్యులు బలరామ్ నాయక్, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## గుట్ట ఆలయ అభివృద్ధిపై మంత్రి తో విప్ బీర్ల చర్చ

హైదరాబాద్, సెప్టెంబర్ 12: తెలంగాణ ప్రజల కొంగు బంగారమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పై ఆలేరు ఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య శుక్రవారం దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ను కలిసి చర్చించారు. మర్యాద పూర్వకంగా ఆయన మంత్రిని కలిసినప్పుడు ఈ చర్చ జరిగింది.ఈ సందర్భంగా జ్ఞాన సరస్వతి ఆలయం దసరా శరన్నవరాత్రి ఉత్సవాల పోస్టర్ ను మంత్రి తో కలిసి ఆయన రిలీజ్ చేశారు. అనంతరం యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధి పనులపై కొద్ది సేపు చర్చించారు.

ప్రజాబలం

13 సెప్టెంబర్ 2025 శనివారం

# యూరియా కొరత పాలకుల సృష్టి!

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో యూరియా కొరత వల్ల రైతాంగం తీవ్ర అవస్థలు పడుతున్నారు. సేద్యానికి యూరియా కీలకంగా మారింది. పైరు ఎదుగుదలకు యూరియా తప్పనిసరిగా వేయాలి. రెండు రాష్ట్రాల్లో ఖరీఫ్ సేద్యం చివరి దశకు వచ్చింది ప్రారంభంలోనే పొలంపై యూరియా చల్లాలి. రైతులు ప్రాథమిక పరపతి సంఘాలకు, ఎరువుల షాపులకు వెళ్తే యూరియా లేదనే మాట వస్తున్నది. దాంతో రైతాంగం తీవ్ర ఆందోళనకు గురయ్యారు. సకాలంలో యూరియా చల్లకపోతే దిగుబడి తగ్గుతుందని ఆందోళన చెందుతున్నారు. యూరియా కోసం తెలంగాణ రైతాంగం రెండు నెలలుగా ఆందోళన చేస్తున్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పిఎసిఎస్)వద్ద, ఎరువుల దుకాణాల వద్ద పడిగాపులు పడుతున్నారు. పనులు మానుకుని వర్షానికి, ఎండలకు తట్టుకుని క్యూ లైన్లలో నిలబడుతున్నారు. గంటల తరబడి నిలబడ లేక వరుసలో చెప్పులుపెట్టి సేద తీరుతున్నారు. తెలంగాణ కోటి 32 లక్షల ఎకరాల్లో పంటలు సాగు చేస్తున్నట్లు ఆ రాష్ట్ర వ్యవసాయ శాఖ అంచనాగా ఉంది. అందులో 62.46 లక్షల ఎకరాల్లో వరి సేద్యం చేస్తున్నారు. 48.93 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేస్తున్నారు. కంది 6.69 లక్షల, మొక్కజొన్న 5.21 లక్షల ఎకరాల్లో రైతు సేద్యం ఉంది. ఈ ఖరీఫ్ సేద్యానికి 9.80 లక్షల టన్నుల యూరియా అవసరమని రాష్ట్ర వ్యవసాయ శాఖ అంచనా వేసింది. కేంద్ర 9.8 లక్షల యూరియా కేటాయించింది. 2025 ఆగస్టు నాటికి కేంద్రం నుంచి 8.32 లక్షల టన్నుల యూరియా రావాల్సి ఉండగా, 5.12 లక్షల టన్నులు మాత్రమే వచ్చింది. కేంద్రం నుంచి ఏప్రిల్ 1.70 లక్షల టన్నులు, మే 1.60 లక్షలు, జూన్‌లో 1.70 లక్షలు, జులైలో 1.60 లక్షలు, ఆగస్టులో 1.70 లక్షల టన్నులు మాత్రమే వచ్చింది. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ నుండి రాష్ట్రానికి అత్యధిక శాతం యూరియా రావాల్సి ఉంది. సాంకేతిక కారణాలు, రిపేర్లతో మూడు సార్లు షట్‌డౌన్ అయింది. దీంతో ఆగస్టు వరకు 1.69 లక్షల టన్నుల యూరియా రావాల్సి ఉండగా, 1.06 లక్షల టన్నులు మాత్రమే సరఫరా అయ్యింది. రామగుండం ఫ్యాక్టరీ సక్రమంగా పనిచేయక పోవటానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే కారణం. రెండు ప్రభుత్వాలు ఫ్యాక్టరీని పట్టించుకోలేదు. యూరియా కొరత తీవ్రమైన తర్వాత మాత్రమే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు.

తెలంగాణలో ఎక్కువగా దొడ్డ యూరియాను రైతులు వినియోగిస్తారు. దొడ్డ యూరియాను ఎప్పుడూ అధికారులు ప్రత్యేక కేటాయింపులు చేయలేదు. నేడు పిఎసి ఎస్ (ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు) లకే కాకుండా ఇతర సంస్థలకు కూడా కేటాయిస్తున్నారు. జిల్లాలకు వచ్చే యూరియాలో 60% పిఎసి ఎస్‌లకు, 40% ఆయా కంపెనీల ఏజన్సీలు కలిగిన ప్రైవేట్ సంస్థలకూ కేటాయిస్తున్నారు. ఫలితంగా పిఎసిఎస్ లకు రావాల్సిన యూరియా తగ్గి రైతులకు సరిపోను యూరియా లభించటం లేదు. అగ్రి రైతు సేవా కేంద్రం, ఎన్‌డిసిఎం ఎస్ (డిస్ట్రిక్ కస్టమర్ మేనేజ్ మెంట్ సిస్టమ్) ఫార్మర్ ప్రొక్యూర్‌మెంట్ ఆర్గనైజేషన్‌లలో యూరియా కొనుగోలుతోపాటు ఇతర పురుగు మందులను లింక్ పెట్టి విక్రయిస్తున్నారు. ఇది రైతుకు అదనపు ఆర్థిక భారంగా మారింది. ప్రతి సారి కంటెయినర్ రాగానే ఒక్కో షాపు నుంచి 15 నుంచి 20 వేలు తీసుకుని వారికే అధికారులు కేటాయిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 2025 ఖరీఫ్ సీజన్‌లో ఇప్పటి వరకు 8.21 లక్షల ఎకరాల్లో రైతులు పంటలు సాగు చేశారు. 6.22 లక్షల టన్నుల యూరియాను కేంద్రం కేటాయించింది. గత సంవత్సరం కన్నా 10,138 టన్నుల తక్కువ. 2024 సంవత్సరంలో ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు 4,69,297 టన్నులు సరఫరా కాగా, ఈ సంవత్సరం 3,72,246 టన్నుల మాత్రమే కేంద్రం నుండి సరఫరా జరిగింది. తగ్గింపు 96 వేల టన్నులకు పైగా ఉంది. ఆగస్టుకి లక్షా 30 వేల టన్నుల యూరియా కేంద్రం సరఫరా చేయాల్సి ఉండగా, అందింది 49,485 టన్నులు మాత్రమే. తాజా 53 వేల మెట్రిక్ టన్నులు అదనంగా కేటాయించినట్లు కూటమి ప్రభుత్వ చెప్పటం దాని వంచనకు నిదర్శనం. ఆగస్టు నెల కోటాలో ఇంకా కేంద్రం నుంచి 81 వేల టన్నులు రావాల్సిన దానిలో 53 వేల టన్నులు కేంద్రం విడుదల చేసినా ఇంకా 28 వేల టన్నులు కేంద్రం నుంచి రావాల్సి ఉంది. దీన్ని గమనిస్తే అదనంగా కేంద్రం యూరియా కేటాయింపు ఎక్కడ. 53 వేల కేటాయింపుల్లో కూడా కాకినాడ పోర్టు నుండి 17,293 టన్నులు దిగుమతి చేసుకోవటానికి మాత్రమే కేంద్రం జిఒ విడుదల చేసింది. మిగతా యూరియా విషయం కేంద్రం ప్రస్తావించలేదు. దేశవ్యాప్తంగా యూరియా కోత 10% ఉండగా, రాష్ట్రంలో 25%గా ఉంది. ఈ వాస్తవాన్ని కూటమి ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా మరుగుపరుస్తున్నది. సెప్టెంబర్ 9 నాటికి 22 జిల్లాల్లో యూరియా కొరత ఏర్పడింది. ఎన్‌డిఎ ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా ఉండి కూడా రాష్ట్రానికి కావాల్సిన యూరియాను కేంద్రంనుంచి తెచ్చుకోలేకపోవటం చంద్రబాబు కూటమి ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనం. యూరియా కొరతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే కారణం. దేశపాలకులు అధికారం చేపట్టి 78 సంవత్సరాలైనా వ్యవసాయ అవసరాలకు సరిపోను యూరియా ఉత్పత్తి చేయడంలో విఫలమయ్యారు. దేశంలో 32 యూనిట్లలో యూరియా ఉత్పత్తి జరుగుతున్నది. 2023- 24లో 283 మిలియన్ టన్నుల ఉత్పత్తి జరిగింది. ఇది దేశ అవసరాలకు సరిపోక లక్షల టన్నుల యూరియా దిగుమతి చేసుకుంటున్నాము. 2021 -22లో 6.52 మిలియన్ డాలర్ల విలువైన 10.16 మిలియన్ టన్నుల యూరియా దిగుమతి అయ్యింది. 2022- 23లో 10 మిలియన్ టన్నులు, 2023 -24లో 7 మిలియన్ టన్నుల యూరియా మోడీ ప్రభుత్వం దిగుమతి చేసుకుంది. ప్రధానంగా చైనా, సౌదీ అరేబియా, ఒమన్, ఈజిప్టు, ఉక్రెయిన్, ఖతార్ నుండి దిగుమతి జరుగుతున్నది. యూరియా సబ్సిడీని తగ్గించుకునేందుకు మోడీ ప్రభుత్వం యూరియాను 10% తగ్గుదలను సృష్టించింది. ఈ సంవత్సరం చైనా నుండి యూరియా దిగుమతి జరగలేదు. వ్యవసాయ శాఖ నివేదిక ప్రకారం ఆగస్టు 1,2025 నాటికి దేశంలో 37.19లక్షల టన్నుల యూరియా నిల్వఉంది. గత సంవత్సరం కన్నా 49.24 లక్షల టన్నులు తక్కువ. ఉత్పత్తి, నిల్వతగ్గటంతో రాష్ట్రాలకు ఇవ్వాల్సిన కేటాయింపుల్లో మోడీ ప్రభుత్వం తగ్గింపులు చేస్తున్నది. దాని ఫలితమే తెలుగు రాష్ట్రాల్లో యూరియా కొరత. యూరియా కొరతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలే కారణమని రైతాంగం గ్రహించి, రైతులకు కావాల్సిన యూరియా తక్షణమే సప్లయ్ చేయాలని, కొత్త యూరియా యూనిట్లను నెలకొల్పి యూరియా ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించాలని, ప్రైవేట్ సంస్థలకు యూరియా కేటాయింపులు చేయరాదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా తెలుగు రాష్ట్రాల ప్రజలు ఉద్యమ బాటపట్టాలి.

# ఆఫ్రికన్ ప్రతినిధులు వ్యవసాయ‌శాఖ మంత్రితో భేటీ - విత్తన రంగంలో సహకారంపై చర్చలు



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ రంగం, ముఖ్యంగా విత్తనోత్పత్తి రంగంలో

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**సాధించిన ప్రగతిని స్వయంగా తెలుసుకోవడానికి వచ్చిన ఆఫ్రికన్ ప్రతినిధి బృందం ఈరోజు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి గారిని మర్యాదపూర్వకంగా కలిసింది.నిన్న హైదరాబాద్‌లో జరిగిన సీడ్ సమ్మిట్‌లో పాల్గొనేందుకు వచ్చిన ఆఫ్రికన్ సీడ్ ట్రేడ్ అసోసియేషన్ సెక్రటరీ, ఇతర ప్రతినిధులు ఈరోజు మంత్రి గారి నివాసంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా, తెలంగాణలో రైతుల సంక్షేమం కోసం రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాలను, విత్తనోత్పత్తి రంగంలో ప్రభుత్వం మరియు ప్రైవేట్ సంస్థల భాగస్వామ్యంతో సాధించిన అద్భుతమైన విజయాలను మంత్రి వివరించారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం విత్తన హబ్‌గా రూపుదిద్దుకుందని, దేశీయ అవసరాల కోసం సరఫరా అయ్యే మొత్తం విత్తనంలో దాదాపు 60% తెలంగాణ నుండే వెళ్తోందని మంత్రి తెలిపారు. రైతులకు నాణ్యమైన విత్తనాన్ని అందించడంలో తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను, పరిశోధన మరియు అభివృద్ధికి ఇస్తున్న ప్రాధాన్యతను ఆయన ఆఫ్రికన్ ప్రతినిధులకు తెలియజేశారు.ఆఫ్రికన్ ప్రతినిధులు తెలంగాణ విత్తన రంగంలో సాధించిన పురోగతిని, రైతుల కోసం అమలు చేస్తున్న పథకాలను అభినందించారు. భవిష్యత్తులో తెలంగాణ ప్రభుత్వంతో విత్తన రంగంలో సహకారాన్నిపెంపొందించుకోవాలని ఆకాంక్షించారు. ఈ సమావేశం ఇరు దేశాల మధ్య వ్యవసాయ రంగంలో పరస్పర సహకారానికి మార్గం సుగమం

# సింగరేణిని బతికించుకోవాలి

## ఆలోచించి మార్గం కనిపెట్టండి అండగా ఉంటాం


## సింగరేణి కార్మిక సంఘం నాయకులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**సింగరేణిని బతికించుకోకపోతే భవిష్యత్తు తరాలకు ఏమి ఇవ్వలేం.. సింగరేణిని పది కాలాలపాటు కాపాడుకునేందుకు ఏం చేయాలో కార్మిక సంఘాలు ఆలోచించి మార్గం కనిపెట్టండి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో సింగరేణి కార్మిక సంఘాలతో డిప్యూటీ సీఎం సమావేశం అయ్యారు. సింగరేణి సంస్థలో పనిచేసే వారు సంస్థ గురించి విధానపారమైన నిర్ణయాలు తీసుకోకపోతే నష్టం జరుగుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. మారిన ప్రపంచ ఆర్థిక పరిస్థితుల్లో ఎక్కడ తక్కువ ధరకు బొగ్గు లభిస్తే అక్కడ కొనుక్కునే అవకాశం ఏర్పడింది. ఈ నేపథ్యంలో సింగరేణి ఉత్పత్తి చేసే బొగ్గు అమ్మకం కాకపోతే మిగిలిపోయే ప్రమాదం ఏర్పడుతుంది. అన్ని సంఘాలు సమావేశమై సింగరేణి భవిష్యత్తు గురించి నిర్ణయాలు తీసుకోవాలి, వాటిని అమలు చేసేందుకు సహకారం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ప్రభుత్వాలు వస్తుంటాయి పోతుంటాయి సంస్థను బతికించుకునేందుకు ఉన్న అన్ని మార్గాలు అన్వేషించాలని కార్మిక సంఘాలకు సూచించారు. కార్మిక సంఘాలు అవగాహన లేకుండా హిస్టారికను మాట్లాడితే సంస్థపు నష్టం జరుగుతుంది. మారిన ఆర్థిక పరిస్థితులు, ఓపెన్ మార్కెట్లో బొగ్గు కొనుగోలు చేసే పరిస్థితి పోటీలో నిలబడాలంటే ఏం చేయాలి అనే విషయాలను సింగరేణి అధికారులు కార్మికులకు భోజనం పెట్టి వివరించాలని, ఆఫ్ డే లీవ్ ఇచ్చి మరి విషయాలను వివరించాలని సింగరేణి అధికారులకు తెలియజేసినట్లు తెలిపారు. సమావేశంలో మినిమం వేజ్ బోర్డు చైర్మన్ జనక ప్రసాద్, కార్మిక సంఘం నాయకులు ధర్మపురి, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# మమత హాస్పిటల్ లో అరుదైన ఆపరేషన్





**ఖమ్మం ప్రతినిధి సెప్టెంబర్ 12 (ప్రజాబలం)** ఖమ్మం మమత హాస్పిటల్ లో హుజూర్‌నగర్ నుండి 5 నెలల గర్భంతో ఉన్న 28 ఏళ్ల మహిళకు తీవ్రమైన కడుపు నొప్పి వచ్చింది. ఇమేజింగ్‌లో 12 9 12 సెం.మీ. పరిమాణంలో క్షీణించిన ఫైబ్రాయిడ్ బయటపడింది. రెండవ త్రైమాసికంలో ఆ ద్రవ్యరాశిని చాలా జాగ్రత్తగా విడదీసి తొలగించారు. రోగి క్రమం తప్పకుండా ఫాలో-అప్‌లను కొనసాగించాడు మరియు తరువాత సాధారణ యోని డెలివరీ ద్వారా ఆరోగ్యకరమైన మగబిడ్డను ప్రసవించాడు అంతేకాకుండా సూర్యాపేట నుండి వచ్చిన 36 ఏళ్ల మహిళకు గతంలో సిజేరియన్ ఆపరేషన్ మరియు ప్రతిస్కందకాలతో పుట్టుకతో వచ్చే గుండె జబ్బులు ఉన్నాయి, ఆమె గర్భం దాల్చిన వ నెలలో సంక్లిష్టమైన అండాశయ తిత్తి ఉన్నట్లు నిర్ధారణ అయింది. ప్రారంభంలో గమనించిన తిత్తి 5వ నెల నాటికి 7
7 సెం.మీ.కు విస్తరించి కడుపు నొప్పిని కలిగించింది. ఆమె లాపరోస్కోపిక్ శస్త్రచికిత్స చేయించుకుంది, ఈ సమయంలో వాపు ఉన్న అపెండిక్స్ కూడా తొలగించబడింది. ఆమె గర్భం అంతటా జాగ్రత్తగా పర్యవేక్షించారు మరియు తరువాత సిజేరియన్ ద్వారా ఆరోగ్యకరమైన బిడ్డను ప్రసవించారు ఈ సందర్భంగా మమతా ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి శ్రీమతి పువ్వాడ జయ శ్రీ మమత హాస్పిటల్ లో లేటెస్ట్ టెక్నాలజీ తో అరుదైన ఆపరేషన్లు చేస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్ గీత, డాక్టర్ మనీషా, డాక్టర్ రామస్వామి, డాక్టర్ కళ్యాణి %ం% డాక్టర్ జాహ్నవి తదితరులు పాల్గొన్నారు

# జోయాలుక్కాస్ వారి కూకట్‌పల్లిలోని రెండవ షోరూంలో ప్రపంచ స్థాయి ఆభరణాలను అనుభవించండి



**కూకట్‌పల్లి (ప్రజాబలం) సెప్టెంబర్ 12:** ప్రపంచంలోని అభిమాన ఆభరణాల వ్యాపారి జోయాలుక్కాస్, సెప్టెంబర్ 12న కూకట్‌పల్లిలో తమ రెండవ సరికొత్త షోరూమ్‌ను ప్రారంభించడం ద్వారా మరొక మైలురాయిని చేరుకున్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం ఒక కన్నుల పండుగగా జరిగింది, దీనికి ప్రముఖులు, సెలబ్రిటీలు జోయాలుక్కాస్ గ్రూప్ సీనియర్ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా, ప్రారంభ ఆఫర్ వ్యవధిలో ప్రతి కొనుగోలుపై ప్రతి కస్టమర్‌కు ఒక ఖచ్చితమైన ఉచిత బహుమతి లభిస్తుంది. ఈ కొత్త షోరూమ్ అంతర్జాతీయ ప్రమాణాల ఇంటీరియర్, విశాలమైన లేఅవుట్ వెచ్చని, కస్టమర్-ఫస్ట్ విధానంతో ఆభరణాల రిటైల్ రంగంలో ఒక కొత్త ప్రమాణాన్ని నెలకొల్పుతుంది. వినియోగదారులు ప్రతి సందర్భానికి అభిరుచికి తగినట్లుగా రూపొందించబడిన సాంప్రదాయం నుండి సమకాలీన డిజైన్‌ల వరకు ఉన్న ఆభరణాల సేకరణల అవార్డు గెలుచుకున్న పోర్ట్‌ఫోలియోను అన్వేషించవచ్చు.

ప్రదర్శించబడిన సేకరణలలో అనుగ్రహ టెంపుల్ జ్యువెలరీ, ప్రైడ్ డైమండ్స్, ఎలిగాంజా పోల్కీ డైమండ్స్, యువ ఎవ్రీడే జ్యువెలరీ, అపూర్వ యాంటిక్ కలెక్షన్ రత్న ప్రెషియస్ స్టోన్ జ్యువెలరీ ఉన్నాయి, అలాగే బంగారం వజ్రాలలో సరికొత్త 2025 డిజైన్‌లు కూడా ఉన్నాయి, ఇవి ఖచ్చితంగా ఆభరణాల ప్రేమికులను మంత్రముగ్ధులను చేస్తాయి.ప్రారంభోత్సవం సందర్భంగా జోయాలుక్కాస్ గ్రూప్ ఛైర్మన్ డాక్టర్ జాయ్ అలుక్కాస్ మాట్లాడుతూ, కూకట్‌పల్లిలో మా రెండవ షోరూమ్‌ను ప్రారంభించడం ప్రపంచ స్థాయి ఆభరణాలు కస్టమర్ సేవ యొక్క మా వారసత్వాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడం మాకు గర్వంగా ఉంది. ప్రతి కొత్త ప్రారంభోత్సవం ప్రపంచాన్ని అలంకరించే మా దృష్టిని బలోపేతం చేస్తుంది మా నమ్మకమైన కస్టమర్‌ల విశ్వాసం ప్రేమను ప్రతిబింబిస్తుంది. జోయాలుక్కాస్ యొక్క అసమానమైన శోభను అనుభవించడానికి షోరూమ్‌ను సందర్శించమని మేము అందరినీ ఆహ్వానిస్తున్నాము. అన్నారు.

# నేపాల్‌లో సోషల్ మీడియా ప్రకంపనలు..

నేపాల్‌లో యువత విషయానికి వస్తే నిరుద్యోగం 19.2 శాతం ఉంది. తలసరి ఆదాయం కేవలం 1,300 డాలర్లతో పేదరికం తాండవిస్తోంది. వర్గపరమైన అసమానతలు దేశంలో ఒకవైపు కనాకష్టమైన జీవితాన్ని, మరొకవైపు హద్దుల్లేని విలాస జీవితాన్ని సృష్టిస్తున్నాయి. వ్యవస్థపై ప్రజల అసంతృప్తి ఏవిధంగా విస్ఫోటనం చెందుతుందో ఒక పట్టాన అర్థం కాని పరిణామాలు ప్రపంచమంతటా అలుముకుంటున్నాయి.నేపాల్ నుంచి ప్రస్తుతం ఫ్రాన్స్ వరకు చెలరేగిన ప్రజాందోళనలు ఒకటే విషయాన్ని చెబుతున్నాయి. తిరుగుబాట్లను ఎవరు ప్రేరేపిస్తున్నారనేది? ఇది చర్చనీయాంశమే కానీ ప్రజా అసమ్మతి కట్టు తప్పుతోందన్నదే ఆ వాస్తవం. అయినా అక్కడి యువత ఈ అసమానతలను వేటినీ పెద్దగా పట్టించుకోలేదు. చేతి వేళ్లలో ప్రపంచాన్ని చూపించడం మాత్రమే కాదు. తమ సమస్యలను ఫ్రీగా పంచుకునే అవకాశాలను అందిస్తున్న సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లు తమకు అందుబాటులో లేకుండా మొత్తంగా బ్యాన్ విధించడంతో ఆగ్రహోదగ్రులై వీధుల్లోకి వచ్చేసింది యువత. ఈ పరిణామం యావత్ ప్రపంచానికి ప్రమాద ఘంటికలను మోగిస్తోంది. ప్రజలకు ఏవి అందివ్వకపోయినా ఫర్వాలేదు. సోషల్ మీడియాను దూరం చేస్తే వీధుల్లో విప్లవాలు చెలరేగిపోతాయి అనే హెచ్చరికే ఇది. నేపాల్‌లో జరిగిన ఆకస్మిక పరిణామాలపై రకరకాలుగా వ్యాఖ్యానిస్తున్నారు. అమెరికా కుట్ర దీనికి కారణం అని కొందరు.. చైనా ఉచ్చులోకి పోయినందుకే శ్రీలంక మొదలుకుని పాక్, బంగ్లాదేశ్, నేపాల్ వరకు అన్ని దేశాలు రాజకీయ అస్థిరత్వానికి లోనై ప్రభుత్వాలే కూలిపోతున్న పరిస్థితులు ఏర్పడుతున్నాయని కొందరు విశ్లేషిస్తున్నారు. నిజానికి బయట దేశాల కుట్రల మాటేమో కానీ గ్లోబలైజేషన్ మాయలో పడి ఆ ఊబిలోంచి బయటపడలేక గిలిగిల్లాడే ప్రతి దేశం సొంత ప్రజలకు ద్రోహం తలపెడుతూనే ఉంది. ప్రభుత్వ విధానాలు నేరుగా తమ జీవితాలను ధ్వంసం చేస్తున్న నేపథ్యంలోనే దక్షిణాసియా దేశాల ప్రజలు తిరగబడుతున్నారు. తమ విధానాలను తీవ్రంగా విమర్శిస్తున్నారంటూ భావ వ్యక్తీకరణ సాధనాలను కూడా అడ్డుకుంటున్న దాని పరిణామాలే ప్రస్తుతం నేపాల్ ఘటనకు కారణం.

రేపు రేపు మన దేశంలోనూ ఇలాంటి ఉత్పాతాలు రావని చెప్పడానికి లేదు. ప్రజా వ్యతిరేకత ఏ రూపంలో సాగినా సరే అది ప్రభుత్వాలను కుప్పకూల్చేస్తోందన్నది ఆయా పాలక వర్గాలు మరవకూడదు. సంక్షేమ పథకాలను ఇచ్చినా, అమలు చేసినా, కోత విధించినా పట్టించుకోని యువత ఇప్పుడు తమ మొబైల్‌పై ప్రభుత్వాలు చేయి వేస్తే సహించమని తేల్చి చెబుతోంది. టెక్నాలజీ కొత్త పుంతలు తొక్కుతున్న వేళ.. నేపాల్ ఘటన పరిమితార్థంలో అయినా సరే.. సరికొత్త ప్రజా విప్లవం అనే చెప్పాలి. ఇకపై సోషల్ మీడియాపై, భావ వ్యక్తీకరణ స్వేచ్ఛపై దాడి చేయడం, బ్యాన్ చేయడం వంటి దుస్సాహసిక ప్రయత్నాలకు తలపడే ఏ ప్రభుత్వమైనా ఒకసారి నేపాల్ కేసి చూస్తే బాగుంటుంది.

మన దేశం చుట్టూ ఇలాంటి అస్థిర పరిస్థితులు ఉన్నా బలమైన నాయకత్వంలో దేశం ఉంది కాబట్టే ఇక్కడ ఏమీ అలాంటివి జరగవు అనే వాదనలు కూడా బలంగా వినిపిస్తున్నాయి. ఆర్థిక పునాదులు ఇతర దేశాలతో పోలిస్తే బలంగా ఉండటం. పారిశ్రామిక, వస్తుసేవల, వ్యవసాయ ఉత్పత్తులకు ఎలాంటి ఆటంకం లేకుండా దశాబ్దాలుగా సజావుగా సాగుతుండటం మినహాయిస్తే ఇతర దేశాల ప్రజలు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలూ మన దేశంలోనూ ఉన్నాయి. పరిస్థితులు ఏమాత్రం వికటించినా జన విస్ఫోటనం మన దేశంలోనూ జరగబోదని చెప్పలేం. అదే సమయంలో నేపాల్ పరిణామాలను విప్లవాత్మక తిరుగుబాటు అని సూత్రీకరించడం కష్టం. అక్కడి పాలక వ్యవస్థను కూకటి వేళ్లతో సహా పెకిలించి వేయాలని ఎవరూ కోరడం లేదు. అధికారిక చట్టాల్లో మౌలిక మార్పును వారు కోరుకుంటున్నారు. తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడటం, సైన్యం చెప్పినట్లు త్వరలో ఎన్నికలు జరగటం సాధ్యపడినప్పుడు ప్రజల అశాంతి తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని గ్రహించాలి. మన చుట్టూ ఉన్న పొరుగు దేశాల్లో ఆర్థిక సంక్షోభం చుట్టుముట్టి ప్రభుత్వాలకు ప్రభుత్వాలే వరుసగా కూలిపోతుంటే 11 సంవత్సరాలుగా కేంద్రంలో ఎన్‌డీఏ ప్రభుత్వం స్థిరంగా, సుస్థిరంగా నిలబడి ప్రపంచం ముందు తన సత్తా చాటుతోందంటా కొందరు పొగుడుతున్నారు. కానీ వీళ్లు మర్చిపోతున్నదేమిటంటే ఒక సంవత్సరం ఆర్థిక పరిస్థితులు ఏ కారణం వల్ల అయినా తలకిందులైపోతే, ప్రజల కనీస అవసరాలను పూర్తిగా గాలికొదిలేసే పరిస్థితి సంభవిస్తే ఇండియా కూడా పైన పేర్కొన్న దేశాల సరసన నిలబడటం ఖాయం. సోషల్ మీడియాను బ్యాన్ చేశారన్న కసితో తాజాగా నేపాల్ యువత జాంబీల్లాగా వీధుల్లోకి వచ్చి కనిపించిన దాన్నల్లా ధ్వంసం చేస్తున్నారు. పరిస్థితులు విషమిస్తే ఇండియా రోడ్లపై కూడా ఇలాంటి జాంబీలు మొబైల్స్ పట్టుకుని తిరగడం ఖాయం.

## తురకపాలెం మరణాలపై కొనసాగుతున్న మిస్టరీ

గుంటూరు, సెప్టెంబర్ 12, గుంటూరు జిల్లా తురకపాలెంలో వరుస మరణాలు సంచలనంగా మారాయి. అధికారులను పరుగులు పెట్టించిన ఘటను అసలు కారణం ఏంటనేది ఇంత వరకు వెలుగులోకి రాలేదు. ఎన్ని రకాల పరీక్షలు చేస్తున్నా ప్రయోజనం లేదు. దీంతో స్థానికంగా ఉన్న ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయి. ఢిల్లీ నుంచి వచ్చిన జాతీయ వ్యాధి నియంత్రణ బృందం అక్కడ మరికొన్ని పరీక్షలు చేస్తోంది. అసలు విషయం గుర్తించే పనిలో ఉంది. ఓవైపు వైద్య పరీక్షలు కొసాగిస్తూనే మరోవైపు ఇతర కారణాలపై అధికారులు ఆరా తీశారు. ఈ క్రమంలోనే కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. దీంతో ఈ మిసరీ మరణాల కేసు మరో మలుపు తిరిగేటట్టు కనిపిస్తోంది. ఆర్ఎంపీ వైద్యుడి నిర్లక్ష్య వైద్యం కారణంగానే ఇదంతా జరిగిందనే అనుమానాన్ని అధికారులు వ్యక్తం చేస్తున్నారు. కాలం చెల్లిన సెలైన్ వాడకం, మితి మీరిన డోస్‌లో మందులు ఇవ్వడంతో ఇలాంటి పరిస్థితి వచ్చిందా అన్న కోణంలో దర్యాప్తు ప్రారంభించారు.తురకపాలెంలో జ్వరం వచ్చిన తర్వాత చాలా మంది బాధితులు అనుమానిత ఆర్ఎంపీ వద్దే చికిత్స చేయించుకున్నారని తెలుస్తోంది. వారికి చికిత్స చేసే క్రమంలో కాలం చెల్లిన సెలైన్‌తోపాటు, మోతాదుకు మించిన యాంటీబయాటిక్స్ వాడినట్టు అధికారులు గుర్తించారు. ఈ చర్యల వల్ల బాధితులకు జ్వరాలు తగ్గకపోవడంతోపాటు ప్రాణాంతకంగా మారినట్టు భావిస్తున్నారు. పరిస్థితి చేయి దాటిపోయిన తర్వాత వాళ్లంతా వేర్వేరు ఆసుపత్రులను ఆశ్రయించారని తెలుస్తోంది.కుటుంబ సభ్యులు, గ్రామస్థులతో మాట్లాడిన తర్వాత అధికారులు ఆర్ఎంపీ వైద్యంపై క్లారిటీకి వచ్చారు. దీంతో ఆర్ఎంపీ నిర్వహిస్తున్న క్లినిక్‌లో జిల్లా వైద్యాధికారులు తనిఖీలు చేపట్టారు. ఈక్రమంలో యాంటీబయోటిక్ మందులు గుర్తించారు. అనంతరం క్లినిక్‌ను సీజ్ చేశారు. ప్రస్తుతం అధికారుల అదుపులోనే ఆర్ఎంపీ ఉన్నారు. చేసిన వైద్యంపై ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి వైద్యం ఎవరు చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరిస్తున్నారు

ఆర్ ఎంపీ క్లినిక్ సీజ్

భయానికి కేరాఫ్ అడ్రస్‌గా మారిపోయిన తురకపాలెంలో గ్రామంలోని ఓ ఆర్ఎంపీ నడుపుతోన్న క్లినిక్‌ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి విజయలక్ష్మి సీజ్ చేశారు. మృతుల్లో కొందరు ఆర్ఎంపీ వద్దే తొలుత చికిత్స పొందినట్లు గుర్తించారు. అధిక మోతాదులో యాంటీబయాటిక్స్‌ను బాధితులకు ఆర్ఎంపీ ఇచ్చినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. అంతేకాదు, ఎక్కువగా సెలైన్ల వాడకం కూడా ఇన్‌ఫెక్షన్‌కు కారణమని భావిస్తున్న అధికారులు.. ఆర్ఎంపీ క్లినిక్‌ను సీజ్ చేసినట్టు వెల్లడించారు. అయితే, ఈ స్థానికులు మాత్రం ఆ ఆర్ఎంపీ వైద్యంపై విశ్వాసం వ్యక్తం చేయడం గమనార్హం. గత పదేళ్లుగా అతడు తమకు వైద్యం చేస్తున్నాడని, ఎప్పుడూ ఏం కాలేదని చెబుతున్నారు. తమ పిల్లలకు జ్వరం వచ్చినా ఆయన దగ్గరకే వెళ్తామని, చుట్టుపక్కల పది గ్రామాల్లో అతడు వైద్యం చేస్తున్నాడని అంటున్నారు.దాదాపు మూడు వేల జనాభా ఉన్న పల్నాడు జిల్లా తురకపాలెం గ్రామంలో గత ఐదు నెలల్లోనే 28 మంది చనిపోయినట్టు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఇటీవల వెల్లడించారు. జులై, ఆగస్టులోనే 20 మంది వరకు మరణించారు. పలువురు అతి ప్రమాదకరమైన 'మెలియాయిడోసిస్' అనే ఇన్‌ఫెక్షన్‌తో బాధపడుతున్నట్టు తెలుస్తోంది. గుంటూరు జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్న ఆరుగురిలో ఒకరికి 'మెలియాయిడోసిస్' పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. కానీ, మెలిన్ అనే బ్యాక్టీరియా వల్లే ఈ మరణాలు చోటుచేసుకుంటున్నాయని అధికారులు చెబుతున్నారు. గ్రామంలో వైద్య శిబిరం కొనసాగుతుండగా.. గ్రామస్థులకు స్వయంగా ప్రభుత్వమే ఆహారం, తాగునీరు అందజేస్తోంది. అటు, పారిశుధ్య కార్యక్రమాలను చేపట్టారు. వీధులు, పరిసరాలతో పాటు 68 నీటి ట్యాంకులను శుభ్రపరిచారు.మరోవైపు, తురకపాలెంలో పరిస్థితి అదుపులోకి వచ్చిందని జీజీహెచ్ వైద్యులు తెలిపారు. మెలియాయిడోసిస్ లక్షణాలతో ఆసుపత్రి చేరిన ఇద్దరు కోలుకోవటంతో వారిని డిశ్చార్జ్ చేశామని చెప్పారు. మరికొందరు అనుమానితుల నివేదికలు రావాల్సి ఉందని పేర్కొన్నారు. అటు, ఎన్‌సీడీఏ ఆధ్వర్యంలోని వైద్య నిపుణుల బృందం కూడా గ్రామంలో పర్యటించి, గ్రామస్థుల ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసింది.

## వీడిన శ్రీవారి పింక్ డైమండ్ మిస్టరీ

తిరుమల, సెప్టెంబర్ 12, తిరుమల శ్రీవారి పింక్ డైమండ్ మిస్టరీ వీడింది. అసలు నిజం వెలుగులోకి వచ్చింది. అది అసలు పింక్ డైమండ్ కాదు కెంపు... 1945లో మైసూరు మహారాజు శ్రీవారికి బహూకరించారు1945 జనవరి 9న మైసూరు మహారాజు జయచామరాజేంద్ర వడియార్ తిరుమల శ్రీవారి దర్శనం కోసం వచ్చి, తాను బాల్యంలో ధరించిన హారాన్ని స్వామికి సమర్పించారు. ఈ హారంలో ఉన్నది పింక్ డైమండ్ కాదని, కెంపు (రూబీ) అని ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా అధ్యయనంలో వెల్లడైంది. మైసూరు ప్యాలెస్ రికార్డుల ప్రకారం, ఈ హారంలో కెంపులు, ఇతర రత్నాలు మాత్రమే ఉన్నాయి, పింక్ డైమండ్ గురించి ఎలాంటి ప్రస్తావన లేదు. ఈ సర్వే వెల్లడించిన విషయాలతో పింక్ డైమండ్ కథ కంచికి చేరినట్లైంది. గతంలో రాజకీయ విమర్శలతో పింక్ డైమండ్ వ్యవహారం భారీగా చర్చకు తావిచ్చింది. ప్రభుత్వాన్ని, తిరుమల తిరుపతి దేవస్థానాన్ని ఇబ్బందుల్లోకి నెట్టేసేలా అప్పట్లో వైసీపీ చేసిన ప్రచారం అసత్యం అని తేల్చి చెప్పేలా కొన్ని ఆధారాలను బయపెట్టారు ఆర్కియాలజీ డైరెక్టర్ మునిరత్నం. తిరుమల శ్రీవారికి విలువైన ఆభరణాలు సమర్పించిన రాజుల్లో మైసూరు మహారాజు జయచామరాజేంద్ర వడియార్ కూడా ఉన్నారు1945 జనవరి 9న తిరుమల శ్రీవారి దర్శనం కోసం తిరుమలకు వచ్చారు. ఈ పర్యటనకు సంబంధించి మైసూర్ ప్యాలెస్ నుంచి 1944 డిసెంబరు 29న రామయ్య అనే ప్యాలెస్ అధికారి ఐఆ కమిషనర్‌కు లేఖ రాసినట్టు ఆధారాలున్నాయి. రైలు ద్వారా 1945 జనవరి 9న ఉదయం 8 గంటలకు రేణిగుంటకు చేరుకున్న రాజావారు తిరుపతి, శ్రీకాళహస్తి రాకపోకలకు 2 కార్లు ఏర్పాటు చేసేందుకు సహకరించాలంటూ ఆ లేఖలో ఉంది. టూర్ షెడ్యూల్ కాపీని కూడా పంపించారు. ఈ పర్యటనకు వచ్చినప్పుడే మహారాజు శ్రీవారికి హారాన్ని సమర్పించారు. అప్పటి నుంచి ఆ హారాన్ని విశేష ఉత్సవాల సమయంలో ఉత్సవమూర్తులకు అలంకరిస్తోంది టీటీడీ. ఇందులో భాగంగా 2001 అక్టోబరు 21న జరిగిన గరుడ సేవలో మలయప్పస్వామికి అలంకరించిన ఆహారం..కెంపు విరిగిపోయింది. భక్తులు విసిరిన నాణేలు తగిలి ఇలా జరిగిందని ఆ విషయాన్ని తిరువాభరణం రిజిస్టర్ లో నమోదు చేశారు. అయితే మైసూర్ మహారాజు సమర్పించిన హారంలో ఉన్నది కెంపు కాదు పింక్ డైమండ్ అని.. దాన్ని అపహరించి జెనీవాలో జరిగిన వేలంలో విక్రయించారని 2018లో తిరుమల ఆలయ ప్రధాన అర్చకుడు రమణదీక్షితుల వ్యాఖ్యలు పెద్ద దుమారం రేపాయ్. ఆ ఆరోపణల్లో వాస్తవం లేదంటూ జగన్నాథరావు కమిటీ ఇచ్చిన నివేదికలో పగిలిన కెంపు ముక్కలు పేష్కార్ ఆధీనంలో ఉన్నాయని స్పష్టంగా వివరణ ఇచ్చారు. అయినప్పటికీ స్వామికి కొన్నేళ్లుగా కైంకర్యాలు నిర్వహిస్తున్న రమణ దీక్షితులు ఈ మాట చెప్పడంతో భక్తులు సందేహంలో పడ్డారు. శ్రీకృష్ణ దేవరాయలు ఇచ్చిన ఆభరణాల్లో కొన్ని మాయమయ్యాయనే ఆరోపణలు రావడంతో 2009 సెప్టెంబరులో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ జగన్నాథరావు నేతృత్వంలో ఓ కమిటీ, 2010లో జస్టిస్ వాద్వా నేతృత్వంలో మరో కమిటీ వేశారు. ఆభరణాలన్నీ సక్రమంగానే ఉన్నాయని తేలింది. జగన్నాథరావు కమిటీ కూడా 1952 నుంచి ఉన్న రికార్డుల ప్రకారం ఆభరణాలన్నీ పదిలంగా ఉన్నాయని నివేదికలో పేర్కొంది. 2001బ్రహ్మోత్సవాల సమయంలో పగిలిన కెంపు స్థానంలో వెంటనే ఓ పగడం తిరిగి అమర్చినట్టు కమిటీ వివరించింది. మైసూరు మహారాజు సమర్పించిన హారంలో పింక్ డైమండ్ లేదనే విషయాన్ని తేల్చి చెప్పారు మైసూరులోని ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా డైరెక్టర్ మునిరత్నం రెడ్డి. మైసూరు మహారాణి ప్రమోద దేవిని కలవడంతో పాటూ ప్యాలెస్ లో రికార్డులు పరిశీలించగా ఈ విషయాలు వెలుగుచూశాయ్. దీంతో గతంలో చేసిన విమర్శలు అవాస్తవాలే అని తేలింది.

## అమరావతి ఓఆర్ఆర్ అడుగులు

అమరావతి, సెప్టెంబర్ 12, అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి దాదాపు రూ.25 వేల కోట్ల వ్యయం అవుతుందని అంచనా. 190 కిలోమీటర్ల మేర ఆరు వరుసలుగా ఈ రహదారి ఉండనుంది. దీనికి ఇరువైపులా సర్వీస్ రోడ్లు కూడా నిర్మించనున్నారు. ఈ ప్రతిపాదనలను కేంద్రానికి పంపగా, త్వరలో పనులు ప్రారంభం కానున్నాయి. ఈ ప్రాజెక్టు పూర్తయితే రాజధాని అమరావతి ప్రాంతంలో రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని భావిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు ప్రాజెక్టుకు సంబంధించి కీలక అప్డేట్ వచ్చింది. ఓఆర్ఆర్‌కు దాదాపు రూ.25 వేల కోట్ల ఖర్చు అవుతుందని అంచనా వేశారు. ఈ ప్రాజెక్టు 190 కిలోమీటర్ల మేర ఆరు వరుసలుగా ఉంటుంది. ఓఆర్ఆర్‌కు ఇరువైపులా రెండు వరుసల సర్వీస్ రోడ్లు కూడా ఉంటాయి. మొత్తం పది వరుసల నిర్మాణానికి ఈ అంచనాలు రూపొందించారు. ఈ ప్రతిపాదనలను అధికారులు కేంద్రానికి పంపారు. గతంలో ఈ ప్రాజెక్టుకు 70 మీటర్ల వెడల్పుతో భూమిని సేకరించారు. అప్పుడు దీని నిర్మాణానికి రూ.16,310 కోట్లు అవుతుందని అంచనా వేశారు. ఇప్పుడు 140 మీటర్ల వెడల్పుతో భూమిని సేకరించాల్సి ఉంది. ఇప్పుడు ప్రాజెక్టు వ్యయం రూ.25 వేల కోట్లకు చేరుతుందని అధికారులు చెబుతున్నారు. భవిష్యత్తులో భూసేకరణ భారం కాకుండా ఉండేందుకు ఆయన కేంద్రంపై ఒత్తిడి తెచ్చారు.ఈ ప్రతిపాదనలను కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ లోని ప్రాజెక్ట్ అప్రైజల్ టెక్నికల్ స్క్రూటినీ కమిటీకి పంపారు. మోర్త్ ఆమోదం తెలిపితే ఆ ఫైల్(ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్య అప్రైజల్ కమిటీ) దగ్గరకు వెళుతుంది. ఆ తర్వాత సెంట్రల్ కేబినెట్ కమిటీ ఆఫ్ ఎకనమిక్ ఎఫైర్స్ ఈ ప్రాజెక్టు బడ్జెట్‌కు ఆమోదం తెలుపుతుంది. ఈ ప్రాజెక్టును త్వరగా పూర్తి చేస్తే అమరావతి ప్రాంతంలో రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని భావిస్తున్నారు. వాస్తవానికి ఓఆర్ఆర్ నిర్మాణానికి మోర్త్ ఎలైన్‌మెంట్ అప్రూవల్ కమిటీ మొదట 70 మీటర్ల వెడల్పుతో అనుమతి ఇచ్చింది. దీనికి సివిల్ పనుల కోసం రూ.12,995 కోట్లు అవుతుందని అంచనా వేశారు. అలాగే 1,702 హెక్టార్ల భూమిని సేకరించేందుకు రూ.2,665 కోట్లు, 124 హెక్టార్ల అటవీ భూమికి రూ.150 కోట్లు, పర్యావరణ అనుమతులకు రూ.200 కోట్లు, ఇతర ఖర్చుల కోసం రూ.300 కోట్లు కేటాయించారు. మొత్తంగా రూ.16,310 కోట్లకు ఆమోదం తెలిపారు. రింగ్ రోడ్డు లోపలి వైపు మాత్రమే సర్వీస్ రోడ్డు నిర్మించాలని కమిటీ పేర్కొంది.ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే స్పందించి భవిష్యత్తులో ఓఆర్ఆర్‌ను విస్తరించాల్సి వస్తే భూసేకరణ ఖర్చు పెరుగుతుందన్నారు. అందుకే ఇప్పుడే 150 మీటర్ల వెడల్పుతో భూసేకరణ చేయాలని కేంద్రాన్ని కోరారు. రింగ్ రోడ్డుకు ఇరువైపులా సర్వీస్ రోడ్డు ఉండాలని కేంద్రానికి లేఖ రాశారు. ఈ విషయంపై కేంద్ర మంత్రి గడ్కరీతో చంద్రబాబు స్వయంగా మాట్లాడారు. సీఎం చంద్రబాబు విజ్ఞప్తికి గడ్కరీ సానుకూలంగా స్పందించారు. 140 మీటర్ల వెడల్పుతో భూసేకరణకు, ఓఆర్ఆర్‌కు ఇరువైపులా సర్వీస్ రోడ్ల నిర్మాణానికి ఆయన అంగీకరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 140 మీటర్ల వెడల్పుతో ఓఆర్ఆర్ ప్రాజెక్టుకు అనుమతి లభించింది.రాష్ట్ర ప్రభుత్వం కూడా తనవంతుగా సహకారంగా నిర్మాణంలో ఉపయోగించే వస్తువులపై జీఎస్టీ 9 శాతం మినహాయించింది. మట్టి, కంకర, గ్రావెల్ వంటి వాటిపై సీనరేజ్ ఫీజును పూర్తిగా రద్దు చేశారు. ప్రభుత్వం దాదాపు రూ.2 వేల కోట్లు భరించనుంది. ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.25 వేల కోట్లకు చేరగా.. అందులో భూసేకరణకు రూ.5,600 కోట్లు అవుతుంది.. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం రూ.వెయ్యి కోట్లు భరిస్తుంది.అమరాతి ఔటర్ రింగ్ రోడ్డు ప్రాజెక్టుకు భూసేకరణకు సంబంధించి ఏ భూములు కావాలో గుంటూరు, పల్నాడు, ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు జిల్లా కలెక్టర్లకు నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు వివరాలు అందజేశారు. ఆ

## కనిగిరికి ట్రైన్...

ఒంగోలు, సెప్టెంబర్ 12, ఏపీలోని ఆ ప్రాంత ప్రజల ఎన్నో ఏళ్ల కల నెరవేరింది.. అక్కడ కొత్త రైల్వే స్టేషన్ సిద్ధమైంది, తొలిసారి రైలు పరుగులు తీసింది. మొదటిసారిగా వచ్చిన రైలుకు స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు.. మరో మూడు నెలల్లో పూర్తిస్థాయిలో రైళ్లు తిరుగతాయనే ఆనందంలో ఉన్నారు. ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతంలో ప్రజలకు నడికుడి - శ్రీకాళహస్తి రైల్వే లైన్ రైలు మార్గం ఎన్నో ఏళ్ల కలగా మిగిలింది.. అయితే ఎట్టకేలకు ఆ మార్గంలో పనులు వేగవంతం కావడంతో రైలు కూతలు వినిపిస్తున్నాయి. కనిగిరి వరకు రైలు పట్టాలు, స్టేషన్ల నిర్మాణ పనులు ముగింపు దశకు వచ్చాయి.తాజాగా ఛత్తీస్‌ఘడ్‌లోని బిలాస్‌పూర్ నుంచి ఓ గూడ్స్ రైలు కనిగిరి సమీపంలోని యడవల్లికి చేరుకుంది. నడికుడి - శ్రీకాళహస్తి రైల్వే లైన్ పనుల కోసం ఈ రైలు వచ్చింది. దీంతో స్థానిక ప్రజలు ఆనందంలో ఉన్నారు.. ఆ రైలుకు స్వాగతం పలికారు. ఈ రైలు బిలాస్‌పూర్ నుంచి 30 పెట్టెలతో వచ్చింది. నడికుడి శ్రీకాళహస్తి రైల్వే లైన్‌కు కావలసిన ట్రాక్‌లు, ఇతర సామాగ్రిని ఈ రైలులో తీసుకొచ్చారు. ఈ రైలు మార్గంలో భూసేకరణ సమస్యలు తీరడం, క్వారీ సమస్య పరిష్కారం కావడంతో రైలు మార్గం త్వరలో అందుబాటులోకి రానుంది. నడికుడి - శ్రీకాళహస్తి రైల్వే లైన్‌లో స్థల సేకరణకు సంబంధించిన పరిహారం రూ.7 కోట్లు చెల్లించడంతో సమస్యలు పరిష్కారం అయయ్యాయి. రైల్వే లైన్ పనులు ఊపందుకున్నాయి. ఈ ఏడాది డిసెంబర్ మొదటి వారంలో కనిగిరికి రైళ్లు వస్తాయని తహసీల్దార్ రవిశంకర్ అంటున్నారు. దీంతో కనిగిరి ప్రజల చిరకాల కోరిక నెరవేరనుంది.కనిగిరి దగ్గరలోని శంకవరం దగ్గర ఈ రైలు మార్గంపై క్వారీ నిర్వాహకులు అభ్యంతరం తెలిపారు. ఈ క్రమంలో వంతెన నిర్మాణం ఆగిపోయింది. దీంతో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, ఆర్డీవో జి.కేశవర్ధన్‌రెడ్డి క్వారీల నిర్వాహకులతో చర్చలు జరిపారు, వారితో సమస్యలపై మాట్లాడారు. సమస్యను పరిష్కరించడంతో వంతెన నిర్మాణానికి అడ్డంకులు తొలగిపోయాయి. యడవల్లి, పోలవరం రైలు నిలయాలతో పాటు వంతెనల నిర్మాణాలు పూర్తయ్యాయి. ఈ ఏడాది డిసెంబరు నాటికి కనిగిరికి రైళ్లు వస్తాయని రైల్వేశాఖ అధికారులు కూడా చెబుతున్నారు.జిల్లాలోని దర్శి, పొదిలి వరకు రైల్వే మార్గం పనులు దాదాపుగా పూర్తయ్యాయి.. ఇప్పటికే ట్రయల్ రన్ కూడా నిర్వహించారు. మిగిలిన పనుల్ని కూడా ఈ ఒకటి, రెండు నెలల్లో పూర్తి చేస్తామంటున్నారు అధికారులు. కనిగిరి వైపు పనులు జరుగుతున్నాయి.. యడవల్లి రైల్వే స్టేషన్‌కు సంబంధించిన పనులు ముగింపు దశకు వచ్చాయి. ఈ రైలు మార్గంలో నడికుడి నుంచి కనిగిరి వరకు దాదాపు 145 కిలో మీటర్ల మేర రైల్వే ట్రాక్ నిర్మాణ పనులు కూడా చివరి దశకు చేరుకున్నాయి. యడవల్లి రైల్వే స్టేషన్‌లో టికెట్ కౌంటర్, అధికారుల గెస్ట్ హౌస్‌లు, సిగ్నల్ కార్యాలయం, ప్రయాణికులు కూర్చోడానికి బల్లలు, తాగునీటితో వంటి వసతుల పనులు జరుగుతున్నాయి. అటు పామూరు మండలం రావిగుంటపల్లి వరకు ట్రాక్ సిద్ధమైందని చెబుతున్నారు

## లిక్కర్ కేసులో కొత్త మలుపులు

విశాఖపట్టణం, సెప్టెంబర్ 12, ఏపీలో మద్యం కుంభకోణం కేసు మలుపులు తిరుగుతోంది. ఈ కేసులో ఒకవైపు విచారణ.. ప్రత్యేక దర్యాప్తు బృందం తనిఖీలు.. మరోవైపు నిందితుల అరెస్టు.. కోర్టు బెయిళ్లు కొనసాగుతున్నాయి. తాజాగా జగన్మోహన్ రెడ్డి సన్నిహితుడు నర్రెడ్డి సునీల్ రెడ్డికి సంబంధించిన కార్యాలయాల్లో ఏకకాలంలో ప్రత్యేక దర్యాప్తు బృందం అధికారులు తనిఖీలు చేపడుతున్నారు. హైదరాబాద్ తో పాటు విశాఖలోని 11 కార్యాలయాల్లో సోదాలు జరుపుతున్నారు. మద్యం కుంభకోణం కేసులో సునీల్ రెడ్డి సైతం ఉన్నారు. హైదరాబాద్లోని బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 3 స్నేహ హౌస్ లో, సాగర్ సొసైటీలో, ఖైరతాబాద్ కమలాపురి కాలనీలో, విశాఖలోని వాల్తేరు రోడ్డులో ఉన్న కార్యాలయాల్లో సిట్ అధికారుల తనిఖీలు ముమ్మరంగా సాగుతున్నాయి. అక్కడ ప్రత్యేక దర్యాప్తు బృందం అధికారులకు కొన్ని ఆధారాలు పట్టుబడినట్లు సమాచారం.మద్యం కుంభకోణం కేసులో పట్టు బిగిస్తోంది ప్రత్యేక దర్యాప్తు బృందం. కానీ ఈ కేసులో అరెస్ట్ అయిన మాజీ ఐఏఎస్ అధికారి ధనంజయ రెడ్డి, అప్పటి జగన్ ఓ ఎస్ డి కృష్ణమోహన్ రెడ్డి, గోవిందప్ప బాలాజీలు బెయిల్ పై విడుదలయ్యారు. వారిపై ఆధారాలకు సంబంధించి చార్ట్ సీట్లో సరైనవి చూపించలేదు. దీంతో కోర్టు వారికి బెయిల్ ఇచ్చింది. అయితే మిగతా నిందితులకు సంబంధించి బెయిల్ వస్తుందని అంతా భావిస్తున్నారు. అయితే ఆ ముగ్గురు బెయిల్ విషయంలో సిట్ వ్యూహాత్మకంగా వ్యవహరించిందని తెలుస్తోంది. అదే సమయంలో ఐదు రోజుల కిందట మధ్యంతర బెయిల్ పై విడుదలయ్యారు ఎంపీ పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి. ఉపరాష్ట్రపతి ఎన్నికలకు సంబంధించి సమన్వయం చేసుకునేందుకుగాను ఆయన వేసిన పిటిషన్ మేరకు ఏసిబి కోర్టు బెయిల్ ఇచ్చింది. ఐదు రోజుల అనంతరం కోర్టు ఆదేశాల మేరకు రాజమండ్రి సెంట్రల్ జైల్లో సరెండర్ అయ్యారు మిధున్ రెడ్డి.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మద్యం కుంభకోణం కేసును చాలా తేలిగ్గా తీసుకుంది. అసలు ఇందులో ఆధారాలు లేవని చెప్పుకొచ్చింది. కానీ సిట్ దర్యాప్తు చూస్తుంటే లోతైన విచారణలా కనిపిస్తోంది. మరోవైపు నిందితులకు బెయిల్ వస్తోంది.

# ఏంటీ విచిత్ర వాతావరణం

కాకినాడ, సెప్టెంబర్ 12,ఏపీలోవిచిత్ర వాతావరణం కొనసాగుతోంది. ఒకవైపు ఎండలు దంచి కొడుతున్నాయి. అదే స్థాయిలో వర్షాలు కురుస్తున్నాయి. ఉక్కపోత, వేడి తీవ్రత కొనసాగుతోంది. సరిగ్గా ఇదే సమయంలో బంగాళాఖాతం నుంచి ఒక హెచ్చరిక వచ్చింది. ఉపరితల ఆవర్తన ప్రభావంతో ఏపీవ్యాప్తంగా వర్షాలు పడే సూచన కనిపిస్తోంది. కొన్ని జిల్లాలకు అయితే భారీ వర్ష సూచన చేసింది వాతావరణ శాఖ. ప్రధానంగా ఉత్తర కోస్తాలో భారీ వర్షాలు పడతాయని చెబుతోంది. విశాఖ, అల్లూరి, సీతారామరాజు, అనకాపల్లి,కాకినాడలో తీవ్రత అధికంగా ఉండనుంది. ఈనెల 14 వరకు వర్షాలు ఉండబోతున్నాయని చెబుతోంది. చాలా జిల్లాలకు వర్ష సూచన ఉంది. ప్రధానంగా అల్లూరి,ఏలూరు, ఎన్టీఆర్,గుంటూరు, బాపట్ల,పల్నాడు జిల్లాల్లో పలుచోట్ల పిడుగులతో కూడిన భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. విజయనగరం, విశాఖ, అనకాపల్లి,కాకినాడ, అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో తేలిక పాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ చెబుతోంది. ఇంకోవైపు ఎండలు దంచి కొడుతున్నాయి. పరిస్థితి చూస్తుంటే వేసవి( మాదిరిగానే ఉంది. ఉదయం 8 గంటలనుంచే భానుడు ప్రతాపం చూపుతున్నాడు. ఎండలు కాస్తుండడంతో ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారు. పగటి ఉష్ణోగ్రతలు 35 డిగ్రీలకు దాటుతున్నాయి. అయితే ఈ నెలాఖరు వరకు ఉపరితల ఆవర్తనాలు ఏర్పడేందుకు అన్ని అవకాశాలు ఉన్నాయి. అయితే నదుల్లో నీటి ప్రవాహం అధికంగా ఉంది. ప్రాజెక్టుల్లో సైతం నీటి లభ్యత అధికంగా కనిపిస్తోంది. ఖరీఫ్ కూడా ఈ ఏడాది ఆశాజనకంగా. అయితే ఎరువుల కొరత రైతులను వేధిస్తోంది. సాగునీటిపరంగా ఇబ్బందులు లేకున్నా యూరియా దొరకక రైతులు అవస్థలు పడుతున్నారు. ఈనెల చివరి వరకు వర్షాల తీవ్రత అధికంగా ఉంటుందని వాతావరణ శాఖ నిపుణులు చెబుతున్నారు.

# స్వస్థలాకు సేఫ్ గా ఆంధ్రులు..

ఖాట్మాండు, విజయవాడ, సెప్టెంబర్ 12, ఏపీ మంత్రి నారా లోకేష్ కృషి ఫలించింది. ఆయన చొరవతో నేపాల్ నుంచి ఏపీ వాసులు క్షేమంగా చేరుకున్నారు. నేపాల్ లో ఆందోళనలు, హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. హింసతో నేపాల్ అట్టుడుకి పోతోంది. ఈ నేపథ్యంలో నేపాల్ వెళ్లిన తెలుగు ప్రజల భద్రతపై సర్వత్రా ఆందోళన వ్యక్తం అయ్యింది. నేపాల్ వెళ్లిన బాధిత కుటుంబాలు ఆందోళనతో ఉన్నాయి. ఈ తరుణంలో నేపాల్ లో చిక్కుకున్న తెలుగువారిని రక్షించేందుకు మంత్రి నారా లోకేష్ రంగంలోకి దిగారు. ఢిల్లీలో ఏపీ భవన్ తో పాటు నేపాల్ లో ఉన్న భారత రాయబార కార్యాలయంతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకున్నారు. నేరుగా బాధితులతో వీడియో కాల్ లో మాట్లాడుతూ తగు జాగ్రత్తలు సూచించారు. అక్కడ నుంచి స్వస్థలాలకు క్షేమంగా బయలుదేరేలా ఏర్పాట్లు చేయడంలో నరాల్లోకే సక్సెస్ అయ్యారు.కూటమి అధికారంలోకి వచ్చి 15 నెలలు అవుతున్న క్రమంలో 'సూపర్ సిక్స్ సూపర్ హిట్' పేరుతో అనంతపురంలో కూటమి ప్రభుత్వం విజయోత్సవ సభ నిర్వహించింది. అయితే ఆ సభకు మంత్రి నారా లోకేష్ వెళ్లలేదు. సచివాలయంలో ఏర్పాటు చేసిన వార్ రూమ్ నుంచి సహాయక చర్యలను పర్యవేక్షించారు. ఈ చర్యలు ఫలించి నేపాల్ లో చిక్కుకున్న తెలుగు ప్రజలు స్వదేశానికి పయనం అవుతున్నారు. నేపాల్ లో 12 ప్రాంతాల్లో 217 మంది ఏపీ వాసులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వీరిని ఏపీకి రప్పించేందుకు చర్యలు ప్రారంభించారు. తొలివిడతగా నేపాల్ లోని హెటౌడా నుంచి 22 మంది ఏపీ వాసులను సురక్షితంగా బీహార్ సరిహద్దు ప్రాంతాలకు తీసుకొచ్చారు. అక్కడ నుంచి ఏపీకి రప్పించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. తమను క్షేమంగా తీసుకురావడంపై ఏపీ ప్రజలు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.మరోవైపు ఖాట్మండు పరిసరాల్లో ఉన్న 173 మందిని తరలించేందుకు గురువారం ఉదయం 10 గంటలకు ప్రత్యేక విమానం ఢిల్లీ నుంచి నేపాల్ వెళ్లింది. అక్కడ కర్ఫ్యూ సడలించిన వెంటనే ఏపీకి బయలుదేరనుంది. మిగతా 173 మందిని విశాఖ, విజయవాడ తరలించేలా ఏర్పాటు చేశారు. నేపాల్ లో చిక్కుకున్న వారితో మంత్రి నారా లోకేష్ వీడియో కాల్ లో మాట్లాడారు. వారికి ధైర్యం చెప్పారు. కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి క్షేమంగా తీసుకొస్తామని హామీ ఇచ్చారు. ప్రత్యేక విమానాలు కూడా ఏర్పాటు చేస్తామని చెప్పారు. నేపాల్ లో చిక్కుకున్న తెలుగువారి కోసం ఢిల్లీలోని ఏపీ భవన్లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశారు.+91 98183 95787 నంబర్ను అందుబాటులో ఉంచారు. 24 గంటలు సేవలందించేలా ప్రత్యేక కంట్రోల్ రూమ్, హెల్ప్ డెస్క్ అక్కడ కొనసాగుతోంది. నేపాల్ లో చిక్కుకున్న బాధితులు నేరుగా సంప్రదించే వీలుగా ఏర్పాట్లు చేశారు.

# దొరకని యూరియా..తప్పని పడిగాపులు

సూర్యాపేట అర్ధరాత్రి జాగారం చేస్తున్న వీరంతా అన్నం పెట్టే అన్నదాతలు . పంటకు అత్యంత ముఖ్యమైన యూరియా కోసం రాత్రింబవళ్లు పడిగాపులు కాస్తూ , తమ పంటలను కాపాడుకునేందుకు అష్టకష్టాలు పడుతున్నారు . మీరు చూస్తున్న ఈ రైతుల అరిగోస దృశ్యాలు సూర్యాపేట పీఏసీఎస్ ముందు దర్శనమిస్తున్నాయి .

వర్షాలు బాగా పడటంతో పంటలు వేసుకున్న రైతులకు ఇప్పుడు యూరియా అవసరం ఏర్పడింది కానీ, డీలర్ల దగ్గర సరైన మోతాదులో యూరియా దొరకడం లేదు . దీంతో ఎక్కడ యూరియా దొరుకుతుందో తెలుసుకుని, అక్కడికి వెళ్లి బారులు తీరుతున్నారు . తమకు యూరియా దొరుకుతుందో లేదో తెలియకపోయినా, ఒకవేళ దొరికినా, తెల్లారేసరికి నిండుకుంటుందేమోననే భయంతో రాత్రంతా అక్కడే జాగారం చేస్తున్నారు . పగలు దుకాణాల ముందు గంటల తరబడి వేచి చూస్తుండగా యూరియా దొరక్క

రాత్రిళ్ళు సైతం జాగారంతో దైన్యంగా విక్రయ కేంద్రాల దగ్గర , గోడౌన్ల ముందు పడిగాపులు కాస్తున్న రైతుల కష్టాలు వర్ణనాతీతంగా ఉన్నాయి . కుటుంబ సభ్యులకు దూరంగా, చలిలో గజగజ వణుకుతూ యూరియా కోసం ఎదురు చూస్తున్న రైతుల దీనస్థితి మనసును కదిలిస్తుంది. పంటలు పండించడానికి ఒక వైపు కష్టపడుతూనే , ఇప్పుడు ఎరువుల కోసం ఇలా అష్టకష్టాలు పడాల్సి వస్తోంది అని రైతులు వాపోతున్నారు .

సమాజానికి అన్నం పెట్టే ఈ

రైతుల దయనీయ పరిస్థితులపై ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించాల్సిన అవసరం ఉంది . యూరియా సరఫరాలో ఉన్న లోపాలను సరిచేసి , రైతులకు సకాలంలో ఎరువులు అందేలా చూడాలని లేకపోతే , తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొని, పెట్టుబడి పెట్టిన రైతులు నష్టపోయే ప్రమాదం ఏర్పడుతుందని రైతు సంఘాలు కోరుతున్నాయి . ఈ సమస్యకు వెంటనే ఒక పరిష్కారం చూపకుంటే, పంట దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపి ఆహార సంక్షోభం ఏర్పడుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు . రైతుల కష్టాలను తీర్చడానికి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూడాలి.

అర్ధరాత్రి జాగారం చేస్తున్న వీరంతా అన్నం పెట్టే అన్నదాతలు . పంటకు అత్యంత ముఖ్యమైన యూరియా కోసం రాత్రింబవళ్లు పడిగాపులు కాస్తూ , తమ పంటలను కాపాడుకునేందుకు అష్టకష్టాలు పడుతున్నారు . మీరు చూస్తున్న ఈ రైతుల అరిగోస దృశ్యాలు సూర్యాపేట పీఏసీఎస్ ముందు దర్శనమిస్తున్నాయి .

వర్షాలు బాగా పడటంతో పంటలు వేసుకున్న రైతులకు ఇప్పుడు యూరియా అవసరం ఏర్పడింది కానీ, డీలర్ల దగ్గర సరైన మోతాదులో యూరియా దొరకడం లేదు . దీంతో ఎక్కడ యూరియా దొరుకుతుందో తెలుసుకుని, అక్కడికి వెళ్లి బారులు తీరుతున్నారు . తమకు యూరియా దొరుకుతుందో లేదో తెలియకపోయినా, ఒకవేళ దొరికినా, తెల్లారేసరికి నిండుకుంటుందేమోననే భయంతో రాత్రంతా అక్కడే జాగారం చేస్తున్నారు . పగలు దుకాణాల ముందు గంటల తరబడి వేచి చూస్తుండగా యూరియా దొరక్క

రాత్రిళ్ళు సైతం జాగారంతో దైన్యంగా విక్రయ కేంద్రాల దగ్గర , గోడౌన్ల ముందు పడిగాపులు కాస్తున్న రైతుల కష్టాలు వర్ణనాతీతంగా ఉన్నాయి . కుటుంబ సభ్యులకు దూరంగా, చలిలో గజగజ వణుకుతూ యూరియా కోసం ఎదురు చూస్తున్న రైతుల దీనస్థితి మనసును కదిలిస్తుంది. పంటలు పండించడానికి ఒక వైపు కష్టపడుతూనే , ఇప్పుడు ఎరువుల కోసం ఇలా అష్టకష్టాలు పడాల్సి వస్తోంది అని రైతులు వాపోతున్నారు .

సమాజానికి అన్నం పెట్టే ఈ రైతుల దయనీయ పరిస్థితులపై ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించాల్సిన అవసరం ఉంది . యూరియా సరఫరాలో ఉన్న లోపాలను సరిచేసి , రైతులకు సకాలంలో ఎరువులు అందేలా చూడాలని లేకపోతే , తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొని, పెట్టుబడి పెట్టిన రైతులు నష్టపోయే ప్రమాదం ఏర్పడుతుందని రైతు సంఘాలు కోరుతున్నాయి . ఈ సమస్యకు వెంటనే ఒక పరిష్కారం చూపకుంటే, పంట దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపి ఆహార సంక్షోభం ఏర్పడుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు . రైతుల కష్టాలను తీర్చడానికి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూడాలి.

# ఫేమస్ ఫంక్షన్ హాల్ సీజ్.

హైదరాబాద్, సెప్టెంబర్ 12, ప్రభుత్వ స్థలంలో నిర్మించిన చాలా వరకు నిర్మాణాలు హైడ్రా వచ్చిన తర్వాత ఒక్కోటి బయటకు వస్తున్నాయి. కొంత మంది అక్రమ కట్టాలు విషయంలో ఫిర్యాదు చేసేందుకు హైడ్రా దాక వెల్లకుండా.. ఆ పరిధి రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేస్తున్నారు. అక్కడ నిజంగానే అక్రమ కట్టడం జరిగిందా లేదా అనేది అధికారులు నిర్ధారించుకొని వాటిని కూల్చేస్తున్నారు. ప్రభుత్వ స్థలంలో ఏ నిర్మాణాలు చేపట్టవద్దని ప్రభుత్వం చెబుతున్నా.. చాలా మంది పెడచెవిన పెడుతున్నారు. ఈ కోవలోకే వస్తుంది ఈ ఘటన. హైదరాబాద్ లో ఫేమస్ ఫంక్షన్ హాల్ ను రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.హైదరాబాద్ నగరంలో ప్రభుత్వ భూములపై అక్రమ కట్టడాలు పెరుగుతున్న నేపథ్యంలో అధికారులు చర్యలు వేగవంతం చేస్తున్నారు. తాజాగా హిమాయత్‌నగర్‌లో హైదరగూడ అపోలో ఆస్పత్రి ఎదురుగా ఉన్న ఈఎఫ్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌ను రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు. ఈ స్థలం ప్రభుత్వానికి చెందిందని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో.. పోలీసులు భద్రత కల్పించగా అధికారుల బృందం స్వాధీనం చేసుకుందిఈ వ్యవహారం చాలా కాలంగా న్యాయపరమైన వివాదంలో ఉంది. ఫంక్షన్ హాల్ యజమానులు ప్రభుత్వ భూమిలో వ్యాపారం నడుపుతున్నారని గతంలో కేసు నమోదైంది. చివరికి సుప్రీంకోర్టు తీర్పు ప్రభుత్వానికి అనుకూలంగా రావడంతో ఈ చర్య సపట్టారు. ఈ సందర్భంగా మజ్లిస్ నాయకులు, పోలీసుల మధ్య వాగ్వాదం కూడా చోటుచేసుకుంది.హైడ్రా ఏర్పడిన తర్వాత నగరంలో అనేక అక్రమ నిర్మాణాలు వెలుగులోకి వస్తున్నాయి. ఇప్పటివరకు ప్రజలు అక్రమ కట్టడాలపై ఫిర్యాదులు చేసేందుకు నేరుగా హైడ్రాకు వెళ్లకపోయినా.. పరిధి రెవెన్యూ అధికారులకు సమాచారం అందిస్తే అక్కడి పరిశీలన తర్వాత నిర్మాణం చట్టబద్ధమా కాదా అనేది నిర్ధారిస్తున్నారు. అక్రమంగా తేలితే వాటిని కూల్చివేయడం లేదా స్వాధీనం చేసుకోవడం జరుగుతోంది.ప్రభుత్వం తరచూ ప్రజలకు హెచ్చరికలు జారీ చేస్తోంది. ప్రభుత్వ భూముల్లో ఎలాంటి కట్టడాలు, వ్యాపారాలు, ఫంక్షన్ హాళ్లు లేదా వాణిజ్య ప్రాజెక్టులు చేయకూడదని స్పష్టం చేస్తోంది. అయినప్పటికీ కొంతమంది పెద్దల మద్దతుతో అక్రమంగా భూములను ఆక్రమించి వాణిజ్య కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు. ఈఎఫ్ గార్డెన్ ఘటన కూడా అదే తరహాలో వెలుగులోకి వచ్చింది.నగరంలో అనేక ప్రాంతాల్లో ఇలాంటి కేసులు బయటపడుతున్నాయి. శివార్లలో గాని, వాణిజ్య కేంద్రాల్లో గాని అక్రమ కట్టడాలు గుర్తించిన వెంటనే హైడ్రా బృందాలు అక్కడికి చేరుకొని చర్యలు తీసుకుంటున్నాయి. ప్రజలు కూడా ఇలాంటి సమస్యలు ఎదురైనప్పుడు వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని నిపుణులు సూచిస్తున్నారు. అధికారుల కఠిన చర్యలు కొనసాగితే భవిష్యత్తులో నగరంలో అక్రమ నిర్మాణాల పెరుగుదల తగ్గే అవకాశం ఉందని భావిస్తున్నారు.

# ఇండియా కూటమిలో క్రాస్ ఓటింగ్ చిచ్చు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12, (న్యూస్ పల్స్) ఉపరాష్ట్రపతి ఉప ఎన్నికల్లో ఇండియా కూటమికి పెద్దగా ఆశలు లేవు. కాకపోతే ఏకపక్షం కాకుండా పోటీ ఇవ్వాలనేదే ఆ కూటమి అసలు ఉద్దేశం. అందువల్లే రేవంత్ చెప్పిన మాటకు రాహుల్ తల ఊపాడు. ఇండియా కూటమిలో పెద్దలను కూడా ఒప్పించాడు. దీంతో రేవంత్ పరపతి జాతీయస్థాయిలో పెరిగింది. ఇది సహజంగానే గులాబీ పార్టీకి నచ్చదు కాబట్టి ఓటింగ్ కు దూరంగా ఉంది. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో 0 సీట్లు వచ్చినప్పటికీ.. రాజ్యసభ ప్రకారం నాలుగు ఓట్లు గులాబీ పార్టీకి ఉన్నాయి. కాకపోతే ఓటింగ్ కు దూరంగా ఉండి పరోక్షంగా ఎన్డీఏ కూటమికి సపోర్ట్ చేసింది. మీదికేమో మేము తెలంగాణ ప్రజలకు మాత్రమే సభార్డినేట్ అంటూ గొప్ప గొప్ప మాటలు చెబుతోంది. అధికారం కోల్పోయిన తర్వాత గులాబీ పార్టీ మరింత ప్రజాస్వామ్య పార్టీగా రూపాంతరం చెందుతోంది.సుదర్శన్ రెడ్డి మీద అమిత్ షా చేసిన ఆరోపణలు ఒక్కసారిగా జాతీయస్థాయిలో ప్రచారానికి నోచుకున్నాయి. దీనికి తోడు సుదర్శన్ రెడ్డి సల్వాజుడుం మీద తాను ఇచ్చిన తీర్పును మరోసారి విలేకరుల సమావేశంలో ప్రస్తావించారు. తద్వారా నక్సలైట్లకు ఇండియా కూటమి పాజిటివ్ అనే సంకేతాన్ని బలంగా తీసుకెళ్లారు. అయితే ఇది కొంతమంది కమ్యూనిస్టులకు.. మరి కొంతమందికి నచ్చవచ్చు గాని.. అంతిమంగా ఓట్లను కురిపించే మంత్రంగా మాత్రం మారలేకపోయింది. అటు రాజ్యసభలో.. ఇటు పార్లమెంట్లో ఎన్డీఏకు బలం ఉంది కాబట్టి రాధాకృష్ణన్ గెలుపు నల్లేరు మీద నడక అయింది. కానీ ఇక్కడే ఇండియా కూటమి పప్పులో కాలు వేసింది. రాధాకృష్ణన్ గెలుపు తర్వాత.. లెక్కించిన ఓట్లలో ఈ విషయం బయటపడింది.వివిధ రాష్ట్రాల్లో జరిగిన ప్రచారంలో ఇండియా కూటమి అభ్యర్థి సుదర్శన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. అందులో ప్రధానమైనది ఆత్మ ప్రబోధానుసారం ఓటు వేయాలని ఓటర్లకు ఆయన ఇచ్చిన పిలుపు.. ఆ పిలుపు ఆయన విజయానికి కాకుండా ఎన్ డి ఏ అభ్యర్థి బలాన్ని మరింత పెంచింది. రాధాకృష్ణన్ కు 19 ఓట్లు అదనంగా పడ్డాయట. అంతేకాదు 15 ఓట్లు చెల్ల లేదట. ఇదే విషయాన్ని ఓట్ల లెక్కింపు తర్వాత బయటపెట్టారు. వాస్తవానికి పార్లమెంట్, రాజ్యసభ కలిపి సభ్యులకు మొత్తం 786 ఓట్లు ఉన్నాయి. ఇందులో భారత రాష్ట్ర సమితి ఓటింగ్లో పాల్గొనేది కాబట్టి.. 782 మంది అభ్యర్థులు మాత్రమే ఓటింగ్ లో పాల్గొన్నారు. నిబంధనల ప్రకారం 394 ఓట్లు వచ్చిన వారు గెలిచినట్టు లెక్క.. ఇప్పటికే ఎన్డీఏకు 425.. ఇండియాకుటమికి 324 మంది సభ్యులు ఉన్నారు. కానీ లెక్కింపు తర్వాత ఎన్డీఏ అభ్యర్థికి అదనంగా 19 ఓట్లు వచ్చాయి. దారుణమైన విషయం ఏంటంటే 15 ఓట్లు చెల్లలేదు. దీనినిబట్టి ఇండియా కూటమి ఆత్మ ప్రబోధానుసారం ఆత్మ విమర్శ చేసుకోవాలి. లేకపోతే మొదటికే మోసం వచ్చే అవకాశం ఉంది.

# మిరాయ్ మిక్సిడ్ టాక్

హైదరాబాద్, సెప్టెంబర్ 12, తేజ సజ్జ నటించిన 'మిరాయ్'( చిత్రం నేడు ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాల నడుమ గ్రాండ్ గా విడుదలైంది. నిన్న కొన్ని సెలెక్టెడ్ స్క్రీన్స్ లో ప్రీమియర్ షో ని ప్రదర్శించారు. నార్త్ అమెరికా ప్రీమియర్ షోస్ కూడా రెగ్యులర్ సినిమాలకంటే ముందే ప్రారంభించారు. మరి ఓవరాల్ గా ఈ చిత్రానికి ఎలాంటి టాక్ వచ్చింది అనేది ఒకసారి చూద్దాం. ట్విట్టర్ లో వచ్చిన టాక్ ప్రకారం అయితే ఈ సినిమా సూపర్ హిట్ అని అనిపిస్తుంది. ఫస్ట్ హాఫ్ మొత్తం చాలా ఎంగేజింగ్ గా ఉందనీ, మధ్యలో కొన్ని చోట్ల డ్రాప్స్ వచ్చినప్పటికీ ప్రీ ఇంటర్వెల్ నుండి ఇంటర్వెల్ వరకు వచ్చే సన్నివేశం వేరే లెవెల్ లో ఉందని అంటున్నారు. ఓవరాల్ గా ఫస్ట్ హాఫ్ కే మనం కొన్న టికెట్ రేట్ కి న్యాయం జరుగుతుందని అంటున్నారు.ఇక సెకండ్ హాఫ్ విషయానికి వస్తే, ప్రారంభం లో చాలా స్లో స్క్రీన్ ప్లే తోనే మొదలు అవుతుంది కానీ, కొన్ని అద్భుతమైన సన్నివేశాలు మరియు బలమైన క్లైమాక్స్ ఈ సినేమానికి నిలబెట్టేసిందని అంటూన్నారు. ఓవరాల్ గా సినిమాలో అక్కడక్కడా న్యారేషన్ లో లోపాలు ఉన్నప్పటికీ డైరెక్టర్ కార్తీక్ ఘట్టమనేని ఎక్కడా బోర్ కొట్టనివ్వకుండా స్క్రీన్ ప్లే ని నడిపించాడని అంటున్నారు. ఈ సినిమాకు కార్తీక్ ఘట్టమనేని టెక్నికల్ బ్రిలియన్స్ వెన్నుముక లాగా నిల్చింది అనుకోవచ్చు. విజువల్స్ వెండితెర పై అదిరిపోయాయి, దానికి తోడు గౌరా హరి అందించిన బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ కలిసిరావడంతో చూసే ఆడియన్స్ కి థియేట్రికల్ అనుభూతి వేరే లెవెల్ లో అనిపించిందని అంటున్నారు. ఇక నటీనటుల విషయానికి వస్తే, తేజ సజ్జ అద్భుతంగా నటించాడని, మంచు మనోజ్ కి కూడా చాలా బలమైన క్యారక్టర్ పడిందని, శ్రియ శరన్ కి కూడా చాలా కాలం తర్వాత ఒక బలమైన క్యారక్టర్ తగిలిందని అంటున్నారు.ఇది ఇలా ఉండగా ఈ సినిమా ప్రభాస్ వాయిస్ ఓవర్ తోనే మొదలు అవుతుంది. అలాగే కొన్ని షాట్స్ లో శ్రీరాముడి విజువల్స్ ని చూపిస్తారు. ఆ విజువల్స్ లో మనం ప్రభాస్ కళ్ళని గమనించొచ్చు. ఇది ఆయన అభిమానులకు అద్భుతమైన థియేట్రికల్ అనుభూతి గా పరిగణించొచ్చు. నిన్న రాత్రి వరకు ఈ సినిమాలో ప్రభాస్ ప్రెజెన్స్ ఉంటుందని ఎవ్వరికి తెలీదు. తేజ సజ్జ మిరాయ్ గురించి ట్వీట్ వేస్తూ, ప్రభాస్ కి కృతజ్ఞతలు చెప్తూ, రెబలియస్ సర్ప్రైజ్ అని అంటాడు. ఒక్కసారిగా ప్రభాస్ ఫ్యాన్స్ మొత్తం షాక్. టికెట్ సేల్స్ కూడా భారీగా పెరిగాయి. సినిమాకు బాక్స్ ఆఫీస్ వద్ద అద్భుతాలు క్రియేట్ చేసే రేంజ్ పాజిటివ్ టాక్ అయితే వచ్చేసింది. చూడాలి మరి ఫుల్ రన్ లో ఈ సినిమా రేంజ్ ఎక్కడ దాకా వెళ్లి ఆగుతుంది అనేది.

# ఎలాన్ మస్క్‌పై ఎల్లిసన్ ఆధిపత్యం..

హైదరాబాద్, సెప్టెంబర్ 12,ప్రపంచ కుబేరుడిగా అర్ధ దశాబ్దంపాటు కొనసాగాడు ఎలాన్ మస్క్. అయితే మస్క్ ఆధిపత్యానికి చెక్ పడింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో విభేదాలు వచ్చిన కొన్ని రోజులకే మస్క్ నంబర్ వన్ స్థానం కోల్పోయాడు. ఇప్పుడు ప్రపంచ కుబేరుడిగా ట్రంప్ ఫ్రెండ్ ఒరాకిల్ సంస్థ అధినేత ఎల్లిసన్ నిలవడం చర్చనీయాంశంగా మారింది.ఒరాకిల్ కంపెనీ ఇటీవల విడుదల చేసిన ఆదాయ నివేదిక ఆర్థిక మార్కెట్‌లో సంచలనం సృష్టించింది. కృత్రిమ మేధస్సు (ఏఐ) కస్టమర్ల నుంచి డేటా సెంటర్ సామర్థ్యానికి భారీ డిమాండ్‌తో ఒరాకిల్ షేర్లు ఒక్క రోజులో 40% పెరిగాయి. ఈ ఆర్థిక విజయం ల్యారీ ఎల్లిసన్ సంపదను 101 బిలియన్ డాలర్లకు పెంచి, 393 బిలియన్ డాలర్లకు చేర్చింది. దీంతో ఎలాన్ మస్క్‌ను (385 బిలియన్ డాలర్లను) అధిగమించి, బ్లూమ్‌బర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్‌లో అగ్రస్థానానికి చేరాడు.ఒరాకిల్ సీఈవో సఫ్రా కాట్జ్ ప్రకారం, కంపెనీ ఈ త్రైమాసికంలో నాలుగు బిలియన్ డాలర్ల కాంట్రాక్ట్‌లపై సంతకం చేసింది. రాబోయే నెలల్లో మరిన్ని భారీ ఒప్పందాలు ఖాయమని ఆమె తెలిపారు. ఏఐ సాంకేతికతకు సంబంధించిన డేటా సెంటర్ సేవలకు పెరుగుతున్న డిమాండ్‌ను ఒరాకిల్ సమర్థవంతంగా అందిపుచ్చుకోవడం ఈ విజయానికి ప్రధాన కారణం. ఈ వ్యూహం కంపెనీ మార్కెట్ విలువను గణనీయంగా పెంచింది, ఎల్లిసన్ సంపదను కొత్త శిఖరాలకు చేర్చింది. 81 ఏళ్ల ల్యారీ ఎల్లిసన్ 1977లో ఒరాకిల్‌ను స్థాపించాడు. 2014 వరకు సీఈవోగా సేవలందించారు. ప్రస్తుతం ఛైర్మన్, చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్‌గా కొనసాగుతున్న ఆయన, కంపెనీ సాంకేతిక ఆవిష్కరణలకు మార్గదర్శకుడిగా ఉన్నారు. ఎల్లిసన్ వ్యాపార దూరదృష్టి, ఏఐ, క్లౌడ్ సాంకేతికతలపై దృష్టి సారించడం వల్ల ఒరాకిల్ ప్రపంచ టెక్ దిగ్గజంగా ఎదిగింది. ఆయన వ్యక్తిగత సంబంధాలు, ముఖ్యంగా ట్రంప్‌తో సన్నిహిత సంబంధాలు, ఒరాకిల్‌కు వ్యాపార అవకాశాలను మరింత విస్తరించాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

ఎలాన్ మస్క్ గతంలో ప్రపంచ కుబేరుడిగా ఆధిపత్యం చెలాయించినప్పటికీ, ఒరాకిల్ షేర్ల ఊపందిస్తూ ఎల్లిసన్ అతన్ని అధిగమించారు. టెస్లా, స్పేస్‌ఎక్స్ వంటి కంపెనీలతో మస్క్ సంపద గణనీయంగా ఉన్నప్పటికీ, ఒరాకిల్ ఇటీవలి ఆర్థిక విజయం ఎల్లిసన్‌ను ముందంజలో నిలిపింది. ఈ ఆర్థిక మైలురాయి టెక్ పరిశ్రమలో ఏఐకు పెరుగుతున్న ప్రాముఖ్యతను, అలాగే ఒరాకిల్ యొక్క వ్యూహాత్మక విజయాన్ని సూచిస్తుంది.

# కొత్త కార్డుల కష్టాలు

## ఆఫీసుల చుట్టూ ప్రదక్షిణలు

వరంగల్, సెప్టెంబర్ 12, తెలంగాణలో కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసిన ప్రభుత్వం.. కొత్త వారికి కూడా సెప్టెంబర్ కోటా రేషన్ విడుదల చేసింది. అయితే వీరిలో చాలా మందికి డీలర్లు రేషన్ ఇవ్వడం లేదు. కారణం ఈకేవైసీ పూర్తి చేయకపోవడం. కొందరు ఈకేవైసీ పూర్తి చేసినా.. ఆధార్ అప్‌డేట్ లేకపోవడంతో వారి రేషన్ కార్డు ఈకేవైసీ రావడం లేదు. దీంతో వారంతా ఆధార్ కేంద్రాల చుట్టూ తిరుగుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం కొత్త రేషన్‌కార్డులు మంజూరు చేసింది. జూన్ నెలలోనే మూడు నెలల రేషన్ పంపిణీ చేసిన ప్రభుత్వం సెప్టెంబర్ 1 నుంచి తిరిగి రేషన్ పంపిణీ ప్రారంభించింది. కొత్తగా రేషన్ కార్డు పొందిన వారికి కూడా సెప్టెంబర్ నుంచి రేషన్ పంపిణీ చేస్తున్నారు. అయితే కొత్తగా కార్డు పొందిన వారితో పాటుగా.. పాత రేషన్‌కార్డు హోల్డర్లకు ఆధార్ కార్డుకు సంబంధించిన ఓ ఇష్యూ వల్ల సమస్య ఎదుర్కొంటున్నారు. దీంతో డీలర్లు వారికి బియ్యం ఇవ్వడం లేదు. ఇంతకు సమస్య ఏంటి అంటే..రేషన్‌కార్డు దారులు ఈకేవైసీ ప్రక్రియ పూర్తి చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గత రెండేళ్ల నుంచి చెబుతూనే ఉన్నాయి. పైగా ఈకేవైసీ అప్‌డేట్ కోసం గడువు పెంచుతూపోతున్నాయి. అయినా సరే ఇంకా కొందరు ఈకేవైసీ ప్రక్రియ పూర్తి చేయలేదు. అలానే తాజాగా మంజూరు చేసిన కొత్త రేషన్‌కార్డుల్లో కొత్తగా సభ్యులను చేర్చారు. వీరికి కూడా సెప్టెంబర్ నెలకు సంబంధించిన రేషన్ కోటా విడుదల చేశారు. అయితే వీరంతా బియ్యం పొందాలంటే కచ్చితంగా ఈకేవైసీ చేయించాల్సిందే అంటున్నారు డీలర్లు. చాలా వరకు జిల్లాల్లో సుమారు 80 శాతం మందికి ఈకేవైసీ పూర్తి కాగా.. మరో 20 శాతం మంది మాత్రం ఇంకా పూర్తి చేయలేదు. దీంతో వారికి రేషన్ బంద్ చేస్తామని డీలర్లు చెబుతున్నారు.అయితే వీరిలో కొందరు ఈకేవైసీ చేయించుకున్నప్పటికీ.. వీరి వేలి ముద్రలు అప్‌డేట్ కావడం లేదు. దీని గురించి ఆరా తీయగా.. సదరు వ్యక్తుల ఆధార్ కార్డు అప్‌డేట్ కాలేదని.. అందుకే వారి ఈకేవైసీ ప్రక్రియ పూర్తి కాలేదని తెలిసింది. చిన్నారులకు ఆధార్ కార్డు అప్‌డేట్ చేయకపోవడం వల్ల వారు ఈకేవైసీకి దూరం అయ్యి.. రేషన్ బియ్యం పొందలేని పరిస్థితి నెలకొంది. దీంతో వీరంతా ఆధార్ కేంద్రాల చుట్టూ తిరుగుతున్నారు.అయితే పలు జిల్లాల్లో ఆధార్ కేంద్రాలు తక్కువగా ఉండటంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. కొన్ని మండలాల్లో ఆధార్ కేంద్రాలు లేవు. దీంతో వీరు ఇతర మండలాలకు వెళ్తున్నారు. దీంతో పలు ఆధార్ కేంద్రాల వద్ద జనాలు పెద్ద సంఖ్యలో క్యూ కడుతున్నారు. అధికారులు మరిన్ని ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేస్తే సమస్య పరిష్కారం అవుతుంది అంటున్నారు. దీనిపై అధికారులు స్పందిస్తూ ఆలస్యం అయినా పర్లేదు కానీ.. ప్రతి ఒక్కరు ఈకేవైసీ చేయించుకుంటే మంచిది అంటున్నారు. ఆధార్‌కు ఈ-పాస్ యంత్రాన్ని అనుసంధానం చేయడంతో.. తప్పుడు వ్యక్తులు బియ్యం తీసుకోవడానికి వీలుండదు. అందుకే కేవైసీ నిబంధన తప్పనిసరి చేశారు.

# రుతుపవనాల తీరు మారిందా?

# వానలు ఎందుకు ఎక్కువ పడుతున్నాయి

భారతదేశంలో రుతుపవనాలు తీవ్రంగా మారాయి. అసాధారణ వర్షాల వల్ల దేశంలోని సగం ప్రాంతం వరదల్లో చిక్కుకుంది. పంజాబ్‌లో 1988 తర్వాత అత్యంత తీవ్ర స్థాయిలో వరదలు కనిపిస్తున్నాయి.పంజాబ్, హరియాణా, రాజస్థాన్‌లోని కొన్ని ప్రాంతాల్లో 24 గంటల వ్యవధిలోనే సాధారణం కంటే 1000 శాతానికి మించి అధికంగా వర్షాలు పడ్డాయని భారత వాతావరణ శాఖ తెలిపింది.వాయువ్య భారతదేశంలో ఆగస్టు 28 సెప్టెంబర్ 3 మధ్యన వర్షపాతం సగటు కంటే 180 శాతం ఎక్కువగా ఉంది.దక్షిణ భారతదేశంలో ఇదే కాలంలో కురిసిన వర్షం సగటు వర్షపాతం కంటే 73 శాతం ఎక్కువగా ఉంది.ఈ వారంలో దేశంలోని అనేక ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.వర్షాలు, వరదల కారణంగా దేశంలోని అనేక ప్రాంతాల్లో కొండ చరియలు విరిగిపడ్డాయి.వరదలు పోటెత్తాయి. గ్రామాలు, పట్టణాలు నీట మునిగాయి. వందల మంది మరణించారు.పర్యావరణ మార్పుల కారణంగా రుతు పవనాల తీరు మారుతోంది.ప్రస్తుతం గాలిలో తేమ శాతం పెరుగుతోందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.భూతాపం పెరగడం వల్ల హిందూ మహా సముద్రం, అరేబియా సముద్రం నుంచి వేడి గాలులు వస్తున్నాయి. అందుకే గాలిలో తేమ శాతం పెరుగుతోంది.గతంలో జూన్, జులై, ఆగస్ట్, సెప్టెంబర్‌లో రుతుపవనాలు స్థిరంగా వ్యాపించడం.. వాటి వల్ల వర్షాలు సమానంగా కురవడం జరిగేది.అయితే ప్రస్తుతం పొడి వాతావరణం కొంతకాలం కొనసాగిన తర్వాత కొద్ది ప్రాంతంలో ఒకేసారి పెద్దమొత్తంలో వర్షాలు కురుస్తున్నట్లు తాము గుర్తించామని వాతావరణ శాస్త్రవేత్తలు చెబుతున్నారు.తేమతో నిండిన భారీ మేఘాలు పర్వత ప్రాంతాల్లో కొండలను తాకినప్పుడు చిన్న ప్రాంతంలో పెద్ద వర్షం పడుతోందని నిపుణులు చెబుతున్నారు. దీన్నే క్లౌడ్ బరస్ట్‌గా వ్యవహరిస్తున్నారు.ఆగస్ట్ మొదటి వారంలో హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, కశ్మీర్‌లో భారీ వరదలు వచ్చి కొన్ని ఊళ్లు కొట్టుకుపోవడానికి ఇదే ప్రధాన కారణం.అయితే హిమాలయ రాష్ట్రాల నుంచి దక్షిణాది వైపు వెళ్తే భారీ వర్షాలు, వరదలకు వేరే కారణాలు కనిపిస్తాయి.ఆగస్ట్‌లో పంజాబ్, హరియాణా, ఢిల్లీని భారీ, అతి భారీ వర్షాలు ముంచెత్తాయి.భారత ఉపఖండంలో ఇప్పటికే ఉన్న రుతుపవన వ్యవస్థ, వెస్టర్న్ డిస్టర్బెన్సెస్ (మధ్యధరా ప్రాంతంలో ఏర్పడే అల్పపీడనాలు, తుపానులు) తూర్పు వైపు ప్రయాణించేటప్పుడు కలవడం వల్ల ఇలా జరుగుతోందని వాతావరణ శాస్త్రవేత్తలు చెబుతున్నారు.వెస్టర్న్ డిస్టర్బెన్సెస్ తరచూ పైవాతావరణంలో భారీ మొత్తంలో చల్లని గాలులను మోసుకెళ్తుంది. కింది వాతావరణంలో రుతుపవనాలు మోసుకెళ్లే వేడి గాలులు, తేమ నిండిన గాలులను ఇవి కలిసినప్పుడు వాతావరణం తీవ్రంగా మారిపోతుంది."రుతుపవనాలు, వెస్టర్న్ డిస్టర్బెన్సెస్ మధ్య అరుదైన వాతావరణ కలయిక ఫలితం ఇది" అని బ్రిటన్‌లోని యూనివర్సిటీ ఆఫ్ రీడింగ్‌లో వాతావరణ శాస్త్ర విభాగంలో రీసెర్చ్ సైంటిస్ట్ అక్షయ్ దేవరస్ చెప్పారు.ఉత్తరాది రాష్ట్రాలతో పాటు దేశంలోని ఇతర ప్రాంతాల్లో కురిసిన వర్షాలకు ప్రధాన కారణం రుతుపవనాలు, వెస్టర్న్ డిస్టర్బెన్సెస్ కలయికేనని భారత వాతావరణ శాఖ నిర్ధరించింది."రుతుపవనాలు విస్తృతంగా వ్యాపించి ఉన్నప్పుడు ఇలాంటి కలయిక అసాధారణం. ఎందుకంటే ఈ సమయంలో వెస్టర్న్ డిస్టర్బెన్సెస్ ఉత్తర దిశగా ప్రయాణిస్తాయి" అని దేవరస్ చెప్పారు.ప్రపంచవ్యాప్తంగా పడమర నుంచి తూర్పుకు వీచే బలమైన గాలులే దీనికి కారణమని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.గ్లోబల్ వార్మింగ్ కారణంగా ఈ గాలుల మార్గం అనూహ్యంగా మలుపులు తిరుగుతోంది. అంటే ఇవి అంతకు ముందు తమదైన సహజ మార్గంలో వీయడం లేదు.ఇది మిగతా వాతావరణ వ్యవస్థలపైనా ప్రభావం చూపుతోంది.

గాలులు వీచే దిశ మారడం వల్ల ప్రపంచవ్యాప్తంగా అసాధారణ వాతావరణ పరిస్థితులు ఏర్పడుతున్నట్లు అధ్యయనాల్లో తేలింది.భారత్‌లోనూ ఇటీవల ఈ పరిస్థితులు కనిపిస్తున్నాయి.దిశ మార్చుకున్న గాలులు ఉత్తరం వైపు వెళ్లాల్సిన వెస్టర్న్ డిస్టర్బెన్సెస్‌ను తూర్పు వైపు మళ్లించాయి."ప్రపంచవ్యాప్తంగా గాలుల దిశ స్థానిక రుతుపవనాల గతిశీలతను ఎలా మారుస్తుందో చెప్పడానికి ఇది సూచిస్తుంది" అని దేవరస్ చెప్పారు.భారతదేశంలోని అనేక ప్రాంతాల్లో అధిక వర్షపాతం వల్లనే వరదలు ఏర్పడుతున్నాయి. అయితే ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటానికి ఇతర కారణాలు కూడా ఉన్నాయి.హిమాలయాలో ఉద్భవించే నదులకు దిగువన ఉన్న ఉత్తర భారతదేశం, పాకిస్తాన్‌లోని అనేక ప్రాంతాలు క్లౌడ్ బరస్ట్, వర్షాలు లేనప్పుడు కూడా వరదల బారిన పడ్డాయి.హిమనీనదాలు వేగంగా కరగడం, అవి వేగంగా ప్రవహించడం వల్ల భూగర్భ సరస్సులు పైకి వచ్చి ఆ ప్రవాహాలను అడ్డుకోవడం వల్ల కృత్రిమ సరస్సులు ఏర్పడటం, వాటి వల్ల వరదలు వస్తున్నట్లు శాస్త్రవేత్తలు విశ్లేషిస్తున్నారు.కచ్చితమైన కారణాలు తెలియనప్పటికీ, గ్లోబల్ వార్మింగ్ వల్ల వేగంగా కరుగుతున్న హిమనీనదాలు, కరిగిపోతున్న మంచు క్షేత్రాలు లాంటివి పర్వత ప్రాంతాల్లో అస్థిర వాతావరణ పరిస్థితుల్ని సృష్టిస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు.పర్వతాల్లో వాలుగా ఉండే ప్రాంతాలను స్థిరంగా ఉంచడానికి మంచు సిమెంట్‌లాగా పని చేస్తుంది.వర్షాలు కురిస్తే ఈ పరిస్థితి మారుతుంది.భూతాపం కారణంగా ఎత్తైన ప్రాంతాల్లో ఎక్కువగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో ఇక్కడ నీరు ఇంకడం వల్ల నేల మెత్తగా మారుతుంది. దీంతో పర్వతాలు గట్టిదనాన్ని కోల్పోతున్నాయని నిపుణులు చెబుతున్నారు."వర్షం కురిసి, భారీ మొత్తంలో నీరు వరదగా ప్రవహించినప్పుడు ఒకటి రెండు రోజుల్లో పర్వాతాల్లో మంచు అంతా కరిగిపోవడాన్ని మేం చూస్తున్నాం" అని గ్రాజ్ యూనివర్సిటీలో జియో సైంటిస్ట్ జాకబ్ స్టైనర్ అన్నారు.

భూ తాపం పెరగడం వల్ల వాతావరణంలో సంభవిస్తున్న మార్పులకు తోడు మనుషుల చర్యలు కూడా వరదలకు కారణమవుతున్నాయని శాస్త్రవేత్తలు చెప్తున్నారు.పర్వతాలు, మైదాన ప్రాంతాల్లో నదుల ప్రవాహాన్ని అడ్డుకుంటూ అనేక నిర్మాణాలు జరుగుతున్నాయి. నదీ తీరాల వెంబడి జరుగుతున్న ఆక్రమణలు కూడా దీనికి కారణంగా మారుతున్నాయి.పర్వత ప్రాంతాల్లో రహదారులు, సొరంగాలు, జల విద్యుదుత్పత్తి కేంద్రాల నిర్మాణం వంటి వాటి వల్ల పర్వతాలు బలహీనపడుతున్నాయి.ఈ ఏడాది సాధారణం కంటే ఎక్కువ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించినప్పటికీ, చాలా చోట్ల నదుల కరకట్టలు, కాల్వల ఆధునికీకరణ లాంటి పనులు చేపట్టలేదు.పట్టణ ప్రాంతాల్లో వరద ప్రవాహానికి ప్లాస్టిక్ వ్యర్థాలు అడ్డంకిగా మారుతున్నాయి.భారీ వర్షాలు, వరదల వల్ల నష్టాలను తగ్గించడానికి సమస్యలను ముందే పరిష్కరించాలని నిపుణులు సూచిస్తున్నారు.

## జూబ్లీహిల్స్ నుంచి కవిత పోటీ



హైదరాబాద్, సెప్టెంబర్ 12, బీఆర్ఎస్ పార్టీ నేతలపై సంచలన ఆరోపణలు చేసి ఆ పార్టీలో తుపాన్ సృష్టించారు. కల్వకుంట్ల కవిత. స్వయంగా పార్టీ అధినేత కేసీఆర్ కూతురు.. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఈఆర్ సోదరి. కానీ, పార్టీలో తన గుర్తింపు కోసం కొన్నాళ్లుగా సంచలన వ్యాఖ్యలు చేస్తూ.. పార్టీని దెబ్బతీసేలా మాట్లాడుతూ వచ్చారు. ఇటీవలే బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు, సంతోష్‌కుమార్‌పై అవినీతి ఆరోపణలు చేశారు. దీంతో అధిష్టానం కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. ఇప్పుడు కవిత మరో సంచలన నిర్ణయం తీసుకుని బీఆర్ఎస్ కంట్లో నలుసులా మారారు. బీఆర్ఎస్ నుంచి సస్పెన్షన్, ఆ తర్వాత పార్టీకి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసిన కవిత, ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పోటీ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. తన సామాజిక, సాంస్కృతిక సంస్థ అయిన తెలంగాణ జాగృతిని రాజకీయ పార్టీగా మార్చే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. కొత్త పార్టీ స్థాపన ద్వారా తెలంగాణ రాజకీయాల్లో తన సొంత గుర్తింపును నెలకొల్పాలని కవిత భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు ఆమెకు ఒక కీలక వేదికగా మారనున్నాయి.బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈ ఉప ఎన్నికలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీల మధ్య త్రిముఖ పోటీ నడుస్తుండగా, కవిత ఎంట్రీ రాజకీయ సమీకరణాలను మార్చే అవకాశం ఉంది. కవిత స్వతంత్రంగా లేదా కొత్త పార్టీ అభ్యర్థిగా బరిలోకి దిగితే, బీఆర్ఎస్ ఓటు బ్యాంకులో చీలిక తప్పదని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ ఎన్నికలు హైదరాబాద్‌లో బీఆర్ఎస్ ఆధిపత్యాన్ని సవాల్ చేసే అవకాశంగా కాంగ్రెస్, బీజేపీలు భావిస్తున్నాయి. కవిత జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పోటీ చేస్తే, ఆమె గెలిచే అవకాశాలు తక్కువైనప్పటికీ, బీఆర్ఎస్ ఓట్లను ఆకర్షించడం ద్వారా పార్టీకి నష్టం కలిగించే అవకాశం ఉంది. అయితే కవిత తన సస్పెన్షన్, పార్టీలో తనను సైడ్‌లైన్ చేసిన ఆరోపణలను ఉపయోగించి బాధితురాలిగా సానుభూతి పొందేందుకు ప్రయత్నించవచ్చు. ఈ పరిస్థితి బీఆర్ఎస్‌కు ఇబ్బందిగా మారవచ్చు.కవిత జూబ్లీహిల్స్‌లో తన ప్రభావాన్ని అంచనా వేసేందుకు సర్వేలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఈ సర్వేలు ఆమె ఓటు బ్యాంకు, స్థానిక రాజకీయ పరిస్థితులు, బీఆర్ఎస్‌పై ప్రభావితం చేసే అంశాలను తెలుసుకోవాలని చూస్తున్నారని సమాచారం. కవిత తన తెలంగాణ జాగృతి సంస్థను రాజకీయ పార్టీగా మార్చి, బహుజన రాష్ట్ర సమితి (టీబీఆర్ఎస్) వంటి పేరుతో కొత్త రాజకీయ శక్తిగా ఎదిగేందుకు ప్రణాళికలు రచిస్తున్నారని ఊహాగానాలు సాగుతున్నాయి. ఈ ఎన్నికలు ఆమె రాజకీయ భవిష్యత్తును నిర్ణయించే కీలక పరీక్షగా మారనున్నాయి.కవిత ఎంట్రీతో బీఆర్ఎస్ ఓటు బ్యాంకు బలహీనపడితే, కాంగ్రెస్, బీజేపీలకు ఈ ఉప ఎన్నిక ఒక అవకాశంగా మారవచ్చు. కాంగ్రెస్ ఈ ఎన్నికను హైదరాబాద్‌లో తమ ఆధిపత్యాన్ని పెంచుకునేందుకు ఉపయోగించుకోవాలని చూస్తోంది. నవీన్ యాదవ్, రంజిత్ రెడ్డి వంటి నాయకులు కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగే అవకాశం ఉంది. బీజేపీ కూడా సికింద్రాబాద్ లోక్‌సభ స్థానంలో భాగమైన ఈ నియోజకవర్గంలో తమ ప్రభావాన్ని పెంచుకునేందుకు ప్రయత్నిస్తోంది. కవిత పోటీ వల్ల బీఆర్ఎస్ ఓట్లు చీలితే, ఈ రెండు పార్టీలకు లాభం చేకూరే అవకాశం ఉంది.

## ధరణిలో మాయమైన కోట్లాది ఎకరాలు....

## నాలుగు జిల్లాల్లో కనిపించని లెక్కలు

హైదరాబాద్, సెప్టెంబర్ 12, కాళేశ్వరం పెద్ద స్కామని.. అందులో వేలకోట్ల అక్రమాలు జరిగాయని రేవంత్ నుంచి మొదలు పెడితే ఉత్తంకుమార్ రెడ్డి వరకు ఆరోపిస్తుంటారు. దాని తర్వాత గొర్రెలు.. ఫార్ములా ఈ రేస్ కుంభకోణాలు ఉంటాయని అంటుంటారు. వాస్తవానికి కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజలు అసలు విషయాన్ని మర్చిపోతున్నారు. అధికారంలో ఉన్నప్పుడు ధరణి గురించి గులాబీ నేతలు గొప్పగా చెప్పుకున్నారు. తెలంగాణ భూ రికార్డులు మొత్తం డిజిటలైజ్ చేసామని.. వాటిని సరికొత్తగా మార్చామని వివరించారు. కానీ ఆ ధరణి పెద్ద మోసమని.. అందులోనే పెద్ద వ్యవహారం ఉందని అప్పట్లోనే ఆరోపణలు వినిపించాయి. ఇప్పటికీ కూడా ధరణి పాపాలు తెలంగాణ రైతుల ఉసురు తీసుకుంటూనే ఉన్నాయి. తాజాగా దీనికి సంబంధించి ఒక కీలక విషయం బయటకు వచ్చింది.తెలంగాణ రాష్ట్రంలో ధరణి రాక ముందుకు పట్టా భూములు 1.30 కోట్ల ఎకరాల వరకు ఉండేవి. ధరణి వచ్చిన తర్వాత ఏకంగా 25 లక్షల ఎకరాలకు పట్టా భూములు పెరిగాయి. ఫలితంగా 1.55 కోట్ల ఎకరాలకు పట్టా భూములు పెరిగిపోయాయి. ఇదే సమయంలో ప్రభుత్వ, అటవీ, దేవాదాయ, వివాదాస్పద, వక్ఫ్ భూములు మాయమయ్యాయి. ధరణిలో భూములు మాయమైన జిల్లాల జాబితాలో రంగారెడ్డి, మేడ్చల్, మల్కాజ్ గిరి, వికారాబాద్, యాదాద్రి భువనగిరి, సిద్దిపేట, సిరిసిల్ల జిల్లాలలో అత్యధికంగా భూములు మాయమైనట్టు తెలుస్తోంది. ఈ ప్రాంతాలలో భూముల ధరలు అధికంగా ఉండడంతోనే మాయమైనట్టు తెలుస్తోంది. కొన్ని జిల్లాలలో కలెక్టర్లు నోటిపై చేయడానికి నిరాకరించిన భూములను కూడా టీజీటీఎస్ ద్వారా తమకు అనుకూలంగా మార్చుకున్నట్టు తెలుస్తోంది.గత ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్ ను ఓ ప్రైవేట్ సంస్థ నిర్వహించింది. గత సర్కార్ పెద్దలు, చీఫ్ సెక్రటరీ నుంచి వచ్చిన ఆదేశాల మేరకే భూములలో మార్పులు చేసినట్టు తెలుస్తోంది. మరోవైపు భూముల నిర్వహణకు సంబంధించి చేసిన ఫోరెన్సిక్ ఆడిట్ కంటే ముందే టెర్రా సిస్ అనే సంస్థ ఈ వ్యవహారాన్ని అధికారులకు చెప్పింది. మార్చిన భూములకు సంబంధించిన వివరాలను ఇప్పటికే ప్రభుత్వానికి అందించింది. కాళేశ్వరం కేసును ఇప్పటికే కేంద్ర దర్యాప్తు సంస్థ చేతిలో పెట్టింది రేవంత్ ప్రభుత్వం. ఇంకా కొన్ని కేసులను కూడా కేంద్ర దర్యాప్తు సంస్థకు ఇవ్వడానికి రెడీగా ఉంది. అసలు గులాబీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జరిగిన కుంభకోణాల కంటే అతి పెద్ద మాయాజాలం ధరణి. ఇన్ని వివరాలు తెలిసాయి కాబట్టి రేవంత్ ప్రభుత్వం ఇప్పటికైనా గులాబీ నేతలను బయటికి లాగుతుందా.. కటకటాల వెనక్కి పంపుతుందా.. అర్హులైన వారికి న్యాయం చేస్తుందా.. ఈ ప్రశ్నలకు కాలమే సమాధానం చెప్పాలి.

## వానలు, వరదలతో అన్నదాత ఘోష

అదిలాబాద్, సెప్టెంబర్ 12, నిర్మల్ జిల్లాలో గత నెల 27 నుంచి కురిసిన వర్షాలు అన్నదాతలకు తీవ్ర నష్టాన్ని కలిగించాయి. వాన కాలంలో సాగుచేసిన పంటలకు భారీ వర్షాల వల్ల వాగులు గొర్రెలు చెరువు లు నదులు ఉప్పొంగి ప్రవహించడంతో వరదదాటికి పంటలు నీట మునగడమే కాకుండా కొట్టుకపోయాయి. నిర్మల్ జిల్లాలో 79 వ్యవసాయ కష్టాల పరిధిలో వర్షాలు వరదల వల్ల20, 000 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్టు అధికారులు వంచన వేస్తున్నారు.జిల్లాలోని కడెం నారాయణరెడ్డి ప్రాజెక్టు స్వర్ణ వాగు ప్రాజెక్ట్ గడ్డన్న శుద్ధ వాగు తో పాటు గోదావరి పరివాహక ప్రాంతమైన బాసర లోకేశ్వరం దిల్వార్పూర్ సొన్ లక్ష్మణ చందా ఖానాపూర్ కడెం దస్తురాబాద్ మండలాల్లో పత్తి సోయా మొక్కజొన్న వరి పసుపు తదితర పంటలు మూడు రోజులపాటు నీటిలోనే ఉండడంవల్ల అధిక నీటితో కూలిపోయినట్టు రైతులు పేర్కొంటున్నారు. దీనికి తోడు సారంగాపూర్ నర్సాపూర్ కుబీర్ కుంటాల తదితర మండలాలు చెరువు అలుగులు వాగుల వల్ల వరదల్లో తీవ్ర నష్టం జరిగినట్టు రైతులు పేర్కొంటున్నారు. నిర్మల్ జిల్లాలో కురిసిన భారీ వర్షాల వల్ల రైతులు సాగు చేసుకున్నాం పంటలు నష్టపోవడంతో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పంటను సర్వే చేసి ప్రభుత్వానికి నివేదిక రూపంలో అందించినట్టు తెలిపారు. జిల్లాలోని 79 వ్యవసాయ క్లస్టర్లలో ఏఈవోలు ఆయా కష్టాల పరిధిలో భారీ వర్షాలు వరదల వల్ల దెబ్బతిన్న వివిధ పంటలను సర్వే నెంబరు ఫోటో రైతు పేరు పంట నష్టం ఎకరాలు తదిత వివరాలను నమోదు చేసుకొని ఆన్లైన్ చేశారు.జిల్లాలో మొత్తం 12,804 రైతులు 19530 ఎకరాల్లో వివిధ పంటలు నష్టపోయినట్టు తెలిపారు. ఇందులో వరి పంట 59 82 ఎకరాలు పత్తి 38:40 సోయా 62 86 మొక్కజొన్న 18 85 పసుపు 10 62 ఆయిల్ సీడ్ పంట 326 ఎకరాలు నష్టపోగా మిగతాది పప్పు దినుసులు పంటలు కూరగాయ పంటలు నష్టపోయినట్లు అధికారులు సర్వే నిర్వహించారు.వాన కాలంలో పంటలు సాగు చేసుకునేందుకు దుక్కులు దునడాన్ని మొదలుకొని విత్తనాలు వేయడం కలుపు తీయడం ఎరువులు వేయడం కూలీల ఖర్చులు పిచికారి మందులతో ఎకరానికి 10,000 వరకు ఖర్చు వచ్చిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలే అధిక వర్షాలు ఆపై వరదలు పంటలను నీటిలో ముంచడంతో పంట పొలాల్లో నీరు నిలిచిపోవడం వల్ల కూలిపోయి పంట చేతికి వచ్చే అవకాశాలు లేదని ఆయా గ్రామాల రైతులు కన్నీటి పర్యవంతమవుతున్నారు.మరో నెలరోజులు కడితే పంటలు చేతికొచ్చి దశలో తాము పంట కోల్పోలువలసి వచ్చిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరు వ్యవసాయ పంట భూములు కోతలు ఏర్పడి ఇసుక మేటలు కూడా వేయడంతో వాటిని తొలగించాలంటే వేలాది రూపాయల ఖర్చు పెట్టుకోవాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు మాత్రం సర్వే చేసి పంట నష్టం వివరాలను జిల్లా వ్యవసాయ శాఖ ద్వారా జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిన పరిహారంపై ఇంకా స్పష్టత రాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారుఇటీవల కురిసిన భారీ వర్షాలు వరదల నేపథ్యంలో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటేనే మేలు జరుగుతుందని రైతులు పేర్కొంటున్నారు. జిల్లాలో భారీ వర్షాలు వరదల వల్ల నష్టపోయిన పంటలను జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు స్థానిక ఎమ్మెల్యేలు మహేశ్వర్ రెడ్డి వేదుమ బుజ్జి పటేల్ రామారావు పటేల్ క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులకు జరిగిన నష్టం పై విచారం వ్యక్తం చేశారు.ప్రభుత్వం పరిహారాన్ని ఎకరానికి 25 వేలు చెల్లించాలని బిజెపి ఎమ్మెల్యేలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తుండగా అధికార పార్టీ మంత్రి మాత్రం ప్రభుత్వం ఆదుకుంటుంది అని చెప్పారు తప్ప ఎకరానికి ఇంత డబ్బులు ఇస్తామని ఎక్కడ స్పష్టం చేయకపోవడంపై రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పంటలు నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకునేలా నష్టపరిహారాన్ని ప్రకటించి రెండు పంట పెట్టుబడికి బ్యాంకు రుణాలు అందించాలని జిల్లా రైతులు కోరుతున్నారు

## ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రైతులకు తప్పని యూరియా కష్టాలు

**వేకువజాము నుంచే సొసైటీల వద్ద బారులు తీరిన రైతులు**

**సైదాపూర్, చిగురుమామిడి, వేములవాడ మండలాల్లో యూరియా కోసం క్యూ కట్టిన రైతులు**

**రైతుకు ఒక బస్తానే ఇస్తున్న అధికారులు**

**కావలసినంత యూరియా దొరక్క ఆవేదనతో అన్నదాతల ఆందోళన()**

యూరియా కష్టాలు రైతులను వెంటాడుతున్నాయి. రోజుకు యూరియా కొరత తీవ్రం అవుతుండడంతో అన్నదాతలు ఆవేదనతో ఆందోళన చెందుతున్నారు. నిద్రలేచింది మొదలు రాత్రి పడుకునే వరకు యూరియా కోసం సొసైటీల వద్ద పడిగాపులు కాసే పరిస్థితి ఏర్పడింది. హుజురాబాద్, హుస్నాబాద్, వేములవాడ నియోజకవర్గాల్లో వేకువజాము నుంచే రైతన్నలు సొసైటీల వద్ద బారులు తీరారు. మహిళలు పురుషులు అనే తేడా లేకుండా అన్నదాతలు క్యూ కట్టి యూరియా కోసం ఎదురు చూశారు. యూరియా లారీ వస్తుందన్న సమాచారంతో సైదాపూర్ మండలం బొమ్మకల్ గ్రామంలో ది విశాల సహకార పరపతి సంఘం వద్దకు రైతులు భారీ సంఖ్యలో చేరారు. టోకెన్ల కోసం క్యూ కట్టారు. పాస్ బుక్కులు ఆధార్ కార్డుల ఆధారంగా రైతు ఒక్కంటికి ఒక్క యూరియా బస్తా మాత్రమే అధికారులు పంపిణీ చేశారు. అటు చిగురుమామిడి మండలం సుందరగిరి లో అదే పరిస్థితి కనిపించింది. యూరియా వస్తుందనే సమాచారంతో పెద్ద సంఖ్యలో రైతులు సొసైటీ సెంటర్ వద్దకు చేరుకొని యూరియా కోసం ఎదురు చూశారు. కావలసినంత యూరియా లభించకపోవడంతో రైతన్నలు ఆవేదనతో ఆందోళన వ్యక్తం చేశారు. వేములవాడలో వ్యవసాయ సహకార సంఘం వద్ద రైతులు వేకువజాము నుంచే క్యూ కట్టి నిరసన తెలిపారు. రైతుకు ఒక బస్తా కంటే ఎక్కువ ఇవ్వకపోవడంతో ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఉన్న స్టాక్ ను రైతుకు ఒక బస్తా ఇస్తున్నామని త్వరలోనే స్టాక్ వచ్చిన తర్వాత ఎకరానికి ఒక బస్తా చొప్పున పంపిణీ చేస్తామని అధికారులు ప్రకటించారు. అదను దాటిన తర్వాత ఇచ్చి ఏమి ప్రయోజనమని రైతన్నలు అధికారులను నిలదీశారు. యూరియా దొరకక పలుచోట్ల రైతన్నలు నిరసన ఆందోళన వ్యక్తం చేశారు.

## ఉప్పోంగిన మూసి నది



యాదాద్రి జిల్లా.. ఉప్పోంగి ప్రవహిస్తున్న మూసి వాగు లో లెవెల్ బ్రిడ్జి పై నుండి వరద నీరు వెళు తుండంతో అధికారులు రాకపోకలు మూసివేసారు. హైదరాబాద్లో కురిసిన భారీ వర్షానికి మూసి వాగు ఉదృతంగా ప్రవహిస్తుంది. దీనితో యాదాద్రి భువనగిరి జిల్లాలోని బీబీనగర్ పోచంపల్లి వలిగొండ బోనగిరి మండలాల మధ్య రాకపోకలకు అంతరాయం కలిగింది లో లెవెల్ బ్రిడ్జి పై నుండి ఉదృతంగా వరద నీరు వెళుతున్న కారణంగా అధికారులు రహదారిని మూసివేశారు. వలిగొండ మండలం భీమలింగం కత్వ వద్ద మూసి వాగు లో లెవెల్ బ్రిడ్జి పై నుండి వెళ్తుంది.. బీబీనగర్ మండలం రుద్రవెల్లి గ్రామ సమీపంలోని మూసి వాగు లో లెవెల్ బ్రిడ్జి పై నుండి ఉదృతంగా ప్రవహిస్తుంది.

# చంద్రబాబు, లోకేష్ చిత్రపటాలకు పాలభిషేకం




విశాఖపట్నం సూపర్ సిక్స్ అమలు చేసి ఉచిత బస్సు ఇచ్చిన నారా చంద్రబాబు నాయుడు లోకేష్ లకు కృతజ్ఞతలు తెలియజేస్తూ విశాఖ లో వారి చిత్రపటాలకు ఏపీ నిరు ద్యోగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు హేమంత కుమార్ పాలాభి షేకం నిర్వహించి పెద్ద ఎత్తున యువ తతో ర్యాలీ చేశారు, జగన్ చంద్ర బాబును బావిలో దూకమనడం ను ఖండిస్తూ జగన్ క్షమాపణ చెప్పా లని కోరారు. లేనిపక్షంలో జగన్ నిరుద్యోగులను మోసం చేసినం దుకు, ఒక్కడీఎస్సీ ,పోలీస్ శాఖ గ్రంథాలయ శాఖ ఉద్యోగం కూడా నింప లేనందుకు బే ఆఫ్ బెంగాల్లో దూకాలని హేమంత్ అన్నారు.

# జీహెచ్ఎంసీ ఎస్సెట్ మేనేజ్మెంట్ సిస్టమ్ ఆవిష్కరణ

### ఎస్సెట్ మేనేజ్మెంట్ లో పారదర్శకత, జవాబుదారీతనం పెంచేలా వ్యవస్థ
### సాంకేతికత దన్నుగా ట్రాకింగ్ సులభం.. వస్తువులు భద్రం
### ఉద్యోగులకు ఎలక్ట్రానిక్ వస్తువుల సత్వర జారీకి అవకాశం.
### అందుబాటులోకి కొత్త వ్యవస్థ
### అధికారులు, ఉద్యోగులు హర్షం




**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్, సెప్టెంబర్ 12, 2025:ఇకనుంచి అధికారులు, ఉద్యోగులకు ఇచ్చే ఎలక్ట్రానిక్ వస్తువుల సమగ్ర జాబితాను జీహెచ్ఎంసీ డిజిటలైజ్ చేయనుంది. ఇందుకోసం టీజీ ఆన్లైన్ సహకారంతో ఎస్సెట్ మేనేజ్మెంట్ సిస్టమ్ ను కొత్తగా రూపకల్పన చేసి జీహెచ్ఎంసీ ఆవిష్కరించింది. ఈ విధానంలో వస్తువుల పర్యవేక్షణ, నిర్వహణ మెరుగుపడనుంది.

జీహెచ్ఎంసీలో ప్రస్తుతం మాన్యువల్ వివరాలు నమోదు చేసి, కంప్యూటరీకరణ చేస్తుండగా ఇక నుంచి వస్తువులకు సంబంధించి ఇండెంట్ నుంచి ఆమోదం, జారీ వరకు అంతా వెబ్సైట్ లో ఉండేలా జాగ్రత్తలు తీసుకుంది.

సాధారణంగా సంస్థలోని అన్ని సెక్షన్లకు అవస రాన్ని బట్టి కంప్యూటర్ ప్రాసెసింగ్ యూనిట్(సీపీయూ), మానిటర్, కేబుళ్లు, మౌస్లు, ప్రింటర్లు, జిరాక్స్ యంత్రాలు వంటివి ఐటీ విభాగం సమకూరుస్తోంది. హోదాను బట్టి కొందరు అధికారులకు ల్యాప్ టాప్ లు , మొబైల్ ఫోన్ లు , ట్యాబ్ లు ఇస్తారు. పలువురు అధికారులు, కొన్ని విభాగాలు ఆయా వస్తువులు తరచూ తీసుకుంటున్నట్టు గుర్తించారు. అంతకుముందు ఎప్పుడు వస్తువులు ఇచ్చామన్న వివరాలు ఇచ్చామన్న పూర్తిస్థాయి సమాచారం ఐటీ విభాగం వద్ద లేకపోవడం వల్లే కొంతమేర దుర్వినియోగం జరుగుతుందన్న అంచనాకు వచ్చారు.

ఈ పద్ధతికి చెక్ పెట్టేలా డిజిటలైజేషన్ నిర్ణయం తీసుకున్నట్టు జీహెచ్ఎంసీ తెలిపింది. ఫలితంగా ఎస్సెట్ ( వస్తువుల) మేనేజ్మెంట్ లో పారదర్శకత, జవాబుదారీతనం పెరగనుంది.

ఉద్యోగులకు కేటాయించిన

వస్తువు ఎవరి వద్ద ఉందో సులభంగా ట్రాకింగ్ చేయవచ్చు. వస్తువుల బదిలీ, తిరిగి తీసుకోవడం సులభతరం కానుంది. అదే విధంగా ఉద్యోగులకు ఎలక్ట్రానిక్ వస్తువుల సత్వర జారీకి వీలు కలుగుతుంది. సాంకేతిక దన్నుగా తెచ్చిన ఈ కొత్త వ్యవస్థ పట్ల జిహెచ్ఎంసి అధికారులు, ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

డిజిటలైజేషన్ తో వస్తువుల సమాచారం చిటికెలో....

మాన్యువల్ విధానంలో ఉద్యోగులకు ఇచ్చిన వస్తువుల వివరాలను తెలుసుకోవాలంటే అనేక రిజిస్టర్లను

తిరిగేయాల్సి వచ్చేది. చాలా సమయం పట్టేది. ఏ వస్తువు ఎవరి దగ్గర ఉందో తెలుసుకోవడం కష్టంగా ఉండేది.

ఈ విధానంలో వస్తువుల డిజిటలైజేషన్ తో ఒక్క క్లిక్ దూరంలో సమాచారం లభిస్తుంది.

ఏ విభాగం,అధికారి ఏ వస్తువు కోసం ప్రతిపాదన పెట్టారు..? ఎప్పుడు సరఫరా చేశాం..? తదితర వివరాలు ఇక నుంచి వెబ్సైట్ లో నమోదు కానున్నాయి. ఫలాన వస్తువు కావాలన్న విజ్ఞప్తి నుంచి దానిని పరిశీలించి ఐటీ విభాగం అధికారులు ఆమోదం, సరఫరా వరకు అన్ని వివరాలు వెబ్సైట్ లో ఉంటాయి. సంబంధిత విభాగం, అధికారులకు సరఫరా చేసే ముందు ప్రతి వస్తువుపై బార్ కోడ్ అంటిస్తారు. దానిని స్కానింగ్ చేస్తే వివరాలు వెబ్సైట్ లో ఎంటర్ కానున్నాయి. దీంతో ఎవరు ఎప్పుడు ఏ వస్తువు తీసుకున్నారన్నది సులువుగా తెలుస్తుంది.

# ఆలేరులో వరద బీభత్సం

### వరద సహాయక చర్యలు చేపట్టిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య
### హుటాహుటిన సురక్షిత ప్రాంతాలకు పలు కుటుంబాల తరలింపు
### ఆహార పదార్థాలు అందించాలని కలెక్టర్ కు సూచన



**ఆలేరు / యాదగిరిగుట్ట ప్రజాబలం ప్రతినిధి** సెప్టెంబర్ 12: నియోజకవర్గ కేంద్రమైన ఆలేరు పట్టణంలో గురువారం వరద నీటితో పలు కాలనీలు నీట మునిగాయి. సమాచారం అందుకున్న వెంటనే ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హుటాహుటిన అక్కడికి చేరుకుని వరద సహాయ కార్య కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. బైరామ్ కుంట చెరువు పొంగి గండి పడడంతో 11, 12వ వార్డుల్లోని ఇళ్లు నీటిలో చిక్కుకున్నాయి. ఇళ్ళల్లోకి మోకాలు లోతు వచ్చాయి. ఇళ్లలోని సామాగ్రి, బట్టలు, బియ్యం నీట మునిగాయి.దయనీయంగా మారిన ప్రజల పరిస్థితులను తెలుసుకున్న ఆయన, దాదాపు ఇరవై కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావుతో మాట్లాడి, ప్రభావిత కుటుంబాలకు రెండు మూడు రోజులపాటు అవసరమైన ఆహార పదార్థాలు అందించాలని సూచించారు. ప్రజలను రక్షించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వరద నీరు సులభంగా బయటకు వెళ్లేలా జెసిబి సహాయంతో కాలువలు తీయించే పనులు చేపట్టారు. ఇలాంటి పరిస్థితులు ఆలేరు పట్టణంలో నెలకొనడం విచారకరమని ఎమ్మెల్యే అయిలయ్య అన్నారు. వరద బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

నాలా ఆక్రమణలు తొలగిస్తాం : బీర్ల

రెండు గంటల పాటు కురిసిన అతి భారీ వర్షాల వల్ల పట్టణంలోని లోతట్టు ప్రాంతాలు ...ప్రధానంగా 11 , 12 వార్డులలో అనేక ఇల్లు నీటి మునిగాయని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఫంక్షన్ హాల్ లోకి తరలించిన బాధిత కుటుంబాలకు ఆహార పదార్థాలు అందిస్తున్నామని తెలిపారు. పట్టణంలో నాలా ఆక్రమణల వల్ల ఈ దారుణ పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎంతటి పెద్దవారైనా సరే నాలా ఆక్రమణలను తొలగిస్తామన్నారు. పరిస్థితిని అధికారులు, పోలీసులు ,మున్సిపల్ కమిషనర్ ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారన్నారు. రిస్క్ టీం ను రంగంలోకి దించి బోట్ల సహాయంతో ప్రజలను వెలుపలికి తీసుకురావడం జరిగిందన్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు.

## భవన నిర్మాణ అనుమతులు వేగంగా మంజూరు చేయాలి.
## టౌన్ ప్లానింగ్ అధికారులు మరింత మెరుగ్గా పని చేయాలి
## టౌన్ ప్లానింగ్ అధికారులకు జీహెచ్ఎంసీ కమిషనర్ సూచన




**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్, సెప్టెంబర్ 12, 2025:టౌన్ ప్లానింగ్ అధికారులు మరింత మెరుగ్గా పని చేస్తూ భవన నిర్మాణ అనుమతులు వేగంగా మంజూరు చేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ శ్రీ ఆర్.వి. కర్ణన్ అన్నారు.

జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్ లో చీఫ్ సిటీ ప్లానర్ శ్రీనివాస్తో కలిసి టౌన్ ప్లానింగ్ విభాగం కార్యకలాపాలను జోనల్ లు, సర్కిల్ ల వారిగా జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ శుక్రవారం సమీక్షించారు.

భవన అనుమతులు, ఆక్యుపెన్సీ సర్టిఫికేట్లు, కోర్టు కేసులు, ప్రజా ఫిర్యాదులు, లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కమిషనర్ ఆదేశించారు.

శిథిలావస్థలో ఉన్న ఇళ్లను గుర్తించాలని, ప్రమాదం సంభవించకముందే చర్యలు చేపట్టాలన్నారు. అనుమతులు లేకుండా సెల్లార్ తవ్వకాలు చేపట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.

టౌన్ ప్లానింగ్ విభాగం బాగుందని, పారదర్శకతతో మరింత బాగా పని చేసి, ప్రజల విశ్వాసాన్ని పెంపొందించేలా పనిచేయాలని కమిషనర్ ఆర్.వి. కర్ణన్ టౌన్ ప్లానింగ్ అధికారులకు సూచించారు.

సమావేశంలో కూకట్పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్, అదనపు సీసీపీలు, ఏసీపీలు హాజరయ్యారు.

# సంగారెడ్డి ప్రజలకు శుభ్రత, నాణ్యత తో కూడిన సరిపడా మంజీరా నీళ్ళు

### అదనంగా సరఫరా చేసేందుకు 200 కోట్లతో ప్రతిపాదనలు
### మున్సిపల్, పబ్లిక్ హెల్త్ అధికారులకు సూచించిన జగ్గారెడ్డి




**సంగారెడ్డి సెప్టెంబర్ 12 (ప్రజాబలం )** సంగారెడ్డి ప్రజలకు శుభ్రత, నాణ్యత తో కూడిన సరిపడా మంజీరా నీళ్ళు అదనంగా సరఫరా చేసేందుకు 200 కోట్లతో ప్రతిపాదనలు తయారు చేయండని మున్సిపల్, పబ్లిక్ హెల్త్ అధికారులకు టి పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సూచించారు.అదనంగా కొత్త ఫిల్టర్ బెడ్, కొత్త ఇంటెక్ వెల్ నిర్మాణం చేయాలని అధికారులను కోరారు శుక్రవారం సంగారెడ్డి లో మున్సిపల్, పబ్లిక్ హెల్త్ అధికారులటఃఈఓ సమీక్ష సమావేశం నిర్వహించారు.%వవ% సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ, ముస్లిం, క్రిస్టియన్ పండుగలప్పుడు ఉదయం, సాయంత్రం అదనంగా రెండు గంటల పాటు మంజీరా నీళ్ళు ఇవ్వాలన్నారు..... సంగారెడ్డి మున్సిపాలిటీ లో ఇప్పుడున్న ఫిల్టర్ బెడ్ కు అదనంగా మరో ఫిల్టర్ బెడ్ , ఇంటెక్ వెల్ నిర్మించాల నీ ప్రతిపాదన ఉందని అవసరమైన చోట కొత్త డిస్ట్రిబ్యూషన్ లైన్స్, ట్యాంక్ ల నిర్మాణం చేపట్టాలని సూచించారు..... ఇరిగేషన్ అలకేశన్ అవసరం ఉందని .... హిందువులు, ముస్లిం లు, క్రిస్టియన్ ల పండుగ ల సందర్భం లో ఉదయం తో పాటు సాయంత్రం సమయం లో రెండు గంటల పాటు నీరు ఇచ్చేలా ఏర్పాట్లు ఉండాలని అధికారులకు జగ్గారెడ్డి సూచించిచారు సంగారెడ్డి పట్టణ శివారు గ్రామాలైన కల్పగురు, కులబ్ గురు, తాల్లపల్లి , గంజి గూడెం , ఇరుగు పల్లి, కోత్లపూర్, ఫసల్ వాది తదితర గ్రామాల వరకు త్రాగు నీటి సరఫరా ఉండేలా డిజైన్ చేయాలన్నారు. రానున్న యాభై ఏళ్ల వరకు సంగారెడ్డి మున్సిపాలిటీ కి ఎలాంటి తాగునీటి ఇబ్బందులు రాకుండా ఉండేలా ప్రణాళికలు తయారు చేయాలని, ఇరిగేషన్, %=బౌ% అధికారులతో కలిసి మరోసారి సమీక్ష సమావేశం నిర్వహించేందుకు నిర్ణయం తెసుకున్నమన్నారు.... ఉమ్మడి రాష్ట్రం లో సంగారెడ్డి మున్సిపాలిటీ కి ప్రత్యేకంగా మంజీరా వాటర్ స్కీమ్ తెచ్చాను.... రాష్ట్ర విభజన తర్వాత మంజీరా వాటర్ స్కీమ్ ను నాశనం చేశారు..... మంజీరా వాటర్ స్కీమ్ స్థానం లో మిషన్ భగీరథ ను తెచ్చి వాటర్ సరఫరా కు ఇబ్బందులు తెచ్చారు...... గతం లో ఉమ్మడి రాష్ట్రం లో మంజీరా స్కీమ్ ఇచ్చిన మాదిరిగా నీటి సరఫరా ఉండాలంటే ఏం చేయాలో చెప్పండి అంటూ అధికారులను అడిగి తెలుసుకున్న జగ్గారెడ్డి.... ఇప్పుడున్న రెండు మోటార్లు స్థానం లో మరో రెండు కొత్త మోటార్లు కావాల నీ కోరిన అధికారులు.... పండుగల రోజు ఉదయం, సాయంత్రం రెండు గంటలు మంజీరా నీరు రావాలని అధికారుల ను జగ్గారెడ్డి ఆదేశించేరు. మిషన్ భగీరథ పై ఆధారపడకుండా సరఫరా చేయాలన్న జగ్గారెడ్డి.... కొంత మేర మిషన్ భగీరథ పై ఆధారపడాల్సి వస్తుందని తెలిపిన అధికారులు.... ఉమ్మడి రాష్ట్రం లో మిషన్ భగీరథ కు సంబంధం లేకుండా మంజీరా నీరు ఇచ్చినప్పుడు ఇప్పుడు ఎందుకు సాధ్యం కాదు అని కారణం ఏంటి? అధికారులను ప్రశ్నించారు. మంజీరా వాటర్ స్కీమ్ లో ఎందుకు అప్పుడు మార్పులు చేయాల్సి వచ్చిందని అధికారులను ఆరా తీసిన జగ్గారెడ్డి మిషన్ భగీరథ తో సంబంధం లేకుండా డైరెక్ట్ గా పాత మంజీరా వాటర్ స్కీమ్ మాదిరిగా నేరుగా సంగారెడ్డి మున్సిపాలిటీ కి మంజీరా నీళ్ళు సరఫరా చేయాలని, ఇది నా టార్గెట్ అని అధికారులకు తెలిపారు.రాజం పేట ఫిల్టర్ బెడ్, ఇంటెక్వెల్ పునరుద్దరణ కు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించగా ఫిల్టర్ మీడియా ను రీప్లేస్ చేసే అవసరం ఉందని అధికారులు తెలిపారు

# డిమాండ్ బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరైన ఆర్టీసీ కార్మికులు

### -మంథని ఆర్టీసీ డిపోలో బ్యాడ్జీలు అందజేసినఎస్ డబ్ల్యు ఎఫ్ రీజియన్ అధ్యక్షులు రాపెల్లి రాజయ్య

మంథని సెప్టెంబర్ 12న ఆర్టిసి పరిరక్షణ దినం గా పాటించాలని ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ పిలుపు మేరకు టిఎస్ ఆర్టిసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మంథని బస్సు డిపోలో శుక్రవారం ఉదయం నుంచి పలు డిమాండ్ లతో కూడిన బ్యాడ్జీలను స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ కరీంనగర్ రీజియన్ అధ్యక్షులు రాపెల్లి రాజయ్య విధులకు హాజరయ్యే ఆర్టీసీ కార్మికులకు అందించి ధరింపజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ లో అన్ని కేటగిరీల కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. పెండింగ్లో ఉన్న వేతన ఒప్పందాలను వెంటనే పూర్తి చేసి అమలు చేయాలని డిమాండ్ చేశారు. కండక్టర్ , డ్రైవర్ , మెకానిక్ల ఖాళీలను వెంటనే భర్తీ చేసి కార్మికుల మీద పని భారం తగ్గించాలన్నారు.కండక్టర్, డ్రైవర్లకు డబల్ డ్యూటీ అమౌంట్ను పెంచాలని,ఆర్టీసీ సంస్థలే విద్యుత్ బస్సులు కొని, నిర్వహించే విధంగా, నడిపించే విధంగా అవకాశం కల్పించేందుకు విద్యుత్ బస్సుల విధానంలో మార్పులు చేయాలని పేర్కొన్నారు.తదితర డిమాండ్లతో కూడిన బ్యాడ్జీలను జేబుకు ధరించి ఈ రోజు విధులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కార్మికులు ఎంవి స్వామి, రాజలింగు తదితరులు పాల్గొన్నారు.

## డయేరియా ప్రభావిత ప్రాంతం న్యూ రాజేశ్వరరావు పేటలో మంత్రులు, ఎంపీ పర్యటన

విజయవాడ డయేరియా ప్రభావిత ప్రాంతం న్యూ రాజేశ్వరరావు పేటలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, జిల్లా కలెక్టర్ లక్ష్మీ శా, మున్సిపల్ కమిషనర్ ధ్యాన చంద్ర, డీఎంహెచ్వో సుహాసిని పర్యటించారు. ×కేర్ అండ్ షేర్ వి. ఎమ్. సి స్కూల్ లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపులో డయేరియా బాధితులతో మాట్లాడారు,. వారి ఆరోగ్య స్థితిపై ఆరా తీసారు.

జిల్లా అధికారులతో మంత్రులు, ఎంపీ సమీక్షా సమావేశంనిర్వహించారు. ×తాగునీరు, పారిశుద్ధ్యం వంటి సమస్యల పరిష్కారం కోసం అధికార యంత్రంగానికి మంత్రులు, ఎంపీ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి ఆందోళన అవసరం లేదని భరోసా ఇచ్చారు. ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ×మెడికల్ క్యాంపుపై ప్రజలందరికీ అవగాహన కల్పించాం. ప్రజలు ఇబ్బంది పడకుండా ముందు తాత్కాలిక చర్యలు చేపట్టాం. రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు తో కలిసి ఇలాంటి ఘటనలో పునరావృతం కాకుండా శాశ్వత చర్యలు తీసుకుంటామని అన్నారు.

# సోషల్ మీడియాలో వైరలైన ఠాగూర్ సినిమాలో సీన్ రిపీట్ ఘటనను తీవ్రంగా ఖండించిన మెడికల్ అసోసియేషన్




**ఖమ్మం సెప్టెంబర్ 12 (ప్రజాబలంబ్యూరో)** ఖమ్మం పట్టణ కేంద్రంలో ఉన్న ప్రెస్ క్లబ్ లో ఖమ్మం ఐఎంఏ నేతలు మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఐఎంఏ సభ్యులు మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా మరిపెడకు చెందిన 13 ఏళ్ల యువకుడు అప్పటికే కామెర్లతో బాధపడుతూ చివరి దశలో తమ ఆసుపత్రికి వచ్చారని , వైద్య పరీక్షలు నిర్వహించగా కామెర్లకు నాటు వైద్యం పొంది , రకరకాల ప్రయోగాలు చేసిన అనంతరం హైదరాబాదులోని నిమ్స్ కు వెళ్ళగా అక్కడ వైద్యులు కాలేయ పరీక్ష కి బయాప్సీ పరీక్షకు పంపించగా ఫలితం 15 రోజుల్లో వస్తుందని చెప్పడంతో రోజురోజుకు ఆ యువకుడి ఆరోగ్య పరిస్థితి విషమిస్తుండడంతో కుటుంబ సభ్యులు మరల నాటు వైద్యం చేయించి , తప్పనిసరి పరిస్థితుల్లో ఖమ్మం సాయిరాం గ్యాస్ట్రో ఆసుపత్రికి తీసుకొచ్చారని పరిస్థితి విషమించినప్పటికీ వైద్యం చేయమని ప్రాధయపడడంతో అంగీకార పత్రంలో కుటుంబ సభ్యులు సంతకాలు చేసిన అనంతరం 5 రోజులపాటు చికిత్స చేయించుకొని , తరువాత సర్కార్ దావఖానాకు తీసుకెల్తామని , వెంటిలేటర్ తీసేయించుకొని వెల్లటం జరిగింది . హస్పెటల్ నుండి బయటకు వెళ్ళేటప్పుడు కూడా ఈసీజీ తీపించి గుండె ఆక్టివిటీ ని చూపంచి పంపటం జరిగింది . ఇట్టి ఘటనను కొన్ని సోషల్ మీడియా సంస్థలు ఠాగూర్ సినిమా సీన్ రిపీట్ మూడు రోజుల క్రితం చనిపోయిన యువకుడికి వైద్యం చేసినట్లు చెప్పి మూడు లక్షలు వసూలు చేశారని శీర్షికతో సోషల్ మీడియాలో వైరల్ అయిందని అది పూర్తిగా అబద్ధం అని అన్నారు . పేషంట్ హాస్పిటల్లో వున్నప్పుడు కాళ్లు చేతులు కదిలించటం చూపించి బ్రతికే వున్నాడని చూపించటం జరిగిందని , చనిపోయిన బాలుడికి చికిత్స అనేది పూర్తిగా అవాస్తవం అని బందువులు కూడా అంగీకరించిన సీసీ టీవీ ఫుటేజ్ వుందని , ఇది వేరే వారు కల్పంచిన కథ అని బందువులు ముందు రోజు రాత్రి చెప్పటం జరిగిందని . ఆ సీసీ టీవీ ఫుటేజ్ కూడా వుందని వైద్యులు %ఃత% ఆసుపత్రి సిబ్బంది తెలిపారు . ఈ కార్యక్రమంలో ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ కంభంపటి నారాయణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ జనరల్ సెక్రటరీ డాక్టర్ బోలికొండ శ్రీనివాస్ రావు డాక్టర్ స్వాతి డాక్టర్ కూరపాటి ప్రదీప్ , డాక్టర్ రవి కుమార్ డాక్టర్ సుధీంద్ర రెడ్డి , డాక్టర్ ప్రియాంక లు పాల్గొన్నారు .

# అనాసాగరం గొర్రెల సంఘానికి జానయ్యచేసిన సేవలు మరువలేనివి నోముల జానయ్య భౌతిక కాయానికి నివాళులర్పించిన మల్లిబాబు యాదవ్



**ఖమ్మం ప్రతినిధి సెప్టెంబర్ 12 (ప్రజాబలం)** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం అనాసాగరం గ్రామానికి చెందిన మాజీ గొర్రెల పెంపకం దారుల సంఘం అధ్యక్షులు నోముల జానయ్య అనారోగ్యం తో మరణించారు. జిల్లా గొర్రెల సంఘం అధ్యక్షులు, డీసీసీబీ డైరెక్టర్ మల్లి బాబుయాదవ్ జానయ్య భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, జానయ్య లేని లోటు తీర్చలేనిదని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, ఓదార్చి నేనున్నానంటూ భరోసా కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నోముల జానయ్య చాలా సౌమ్యులని, అనాసాగరం గ్రామ గొర్రెల సంఘానికి దాదాపు 15 సంవత్సరాల పాటు చేసిన సేవలు మరువలేనివని,ఏదయినా సమస్య వస్తే జిల్లా సంఘానికి తెలియజేసి సమస్య ను పరిష్కారం చేసుకునేవారని, అలాంటి వ్యక్తి మన మధ్యలేక పోవడం చాలా బాధాకరమైన విషయమని విచారం వ్యక్తం చేశారు. వారి మరణంతో వారి కుటుంబంతో పాటు గ్రామమంతా కన్నీటి పర్యంతమైంది. యాదవులు భారీ ఎత్తున చేరుకొని అంత్యక్రియలో పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ గొర్రెల సంఘం అధ్యక్షులు యడ్ల తిరుపతయ్య జిల్లా యూనియన్ మాజీ డైరెక్టర్ మల్లెబోయిన శ్రీనివాస్, గట్టు సింగారం గ్రామ గొర్రెల సంఘం అధ్యక్షులు భారీ మల్సూర్, మరియు యాదవులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# టీఎన్జీవోస్ మున్సిపల్ ఫోరం ఏకగ్రీవ ఎన్నిక




**ఖమ్మం సెప్టెంబర్ 12 (ప్రజాబలం బ్యూరో)** ఖమ్మం నగరంలోని టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ నందు ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ మున్సిపల్ ఫోరం ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలలో ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లి, మధిర, వైరా, కల్లూరు, ఏదులాపురం, మరియు ఖమ్మం నగర పాలక సంస్థ లలో వివిధ స్థానాలలో పనిచేస్తున్న సభ్యులు పాల్గొన్నారు. సింగిల్ సెట్ నామినేషన్ రావటంతో ఏకగ్రీవంగా మున్సిపల్ ఫోరం ఎన్నికైనట్టు ఎన్నికల అధికారిగా వ్యవహరించిన టీఎన్జీవోస్ జాయింట్ సెక్రెటరీ తాళ్లూరి శ్రీకాంత్ ప్రకటించారు. ఎన్నిక అనంతరం జరిగిన కార్యక్రమానికి టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి కొనిదెన శ్రీనివాస్ లు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ, మున్సిపల్ ఫోరం ఎన్నికలు ఏకగ్రీవంగా జరగటం సంతోషంగా ఉందని, అందరూ ఐక్యంగా ఉంటూ సభ్యుల సమస్యల పట్ల స్పందిస్తూ, వారికి చేదోడు వాదోడుగా ఉండాలని, ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ ఎల్లప్పుడు మీకు అండగా ఉంటారని చెప్పారు.





టీఎన్జీవోస్ కార్యదర్శి కొనిదెన శ్రీనివాస్ మాట్లాడుతూ, మున్సిపల్ ఉద్యోగులకు అనేక రకాల ఒత్తిడిలు, సమస్యలు వస్తుంటాయని, ప్రజలకు మంచి సేవలు అందిస్తూ, మున్సిపల్ ఉద్యోగులకు కూడా నూతన ఫోరం అండగా ఉండాలని చెప్పారు.

ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అసోసియేటెడ్ ప్రెసిడెంట్ కొమరగిరి దుర్గాప్రసాద్, టీఎన్జీవోస్ సెంట్రల్ కార్యదర్శి జెడ్. ఎస్. జైపాల్, టిఎన్జీవోస్ వైస్ ప్రెసిడెంట్లు యర్రా రమేష్, లలిత కుమారి, టిఎన్జీవోస్ నగర శాఖ అధ్యక్షులు ప్రభాకర చారి,రుక్మారావు, టీఎన్జీవోస్ నాయకులు దిలీప్ తదితరులు పాల్గొన్నారు. నూతన మునిసిపల్ ఫోరం బాధ్యులుగా ఈ క్రింది వారు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. అధ్యక్షులుగా ఏ.సుధాకర్, అసోసియేటెడ్ అధ్యక్షులుగా ఈ.ఉదయ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్లు గా ఎం.శ్రీనివాస్, కె.లింగయ్య, జె. నాగరాజు,జె.సూచిత, సెక్రెటరీగా జి.శ్రీనివాసరావు, జాయింట్ సెక్రెటరీలుగా ఎం.సాంబయ్య, సిహెచ్. శ్రీనివాస్, జె.రాంబాయి, ఏ.ప్రేమ్ కుమార్ రెడ్డి, ట్రెజరర్ గా బి.నాగేశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ గా బి.సుధాకర్, పబ్లిసిటీ సెక్రెటరీ గా కె.శ్రీకాంత్, స్పోర్ట్స్ సెక్రటరీ గా అవినాష్, ఆఫీస్ సెక్రటరీ గా కే.హేమనాథ్ సాయి, కార్యవర్గ సభ్యులుగా ఎం.ప్రవీణ్ కుమార్, పి.రజిని, కృష్ణకుమారి, కవిత, అనురాధ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# మర్పల్లి,ప్రజల క్షేమమే మా లక్ష్యం మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి




**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి సెప్టెంబర్ 12( ప్రజాబలం)** వికారాబాద్ జిల్లా: మర్పల్లి/ మర్పల్లి మండల బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది 60 సంవత్సరాల పాలనలో చేయలేని పనులు పది సంవత్సరాలలో కెసిఆర్ ప్రభుత్వం చేయగలిగింది అని చెప్పారు ప్రజల క్షేమం కోసం సంక్షేమ పథకాలు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ రైతుబంధు రుణమాఫీ మిషన్ భగీరథ నీళ్లు పింఛన్లు 24 గంటలు కరెంటు గురుకుల పాఠశాలలో ఎస్టీ ఆశ్రమ పాఠశాలలో కొత్త గ్రామపంచాయతీలు ప్రతి గ్రామానికి 20 లక్షలు 30 లక్షలు 50 లక్షలు నుండి కోటి రూపాయలు వరకు నిధులు ఇవ్వడం జరిగిందని మర్పల్లి మండల్ బి ఆర్ ఎస్ మండల ఇన్చార్జి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు ఈనాడు కాంగ్రెస్ నాయకులు బి ఆర్ ఎస్ నాయకుల పైన అనుచిత వ్యాఖ్యలు చేయడం మంచిది కాదని అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని తెలిపారు మన మండల ఎంపీపీ స్థాయి నుండి గౌరవప్రదమైన రాజ్యాంగబధమైన స్పీకర్ పదవిలో ఉండడం మనం అందరం గర్వించదగ్గ విషయం అని తెలిపారు ప్రతిపక్షంలో ఉన్న మాపై ప్రజల పక్షాన మాట్లాడితే మాపై అన్యంగా ఆరోపణలు చేయడం సరికాదని తెలిపారు అభివృద్ధి విషయంలో వికారాబాద్ రైల్వే బ్రిడ్జికి 96 కోట్లు మంజూరు చేయించింది కేసీఆర్ ప్రభుత్వం కాదా ఈరోజు మర్పల్లి రోడ్డు పనులు మరమ్మత్తు కార్యక్రమాలు ప్రారంభించారు రోడ్డు మంజూరు టిఆర్ఎస్ ప్రభుత్వం చేయించింది కాదా ఇందిరమ్మ ఇళ్ల విషయంలో మా పార్టీ మీ పార్టీ అంటున్నారు నిజమైన అర్హులకు ఇండ్లు ఇవ్వడం లేదని తెలిపారు గత పది సంవత్సరాల వ్యవధిలో బి ఆర్ ఎస్ రైతుబంధు తీసుకోలేరా మిషన్ భగీరథ నీళు తాగలేరా కళ్యాణ లక్ష్మి చెక్కు తీసుకోలేరా రుణమాఫీ పొందలేరా ఇలా చెప్పుకుంటూ పోతే అనేక సంక్షేమ పథకాలు అందరూ తీసుకున్నారు కదా అని తెలిపారు ఇప్పటికైనా ఒకరిపై ఒకరు విమర్శలు ఒకరిపై ఒకరు అనుచిత వ్యాఖ్యలు మాట్లాడడం సరికాదని తెలిపారు రన్నింగ్ ప్రభుత్వంలో ఉన్నారు కాబట్టి మేము ప్రజా సమస్యల గురించి ప్రజల పక్షాన ప్రతిపక్షంలో ఉన్నాము కాబట్టి మేము ప్రజల గురించి అడిగే వాటికి మీరు సమాధానం ఇవ్వాలని తెలిపారు మేము మాట్లాడాలి అంటే చాలా సమస్యలు ఉన్నాయి వినండి ఆరు గ్యారంటీలో ప్రజలకు ఇచ్చిన హామీలు నిజంగా నెరవేరుతున్నాయా బస్సు ప్రయాణము ఉచిత కరెంటు తప్పఅన్ని విషయాల్లో ప్రజలు అసంతృప్తిగా ఉన్నారని తెలిపారు గ్యాస్ సిలిండర్ ఏమైంది ఎలక్ట్రానిక్ స్కూటర్ ఏమైంది 2500 ఏమైంది 12000 దళితబంధు ఏమైంది ఇలా చెప్పుకుంటూ పోతే అనేక సమస్యలు ఉన్నాయి కాబట్టి ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు కృషి చేయాలని తెలిపారు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ గురించి మాట్లాడడం సరికాదని ఆయన గురించి మాట్లాడే హక్కు అధికారం మీకు లేదని తెలిపారు ఎందుకంటే ఆయన మాట ఇచ్చి తప్పని మనిషి ప్రజల కోసం పనిచేసే నాయకుడు మన మండల్ లో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు ఇచ్చిన గొప్ప వ్యక్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకుఆనంద్ అని తెలిపారు ఇలా కేసీఆర్ ప్రభుత్వంగురించి మాట్లాడుకుంటూ పోతే రెండు రోజుల సమయం కూడా సరిపోదని తెలిపారు ఒకరి పైన ఒకరు విమర్శలు ఎత్తిపోటు మాటలు మానుకొని ప్రజల క్షేమం కోసం ప్రజల అభివృద్ధి కోసం సమయాన్ని హెచ్చించాలని తెలిపారు ఒకటి మాత్రం నిజం స్థానిక ఎన్నికల్లో బి ఆర్ఎస్దే గెలుపు పక్క రాబోయే ఎన్నికల్లో మళ్లీ వికారాబాద్ గడ్డపై గులాబీ జెండా డాక్టర్ మెతుకు ఆనంద్ ఎమ్మెల్యే పక్క అని బల్లగుద్ది తెలిపారు ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి శ్రీకాంత్ రెడ్డి వైస్ ప్రెసిడెంట్ డి అశోక్ మోహన్ రెడ్డివిలేజ్ ప్రెసిడెంట్ గఫర్ రచయ్య సోహెల్ షరీఫ్ యాదయ్య గోపాల్ రెడ్డి అంజయ్య గౌడ్ మల్లేష్,నాయక్ చంటి సంతు వికాస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# అవసరాల మేరకు అభివృద్ధి పనులు

సికింద్రాబాద్ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అందుకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. శుక్రవారం మోండా డివిజన్ లో పర్యటించి కోటి 34 లక్షల రూపాయల వ్యయంతో మూడు చోట్ల చేపట్టనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. ముందుగా బండిమెట్ లో 39.60 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు, జైన్ టెంపుల్ సమీపంలో 49.50 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు, రాజేశ్వరి థియేటర్ వెనుక 45 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ శంఖుస్థాపన చేశారు. ముందుగా స్థానికంగా ఉన్న పలువురు వ్యాపారులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే కు శాలువాలు కప్పి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు పలువురు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగా విద్యుత్ స్తంభాలపై కుప్పలుగా ఉన్న కేబుల్ వైర్లు, క్రిందకు వేలాడుతున్న వైర్లతో ప్రమాదం పొంచి ఉన్నదని ఎమ్మెల్యే కు విన్నవించారు. స్పందించిన ఆయన వెంటనే కేబుల్స్ తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను గతంలో ఈ ప్రాంతంలో పర్యటించి స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవడం జరిగిందని తెలిపారు. ప్రధానంగా మోండా డివిజన్ లోని బండి మెట్ ప్రాంతంలో డ్రైనేజీ, రోడ్లు దెబ్బతిని ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నట్లు గుర్తించడం జరిగిందని చెప్పారు. వారి సమస్యలను పరిష్కరించాలనే లక్ష్యంతో డ్రైనేజీ, స్ట్రామ్ వాటర్ లైన్ లను నిర్మించడం జరిగిందని, నేడు నూతన రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలో కోట్ల రూపాయల వ్యయంతో రోడ్ల నిర్మాణం, అభివృద్ధి, డ్రైనేజీ సమస్యల ను పరిష్కరించిన విషయాన్ని గుర్తు చేశారు. ఎన్నో సంవత్సరాల నుండి పరిష్కారానికి నోచుకోని అనేక దీర్ఘకాలిక సమస్యలను బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో పరిష్కారం చూపినట్లు వివరించారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. ఈ సిసి రోడ్ల నిర్మాణం పూర్తయితే 30 సంవత్సరాల వరకు లైఫ్ ఉంటాయని అన్నారు.

# అందోల్ నియోజకవర్గంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార ప్రధానోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి (సెప్టెంబర్ 12 ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:** రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, దామోదర్ రాజనర్సింహ, అందోల్ నియోజకవర్గం లో నిర్వహించిన, ఉపాధ్యాయ దినోత్సవం లో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు,




ఈ సందర్భంగా నియోజకవర్గంలోని, ఉత్తమ ఉపాధ్యాయులను, మంత్రి ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా ఉపాధ్యాయుల సేవలను మంత్రి కొనియాడారు, ప్రభుత్వం విద్య వైద్య రంగాల అభివృద్ధికి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు, అందోల్ నియోజకవర్గన్ని, విద్య వైజ్ఞాన కేంద్రాలుగా, అభివృద్ధి చేస్తున్నామన్నారు, నియోజకవర్గంలో బాలికల విద్యాభివృద్ధికి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు, ఇప్పటికే మహిళా పాలిటెక్నిక్ కాలేజీలు, నర్సింగ్ కాలేజీలు (కేజీబీవి )లు, మోడల్ స్కూల్ లు, గురుకులాలలో మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు, 160, ఎకరాల్లో జేఎన్టీయూను, ఎంతో ప్రతిష్టాత్మకంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు, మెరుగైన విద్యా ప్రమాణాలతో, వైద్యాన్ని ప్రజలకు అందిస్తున్నామన్నారు, ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే గురుతర బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని, మంత్రి దామోదర్, రాజనర్సింహ అన్నారు, ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు అందుకున్న అధ్యాపకులకు, ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు, విద్యానిలయాలను, పట్టు వదలకుండా, అభివృద్ధి చేసిన మంత్రి దామోదర రాజనర్సింహ కృషికి, సంతోషం వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయులు, ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సంబంధిత అధికారులు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

# వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ప్రణవ్

**– పలు కాలనీలను సందర్శించిన పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ.**

**– వరదలపై జిల్లా అధికారులు, హుజూరాబాద్,జమ్మికుంట కమిషనర్లతో మాట్లాడిన ప్రణవ్.**





గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి హుజూరాబాద్ పట్టణంలోని పలు కాలనీల్లో వరద చుట్టుముట్టిందని,దానికి తగ్గట్టుగా శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తామని,త్వరలోనే హుజూరాబాద్ నాలాలపై బ్లూ ప్రింట్ తయారు చేసి పరిష్కారానికి కృషి చేస్తామని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు.శుక్రవారం ఉదయం నుండే గాంధీ నగర్,బుడగ జంగాల కాలనీ, మామిండ్ల వాడ,గ్యాస్ గోదాం ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్, అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులతో ఆయన పర్యటించారు.ప్రాంతాల్లో పర్యటిస్తున్న క్రమంలో పలువురు వార్డుల్లో నెలకొన్న సమస్యలను దృష్టికి తీసుకురాగా,వాటిని అధికారులతో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తానని, వరద సమస్యపై శాశ్వత పరిష్కారానికి ప్రణాళికలను సిద్ధం చేసేలా కలెక్టర్ తో మాట్లాడామని అన్నారు.గురువారం రాత్రి నుండే అధికారులకు సూచనలు చేశామని,ముందస్తు చర్యలో భాగంగా ఓ ఫంక్షన్ హాల్ లో లోతట్టు ప్రాంతాలవారిని తరలించే విధంగా సమాయత్తం చేసేలా అధికారులను,కాంగ్రెస్ పార్టీ నాయకులను కోరామని అన్నారు.ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ కమిషనర్ సమ్మయ్య,అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సేవా పక్షం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి, వేములవాడ రూరల్ బిజెపి అధ్యక్షుడు. పరమేష్.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం),** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డిబోయిన గోపి సూచనలతో వేములవాడ రూరల్ పార్టీ అధ్యక్షులు బూరుగుపల్లి పరమేశ్వర ఆధ్వర్యంలో శుక్రవారం రోజున పార్టీ కార్యాలయంలో మండల కార్యశాల నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన కోనరావుపేట మాజీ జడ్పిటిసి పల్లం అన్నపూర్ణను శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రూరల్ మండలాధ్యక్షుడు బూరుగుపల్లి పరమేష్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17వ తేదీ భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని సిరిసిల్ల జిల్లాలో పార్టీ కార్యాలయంలో నిర్వహించే రక్తదాన శిబిరంలో వేములవాడ రూరల్ మండలం నుండి అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు హాజరై రక్తదానం చేయాలని, అదేవిధంగా సెప్టెంబర్ 18వ తేదీన నిర్వహించే స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో ప్రతి బూతులో కార్యకర్తలు, నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, సెప్టెంబర్ 25వ తేదీన ప్రతి ఒక్కరు గ్రామస్థాయిలో మొక్కలు నాటాలని, అక్టోబర్ రెండవ తేదీన గాంధీ మరియు లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని తెలిపారు. అదేవిధంగా ప్రతి కార్యకర్త దేశ ఉత్పత్తులైన ఖాదీ వస్త్రాలను కొనుగోలు చేయాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బండ మల్లేశం యాదవ్, కార్యక్రమ కో కన్వీనర్ మంద రాజేందర్, మండల అధికార ప్రతినిధి సుంకరి నరేందర్, ప్రధాన కార్యదర్శి తోట శేఖర్, ఉపాధ్యక్షులు లింగంపల్లి కొండయ్య, పల్లికొండ నారాయణ, గుంటి వంశీకృష్ణ, కార్యదర్శులు గుమ్మడి శ్రీనివాస్, సోషల్ మీడియా ఇన్చార్జి చింతకుంట గౌతమ్, బూత్ అధ్యక్షులు ఆది జలంధర్, నల్ల వెంకటరెడ్డి, పంచరపుల మహేష్, చొప్పరి కరుణాకర్, లింగంపల్లి రాజు, కల్లెడ నరేష్, లక్కం తిరుపతి, మారం రాజేందర్, చొప్పరి కరుణాకర్, మహేష్, ముష్కం సంజీవ్, సింగర్ వేణి హరీష్, సీనియర్ నాయకులు నేరెళ్ల మహేష్, ఆవునూరు తిరుపతి, చందనగిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తాటికొండ భరత్ గౌడ్ జన్మదిన వేడుకలు

## పలుగు పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు.



**కూకట్పల్లి (ప్రజాబలం) సెప్టెంబర్ 12:** పలుగు పోచమ్మ ఆలయం వద్ద శుక్రవారం ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా యువనాయకుడు తాటికొండ భరత్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమం జరుగగా, ఆలయ ప్రాంగణం సందడి వాతావరణాన్ని సంతరించుకుంది. అమ్మవారి సన్నిధిలో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించిన అనంతరం, తాటికొండ భరత్ గౌడ్‌ను పలువురు నాయకులు, అభిమానులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాటికొండ కర్ణాకర్ గౌడ్, పలుకుట రాజశేఖర్ రెడ్డి, పలుగుట్ట మధుసూదన్ రెడ్డి, మున్నూరు నరేష్, కావలి గణేష్ యాదవ్, పలుకుట నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భరత్ గౌడ్ ఎల్లప్పుడూ ప్రజలకు అండగా నిలుస్తూ, సహాయసహకారాలు అందిస్తూ ముందుకు సాగుతున్నారు. అమ్మవారి ఆశీస్సులతో ఆయన నిండు నూరేళ్లు ప్రజా సేవలో కొనసాగాలని మనసారా కోరుకుంటున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లియా ప్రింట్ మరియు గిఫ్ట్ షాప్ ను ప్రారంభించిన కార్పొరేటర్ షేక్. మక్బూల్



**ఖమ్మం ప్రతినిధి సెప్టెంబర్ 12 (ప్రజాబలం)** కార్పొరేషన్ పరిధిలో గల 23వ డివిజన్ లో మజిద్ సెంటర్ నందు ప్రింట్ మరియు గిఫ్ట్ షాప్ ను ప్రారంభించిన ప్రారంభించిన బిఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లో లిడర్,23వ డివిజన్ ఈ కార్యక్రమం లో నగర బిఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి షేక్ షకినా, మైనార్టీ నాయుకులు, 23వ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ నాయుకులు ఇలియాజ్, సలీం, లాలా, జమాల్, కరీముల్లా, అజ్జు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా ప్రతినిధులకు రెండు పెన్షన్లు

**తెలంగాణలో పదవి విరమణ పొందిన ఉద్యోగులకు అటు పెన్షన్లు ఇటు జిపిఎఫ్ నిలిపివేత బాధాకరం.**

**ఈ మనోవేదనతో రాష్ట్రవ్యాప్తంగా 15 మంది ఆత్మహత్య**

**ఇదెక్కడి పాలనా దేశంలో ఎక్కడా లేదు**

**తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య**



**ఖమ్మం ప్రతినిధి సెప్టెంబర్ 12 (ప్రజాబలం)** ఖమ్మం నగరంలో శుక్రవారం తెలంగాణ ఉద్యమకారుల ముఖ్య నాయకుల సమావేశం జరిగింది . ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య పాల్గొని మాట్లాడుతూ.తమజీవితంలో విలువైన సమయాన్ని ఉద్యోగరీత్యా ప్రభుత్వానికి ప్రజలకు సేవచేసేందుకు వినియోగించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పదవీ విరమణ చేసిన ఉద్యోగులు నేడు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవటంతో పాటు ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్న ప్రస్తుత ప్రభుత్వం ఏమాత్రం చలించడం లేదని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య ఆవేదన వ్యక్తం చేస్తూ... ఈ ఆత్మహత్యలు ప్రభుత్వ హత్యలుగా అభివర్ణించారు . తమ జీవిత చరమాంకంలో భవిష్యత్తు అవసరాల దృష్ట్యా తమ వేతనల నుండి దాచుకున్న జిపిఎఫ్ సొమ్మును కానీ , పెన్షన్ సొమ్మును గానీ గత మూడు సంవత్సరాలుగా తెలంగాణ పాలకులు ఇవ్వడం లేదని బత్తుల సోమయ్య మండిపడ్డారు . రకరకాల అవసరాల నిమిత్తం ఉద్యోగ ప్రస్థానంలో తీసుకున్న వివిధ రుణాలకు సంబంధించిన డబ్బులు ప్రస్తుతం ఈఎంఐ రూపంలో చెల్లింపులు జరుగుతున్నాయి . ఈ విధమైన పరిస్థితుల నేపథ్యంలో అటు జిపిఎఫ్ ఇటు పెన్షన్లు రాక పదవీ విరమణ చెందిన ఉద్యోగులు ఇంటి నిర్మాణాల కోసం తీసుకున్న బ్యాంకు రుణాలు, వ్యక్తిగత లోన్లు , పిల్లల చదువుల కోసం తీసుకున్న రుణాలు , పిల్లల పెళ్లిళ్ల కోసం చేసిన అప్పులు చెల్లించలేక, వారి ఒత్తిళ్లు భరించలేక కొంత మంది ఇల్లు ఖాళీ చేసి వెళ్ళిపోతున్నారు . మరి కొంతమంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని బత్తుల సోమయ్య ఆవేదన వ్యక్తం చేశారు . వృద్ధాప్యంలో ఉన్నవారికి ఎన్నో రకాల జబ్బులు వస్తున్నాయి . వాటి నుండి విముక్తి పొందడానికి మందులకైనా ఆపరేషన్ లకైన జిపిఎఫ్ డబ్బులో నుండి చెల్లిస్తేనే కదా వారు విముక్తి పొందేది . జీవితకాలం శ్రమపడి కూడా పెట్టుకున్న సొమ్మును ఆపదకు, అవసరానికి ఇవ్వరు రావలసిన సొమ్ము నాకు నా పిల్లలకు ఉపయోగపడలేదని, మనోవేదనతో చనిపోయిన తర్వాత ఎవరికి ఇస్తారు.., సీఎం గారు ఆత్మ పరిశీలన చేసుకోండని అన్నారు . ప్రపంచ చరిత్రలో తెలంగాణ అమరవీరుల ఆత్మబలి దానాలు , ఉద్యమకారుల త్యాగాలు మరువలేనివి . రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు గడుస్తున్న ఉద్యమకారులను , అమరవీరుల కుటుంబాలను నిర్లక్ష్యం చేస్తూ..., కనీస సౌకర్యాలు కూడా కల్పించకుండా అసలు వారి త్యాగాలను గుర్తించక పోవడాన్ని భరించలేక అమరవీరుల ఆత్మలు కూడా ఘోషిస్తున్నాయి . పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలన ఉద్యమకారుల ఆశలను వమ్ము చేసింది . కాంగ్రెస్ పార్టీ అమరవీరుల కుటుంబాలను , ఉద్యమకారులను ఆదుకుంటామని హామీలు గుప్పించింది.., దీన్ని నమ్మిన ఉద్యమకారులు మూకుమ్మడిగా ఓట్లు వేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేలాగా కృషి చేశారు . కానీ రెండేళ్లు గడుస్తున్నప్పటికీ ఉద్యమకారుల ఊసే ఎత్తకుండా.., వారి సామ్రాజ్యాలను విస్తృత పరుచుకుంటున్నారు . దీనిలో భాగంగానే వారి ఆర్థిక స్వలాభాల కోసం ఫ్యూచర్ సిటీ పేరుతో , మూసి సుందరి కరణ పేరుతో, రీజనల్ రింగ్ రోడ్డు పేరుతో అందాల పోటీల పేరుతో లక్షల కోట్ల రూపాయల అప్పులు తెచ్చి.., ప్రజాధనాన్ని ఆగం చేస్తున్నారని ఆరోపించారు . ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పు పట్టించుకుని , భగభగ మండుతున్న మంటలో మాడి రాష్ట్రాన్ని సాధించిన వారికి కానీ, 30 – 40 సంవత్సరాలపాటు ప్రభుత్వానికి , సమాజానికి సేవలు అందించి , పదవీ విరమణ చేసిన పెన్షన్దారులకు వారు దాచుకున్న సొమ్మును , పెన్షన్ను ఇవ్వడానికి రాష్ట్ర బడ్జెట్లో నుండి కొంతైనా కేటాయించలేరా అని ప్రశ్నించారు పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు ఇటు తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం జరిగేంతవరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తూనే ఉంటామని సోమయ్య తెలిపారు ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు పాలకుర్తి కృష్ణ అంబాల రామారావు తునికి పాటి చారి కుక్క సత్యం జంపాని అంజయ్య, బోలికొండ పాపయ్య చాగంటి ప్రసాద్ అంగిడి బిక్షం షేక్ ఫక్రుద్దీన్ కాలింగ్ గురవయ్య భువనగిరి నరసింహారావు కుర్రి ముత్తయ్య ఉల్లోజు వెంకన్న రాయగూడెం వెంకటేశ్వర్లు నేలపట్ల వీరబాబు టి గోవిందు రామ్మూర్తి మంగీలాల్ జయమ్మ రాజేష్ నాయక్ వడ్డే బోయిన వెంకటేశ్వర్లు కొత్త వెంకటరెడ్డి ఉల్లంగి పద్మ శ్రీలక్ష్మి బత్తుల సుమతి తదితరులు పాల్గొన్నారు

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన 130 మందికి జరిమానా.

## వేములవాడ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్.




**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో గత 14 రోజులుగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టగా 130 మంది మందుబాబులు పట్టు పడ్డారు. వారిని శుక్రవారం కోర్టులో ప్రవేశపెట్టగా మెజిస్ట్రేట్ ప్రవీణ్ కఠినంగా జరిమానాలు విధించారు. 70 మంది ద్విచక్ర వాహనదారులకు ఒక్కొక్కరికి 2,000/- జరిమానా. 30 మందికి 5,000/- జరిమానా. 30 మంది ద్విచక్ర, ఫోర్ వీలర్ డ్రైవర్లకు 10,000/- జరిమానా, మొత్తం 130 మందికి భారీగా జరిమానాలు విధించబడ్డాయి.

ఈ సందర్భంగా వేములవాడ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనం నడిపితే జైలు శిక్ష, జరిమానా తప్పదని హెచ్చరించారు. వాహనదారులపై చట్టపరమైన చర్యలు తప్పవని, భవిష్యత్తులో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కూడా ప్రభావితం అవుతాయి అని తెలిపారు.

ప్రతిరోజు పట్టణ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు కొనసాగుతాయని అన్నారు. అదే సమయంలో పట్టుబడిన వారికి ట్రాఫిక్ ఎస్ రాజు ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ ఇచ్చి, ఇకపై మద్యం సేవించి వాహనాలు నడపవమని వారితో ప్రతిజ్ఞ చేయించారు.

# నేడే పంచలింగాల్,లో గ్రామ సభ

## మర్పల్లి ఏపీవో అంజిరెడ్డి



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 12( ప్రజాబలం ) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి / మండలం పరిధిలోని పంచలింగాల్ గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయఉపాధి హామీ పథకం పై గ్రామసభ ఉంటుంది అని ఏపీవో అంజిరెడ్డి తెలిపారు గ్రామసభను దృష్టిలో పెట్టుకొని మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో పని చేసిన ప్రతి ఒక్కరూ ఉదయం 10 గంటలకు గ్రామపంచాయతీ వద్దకు రావాలని గ్రామంలో దండోరా వేయిస్తున్నాము అని ఫీల్డ్ అసిస్టెంట్ బి శేఖర్ తెలిపారు మన గ్రామానికి ఆడిట్ వారు కూడా వచ్చారు మనకు ఏమైనా సమస్యలు ఉంటే మనము చర్చించుకునే అవకాశం ఉంటుంది కాబట్టి సమావేశానికి సకాలంలో హాజరై సమావేశం విజయవంతం చేయాలని ఫీల్డ్

# ధనిక రాష్ట్రం తెలంగాణను, గత పాలకులు అప్పుల కుప్పగా మార్చారు.

**ప్రజల ఆలోచనకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుంది.**
**వేములవాడ పట్టణం బొజ్జపల్లిలో బతుకమ్మ తెప్ప నిర్మాణానికి భూమి పూజ చేసిన ప్రభుత్వ విప్ ఆది.**



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** ప్రజల ఆలోచనకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం రోజున వేములవాడ పట్టణంలోని ఐదవ వార్డు మహాలక్ష్మి వీధి, నాంపల్లి, బొజ్జపల్లిలో పలు కుల సంఘ, మహిళా సంఘ భవనాల నిర్మాణానికి స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ నుండి మంజూరు కాబడిన ప్రొసీడింగ్ కాపీలను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అందజేశారు. బొజ్జపల్లిలో మహిళా సంఘ భవనం, బతుకమ్మ తెప్ప ముదిరాజు సంఘం ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతు ముందుకు పోతున్నాం అన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలను అభివృద్ధిలో భాగస్వామ్యం చేస్తూ ముందుకు పోతున్నామన్నారు.

ధనిక రాష్ట్రం తెలంగాణను గత పాలకులు అప్పుల కుప్పగా మార్చి ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేశారని ప్రభుత్వ విప్ ధ్వజమెత్తారు. ఆర్థికంగా రాష్ట్రం ఇబ్బందులు పడుతున్నప్పటికీ గత పాలకుల హాయంలో ప్రారంభించిన పథకాలను కొనసాగిస్తూనే, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాట మేరకు ఒక్కొక్క హామీ అమలు చేస్తున్నామన్నరు.



ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 48 గంటలదేవదిలో రాజు ఆరోగ్య శ్రీ పరిమితి పది లక్షల రూపాయలకు పెంపు, మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత బస్సు ప్రయాణం పథకాలను ప్రారంభించామని అన్నారు. ఆరోగ్యశ్రీ, వ్యవసాయానికి ఉచిత విద్యుత్, ఫీజు రియంబర్స్మెంట్ వంటి పథకాలను కొనసాగిస్తూ అదనంగా పేదలకు 2 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు.

500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని, 25 లక్షల మంది రైతులకు రెండు లక్షల వరకు పంట రుణమాఫీ, సన్న వడ్ల కు క్వింటాలకు 500 రూపాయల బోనస్, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రెసిడెన్షియల్ పాఠశాలలో 40% డైట్ చార్జీలు, 200% కాస్మోటిక్ చార్జీల పెంపు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ల నిర్మాణం, వంటి అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని అన్నారు.

ప్రాంతీయ సాంస్కృతిక వారసత్వానికి ప్రతిక బతుకమ్మ పండుగ.

ప్రాంతీయ సాంస్కృతిక వారసత్వానికి ప్రత్యేక బతుకమ్మ పండుగని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. బొజ్జపల్లి బతుకమ్మ తెప్ప నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ప్రాంతీయ సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షిస్తూ, మహిళల ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు ఈ తెప్ప నిర్మాణం ముఖ్యమైన భాగంగా మారనుందని పేర్కొన్నారు.

స్థానిక ప్రజల, మహిళల అవశ్యకతలను దృష్టిలో ఉంచుకొని బతుకమ్మ తెప్ప నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి, బొజ్జపల్లి గ్రామస్తులతోపాటు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కోనరావుపేట మండలంలో బి ఆర్ ఎస్ కు గట్టి దెబ్బ.

**బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు, మాజీ జడ్పిటిసి, ఫ్యాక్స్ చైర్మన్, బండ నరసయ్య యాదవ్ రాజీనామా.**
**ప్రభుత్వ విప్ ఆది సమక్షంలో కాంగ్రెస్ లో చేరిక.**



**కోనరావుపేట, ( ప్రజాబలం),** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని కోనరావుపేట మండల ప్రాథమిక వ్యవసాయ కమిటీ చైర్మన్, మాజీ కోనరావుపేట జడ్పిటిసి, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు, బండ నరసయ్య యాదవ్ కొనరావుపేట మండలం వట్టిమల్ల మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ దర్శనాల శంకరయ్య, తదితరులు బి ఆర్ ఎస్ పార్టీకి రాజీనామా చేసి, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి ప్రభుత్వ విప్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

ఈ సందర్భంగా ఫ్యాక్స్ చైర్మన్ బండ నరసయ్య యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ బిడ్డ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నాయకత్వంలో రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అనునిత్యం ప్రజల మధ్యలో ఉంటూ, వేములవాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళుతున్నాడని, ఆయన నాయకత్వంలో పనిచేస్తూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయ దంకా మోగించడంలో ముందుంటామని ఆయన పేర్కొన్నారు.

# హుజురాబాద్ డివిజన్లో 327 యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి సెప్టెంబర్ 12**హుజురాబాద్ డివిజన్ అధ్యక్షులుగా విజ్జిగిరి.అంజయ్య, డివిజన్ కార్యదర్శిగా శ్రీపతి.సుధాకర్,సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా వట్టిమల్ల.నవీన్, ట్రెజరర్ గా మచ్చగిరి.సుదర్శన్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా పంజాల. శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ గా కాట్ పెల్లి.విజయ, స్వరూప లను కంపెనీ సెక్రటరీ కొండూరు శ్రీనివాస్. ఉమ్మడి రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షులు తులసి సర్కిల్ అధ్యక్ష కార్యదర్శులు పిట్టల. యుగేందర్,కనుకుంట్ల.శ్రీనివాస్ వారి ఆధ్వర్యంలో డివిజన్ ఎన్నికలు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి.

**అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన సేవలు అందించాలి.**
**కలెక్టర్ సందీప్ కుమార్ ఝ.**
**తంగళ్ళపల్లి పి. హెచ్. సి.ఆకస్మిక తనిఖీ.**



**తంగళ్ళపల్లి, ( ప్రజాబలం ),** సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఆదేశించారు. తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ శుక్రవారం రోజున ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ముందుగా ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది హాజరు వివరాలు రిజిస్టర్, అన్ని వార్డులు, మందుల గదిలో పరిశీలించారు. ప్రతిరోజు ఆసుపత్రికి వైద్యం కోసం ఎందరు వస్తున్నారో ఆరా తీశారు. అనంతరం ఆసుపత్రికి వచ్చిన రోగులతో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు పొంచి ఉన్న నేపథ్యంలో ప్రజలకు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు అందుబాటులో ఉండాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో అందించే సేవలపై అవగాహన కల్పించాలని, ప్రసవాలు ఎక్కువగా జరిగేలా చూడాలని ఆదేశించారు.



**పట్టాదార్ పాస్ పుస్తకం, ఆధార్ కార్డు తప్పనిసరి, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ.**
**కోనరావుపేట మండలంలో యూరియా పంపిణీ కేంద్రాల పరిశీలన.**



**కోనరావుపేట, ( ప్రజాబలం ),** యూరియా కోసం వచ్చే రైతులు తమ వెంట తప్పనిసరిగా పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు తీసుకురావాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సూచించారు. కోనరావుపేట మండలంలోని నిజామాబాద్, సుద్దాల గ్రామాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు వేదికల్లో శు క్రవారం రైతులకు యూరియా పంపిణీ చేస్తుండగా కలెక్టర్ పరిశీలించారు.

మండలానికి మొత్తం ఎన్ని బస్తాల యూరియా వచ్చిందని జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం అడిగి తెలుసుకోగా, మొత్తం 1500 బస్తాలు వచ్చిందని కలెక్టర్ దృష్టికి డిఏఓ తీసుకువెళ్లారు.

అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అధికారుల సూచన మేరకు ఎరువులు వినియోగించాలని సూచించారు. అవసరం ఉన్న మేరకే తీసుకువెళ్లాలని రైతులకు తెలిపా రు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వేములవాడ పట్టణంలో పాన్ షాప్, కిరాణా షాపులలో పోలీసుల నార్కోటిక్ జాగిలాలతో ఆకస్మిక తనిఖీ.

**గంజాయి, ఇతర మత్తు పదార్థాలు కలిగి ఉన్న, ఇతరులకు విక్రయించిన కఠిన చర్యలు తప్పవు, టాస్క్ ఫోర్స్ ఎస్సై శ్రీకాంత్.**



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** జిల్లాలో మత్తు పదార్థాల నిర్మూలనే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని, ప్రభుత్వం నిషేధించిన గంజాయి, మరే ఇతర మత్తు పదార్థాల గురించి జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే ఆదేశాల మేరకు వేములవాడ పట్టణ పరిధిలో ఉన్న పాన్ షాప్ లలో, కిరాణా షాపులలో మత్తు పదార్థాలను గుర్తించే పోలీస్ నార్కోటిక్ జాగిలాలతో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా ఎస్సై శ్రీకాంత్ మాట్లాడుతూ జిల్లాలో మత్తు పదార్థాల నిర్మూలనే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పనిచేస్తుందని, జిల్లాలో వినూత్న కార్యక్రమాల ద్వారా ప్రజలకు మత్తు పదార్థాల వల్ల కలువు అనర్థాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అందువలన పట్టణ పరిధిలో ఉన్న పాన్ షాప్ లలో గంజాయి పదార్థాలను గుర్తించే జాగిలాలతో శుక్రవారం రోజున ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో గంజాయి, మరి ఇతర మత్తు పదార్థాలు కలిగి ఉన్న, ఇతరులకు విక్రయించిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎవరైనా వ్యక్తుల వద్ద, పాన్ షాప్ లలో, కిరాణా షాపుల్లో, మరే ఇతర షాపుల్లోనైనా ప్రభుత్వం నిషేధించిన గంజాయి, మత్తు పదార్థాలు కలిగి ఉన్నా లేక విక్రయిస్తున్నట్లు సమాచారం ఉంటే ప్రజలు వెంటనే డయల్ 100 లేదా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్లో సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# ఉరి వేసుకొని లారీ డ్రైవర్ మృతి



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గ రిపోర్టర్ సెప్టెంబర్ 12 :** మంచిర్యాలలోని లక్షెట్టిపేట మండలం ఎల్లారం గ్రామానికి చెందిన రెఖేంధర్ రవి అనే 45 సంవత్సరాల లారీ డ్రైవర్ ఈనెల 9వ 5 తారీకున ఇంట్లో ఉరి వేసుకొని చికిత్స పొందుతూ మృతి నిన్న రాత్రి వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో మృతి చెందాడు.మృతుడు గత ఆరు సంవత్సరాల క్రితం ఒక లారీ ఫైనాన్స్ లో కొన్నాడు.ఇతనితో పాటి మృతుని బంధువు అయిన వావిలాల జీవన్ అనే అతను కూడా ఒక లారీ కొనడం జరిగింది.మృతుడు తన లారీ ఫైనాన్స్ మొత్తం కట్టి ఇటీవల డబ్బులు అవసరం ఉండి వేరే వాళ్లకు అమ్ముకున్నాడు.జీవన్ కొడుకు వావిలాల రాజు తను తీసుకున్న ఫైనాన్స్ సరిగా కట్టడం లేదు. అందుకు ఫైనాన్స్ వాళ్ళు మృతుడు రవికి తన లారీ క్లియరెన్స్ ఇవ్వమంటే రాజు బండికి జమానాథ్ ఉన్నవాని అట్టి డబ్బులు కట్టిస్తే క్లాయరెన్స్ ఇస్తామని ఫైనాన్స్ వాళ్ళు చెప్పడంతో మృతుడు రవి రాజును డబ్బులు కట్టాలని ఇంటికి వెళ్లి అడిగితే రాజు కోపంతో మృతుని డబ్బులు కట్టను ఎం చేసుకుంటావో చేసుకో చస్తే చావు అని చెప్పడంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుని కొడుకు రెఖేంధర్ రాజశేఖర్ పిర్యాదు మేరకు లక్షెట్టిపేట ఎస్సై గోపతి సురేష్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయడం జరుగుతుందని తెలిపారు.

## ఉపాధ్యాయ వృత్తి ఉద్యోగం కాదు,అది ఒక సేవా ధర్మం

## ప్రిన్సిపల్ అప్పని లక్ష్మణ్




**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గ రిపోర్టర్ సెప్టెంబర్ 12 :** విద్యార్థుల్లో ఆత్మ విశ్వాసాన్ని నింపి,కష్టాలను ఎదుర్కొనే శక్తిని ఇచ్చి విద్యార్థి విజయాన్ని చూసి ఆనందపడే వృత్తి ఏదైనా ఉంటే,అది ఉపాధ్యాయ వృత్తి మాత్రమే అని వాగేశ్వర విద్యాసంస్థల ప్రిన్సిపల్ అప్పని లక్ష్మణ్ పేర్కొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని వాగేశ్వర విద్యాసంస్థల యాజమాన్యం అధ్వర్యంలో స్థానిక ఎస్ ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్ లో ఫ్రెషర్స్ మరియు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.శుక్రవారం ఈ సందర్భంగా పిన్సిపల్ అప్పని లక్ష్మణ్ మాట్లాడుతూ... విద్యార్థినిని జ్ఞాన వంతుడిగా,బాధ్యతగల పౌరుడిగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయుడే.ఈ విధంగా ఆయన భవిష్యత్ తరాన్ని నిర్మించే శిల్పి.అందుకే ఉపాధ్యాయ వృత్తి ఒక ఉద్యోగం కాదు,అది ఒక సేవా ధర్మం అని అన్నారు.విలువలతో కూడిన భవిష్యత్తును నిర్మించుకోవాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు గాదాసు సాగర్,గడిగొప్పుల శ్రీనివాస్,గుజ్జేటి నరేష్, చిలుకూరి వంశీధర్,చందా వెంకటరమణ,పుప్పిరెడ్డి శ్రీధర్ రెడ్డి,వెన్నంపెల్లి మహేందర్, అధ్యాపకులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## ఈ నెల 15న మంచిర్యాల రైల్వే స్టేషన్ లో వందే భారత్ రైలు ప్రారంభం మంచిర్యాల చీఫ్ కమర్షియల్ ఇన్స్పెక్టర్ ఎన్.దేవేందర్

**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 12 :** కేంద్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఈ నెల15వ తేదీన మంచిర్యాల రైల్వే స్టేషన్ లో కేంద్ర హోమ్ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చేతుల మీదుగా వందే భారత్ రైలు ప్రారంభించడం జరుగుతుందని దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజన్ మంచిర్యాల చీఫ్ కమర్షియల్ ఇన్స్పెక్టర్ ఎన్.దేవేందర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 15వ తేదీ ఉదయం8.15 గంటలకు మంచిర్యాల రైల్వే స్టేషన్ లో వందే భారత్ 20101 నాగ్ పూర్ సికింద్రాబాద్ రైలును జెండా ఊపి ప్రారంభించడం జరుగుతుందని,అధికారులు,ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## రుద్రంగిలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన విద్యార్థులు.



**రుద్రంగి, ( ప్రజాబలం ),** రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధి కొరకై 36 లక్షల 90 వేల రూపాయల నిధులు, అలాగే కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల అభివృద్ధి కొరకై 8 లక్షల నిధులు మంజూరు చేసిన సందర్భంగా రుద్రంగి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు, కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థులు కృతజ్ఞతతో వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ రుద్రంగి మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మించి వైద్య రంగాన్ని, అలాగే కళాశాల, మరియు పాఠశాలల అభివృద్ధికి నిధులు మంజూరు చేపించి, విద్యారంగాన్ని ముందుకు తీసుకు వెళ్తున్న ఘనత ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కే తగ్గిందని అన్నారు. విద్య, వైద్య రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని



పేర్కొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే రుద్రంగి మరింత అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందని విద్యార్థులు పేర్కొన్నారు.

## తెలంగాణ డయాగ్నస్టిక్స్ ద్వారా 72 రకాల పరీక్షలు ఉచితంగా అందిస్తున్నందున సద్వినియోగం చేసుకోవాలి




**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 12 :** మంచిర్యాల జిల్లాలోని లక్షెటిపేట సామాజిక ఆరోగ్య కేంద్రంను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ అనిత ఆకస్మికంగా సందర్శించి తగు సూచనలు ఇవ్వడం జరిగినది.ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ సంచాలకులు సామాజిక ఆరోగ్య కేంద్రం వారితో సమీక్ష చేయడం జరిగింది. శుక్రవారం ఈ సందర్భంగా మాట్లాడుతూ సామాజిక ఆరోగ్య కేంద్రమునకు వచ్చే రోగులకు అన్ని రకాల వైద్యము అంది విధంగా చర్యలు తీసుకోవాలని పోర్టల్ లో నమోదు చేయాలని ఓపికి వచ్చే అందరి వివరములను నమోదు చేసి పరీక్షలు చేయాలని కోరినారు అదే విధంగా చేస్తున్న వివరములను పరిశీలించినాను పెద్దంపేట గ్రామానికి చెందిన బొడ్డు ద్ అయిదు సంవత్సరం లో జిల్లా ఆసుపత్రిలో మరణించినాడు దాని గురించి సామాజిక ఆరోగ్య కేంద్రంలో అందించిన వైద్య సేవలు గురించి ఆరాధించినారు అదేవిధంగా17వ తేదీ నుండి ప్రారంభమయ్యే కేంద్ర ప్రభుత్వ కార్యక్రమం స్వస్థనారీలో అందించే సేవల పైన ప్రత్యేక వైద్య నిపుణులు ద్వారా అందించేసేవాళ్లపైన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కోరినారు జ్వరాలు ఇతర సమస్యలతో వచ్చే వారికి అన్ని పరీక్షలు చేసి నమోదు చేసుకోవాలని సరియైన వైద్యం అందించాలని ప్రజలతో సత్సంబాలు పెంచుకోవాలని కోరినాడు ఈ కేంద్రం ద్వారా అందిస్తున్న వైద్య సేవలో భాగంగా ల్యాబ్ ను ఓపి రిజిస్టర్ లను ఆన్లైన్ కోటలను మరియు ఇతర వైద్య సేవలు అందించే కార్యక్రమాలు అన్నిటిని పర్యవేక్షించినారు సంతృప్తి వ్యక్తం చేసినారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ పద్మ డిపిహెచ్ఎన్ ఆర్ఎస్ పెట్టిన మరియు హెడ్ నర్సులు వైద్యులు వైద్య సిబ్బంది బుక్క వెంకటేశ్వర్ జిల్లా అధికారి పాల్గొన్నారు సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలు ముందుకు రావడం ఎంతో సంతోషకరమైన విషయం అని దీనికి వైద్యులు వైద్య సిబ్బంది కృషి ముఖ్య కారణమని తెలియజేశారు తెలంగాణ డయాగ్నస్టిక్స్ ద్వారా 72 రకాల పరీక్షలు ఉచితంగా అందిస్తున్నందున సద్వినియోగం చేసుకోవాలని కోరినాడు రోగులతో మాట్లాడుతూ అవగాహనతో మనము వ్యాధులను దూరం చేయవచ్చని తెలియజేసినారు.

# మంత్రి ఆదేశాల మేరకు వ్యవసాయానికి సింగూరు నీరు విడుదల

### హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు

### మంత్రికి ప్రత్యేక అభినందనలు తెలిపిన పలు గ్రామాల రైతులు





**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 12 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:** పుల్కల్ మండల పరిధిలోని సింగూర్ ప్రాజెక్టు ఎడమ కాలువ ద్వారా, వ్యవసాయానికి, సుమారు 40,ఎకరాలకు సరిపడే నీటిని, జూలై చివరి మాసంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, చేతులమీదుగా, అనునిత్యం 60 క్యూసెక్కుల నీటిని వ్యవసాయానికి వదిలారు, కాలువ ద్వారా నీరు రావడంతో కాలువకు ఇరువైపులా ఉన్న రైతులు అష్ట కష్టాలు పడి ఆగస్టు 20, వరకు వరినట్లు వేశారు, నాట్లు వేసిన నెల రోజులు గడిచిన తర్వాత, వరుణుడు ఒక్కసారిగా కరుణించి భారీ వర్షాలు కురవడంతో ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు వచ్చి చేరడమే కాకుండా, సింగూరు ప్రాజెక్టు ఎడమ కాలువకు పలుచోట్ల గండ్లు పడడంతో, ప్రాజెక్టు అధికారులు అప్రమత్తమై ఎడమ కాలు ద్వారా విడిచిన నీటిని నిలిపివేశారు, తరువాత వర్షాలు తగ్గుముఖం పట్టడంతో, కాలువపై ఆధారపడి వరి నాట్లు వేసిన రైతులు, తీవ్ర నిరాశకు గురయ్యారు, ఇటు కాలువ ద్వారా నీరు రాక అటు వర్షాలు పడక, వేసిన పంటలు ఎండిపోయే దశకు రావడంతో, రైతులు నిరాశకు గురయ్యారు, విషయం తెలుసుకున్న అధికార పార్టీ నాయకులు, మంత్రి దృష్టికి ఈ విషయం తీసుకొని వెళ్లడంతో, మంత్రి వెంటనే స్పందించి, సింగూరు ఎడమ కాలువకు పడ్డ గండ్లను వెంటనే పూడ్చి, రైతులకు నీటిని సరఫరా చేయాలని, సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు, దీంతో అధికారులు కాల్వకు పడ్డగండ్లను పూడ్చివేసి, అనంతరం సంబంధిత శాఖ అధికారులు, ఎత్తిపోతల పథకం ద్వారా కాలువకు నీటిని వదిలారు, దీంతో రైతన్నలు తమ పంట పొలాలకు నీళ్లు పారించే పనిలో నిమగ్నమయ్యారు, పంటలు చేతికి వచ్చేదాకా ఇలాగే నీటిని వదలాలని, పలు గ్రామాల రైతులు అంటున్నారు, సకాలంలో పంటలకు నీటిని వదలడంతో పలు గ్రామాల రైతులు హర్షం వ్యక్తం చేయడమే కాకుండా, మంత్రి దామోదర్ రాజనర్సింహకు, ప్రత్యేక అభినందనలు తెలియజేశారు....

# శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణం ప్రారంభోత్సవం



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 12 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:** జోగిపేట పట్టణంలో ముదిరాజ్ సంఘం ఆవరణలో శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణ పనులకు, పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది, సుమారు 60, లక్షల రూపాయల వ్యయంతో, ఈ ఆలయ నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు ముదిరాజ్ సంఘం అధ్యక్షులు, పట్లూరి శివశేఖర్, యూత్ అధ్యక్షులు డాకురి శివశంకర్, ప్రధాన కార్యదర్శి తుపాకుల అనిల్ కుమార్, తెలిపారు, ఈ ఆలయ నిర్మాణం 6, నెలల లోపుల పూర్తి చేయడానికి, అవసరమైన నిధులను దాతల ద్వారా విరాళాలు సేకరించి, గుడి నిర్మాణం పనులను చేపడతామని వారు అన్నారు, ముదిరాజుల కుల దైవమైన పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి, ముదిరాజ్ కులస్తులు, పెద్దలు, ప్రతివారు తమకు తోచిన విధంగా ఆలయ నిర్మాణానికి,తమ వంతు సహాయ సహకారాలు అందించాలని, ఈ సందర్భంగా వారు కోరారు, చేపట్టబోయే ఆలయ నిర్మాణానికి నీటి అవసర నిమిత్తం, సంఘం ఆవరణలో బోరు వేయడం వల్ల పుష్కలమైన నీళ్లు రావడంతో అక్కడ ఉన్నవాళ్లు, ఆనందోత్సవాలు వ్యక్తపరిచారు ఈ కార్యక్రమంలో ఉలవల మానేయ,సత్తయ్య, ఉలువల వెంకటేశం,నర్రానాగేష్, ప్యాలాలశంకర్,అల్లేయాదగిరి, చిన్న,డాకురిరాజేష్, పెద్దన్న సంతోష్, బూతపల్లి సత్యం, గడ్డమీద శ్రీశైలం, ఏర్పులశివయ్య, రమేష్, అల్లేకృష్ణ, చింతకుంట సంతోష్, రాము, పవన్,మదారి నాగరాజ్, అశోక్,రాములు, మేస్త్రి,పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు...

# రాజాసింగ్ కు నాయకత్వ లక్షణాలు లేవు

హైదరాబాద్ మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ , బీఆర్ఎస్ నేత గడ్డం శ్రీనివాస్ యాదవ్ గోషామహల్ నియోజకవర్గం ఎమ్మెల్యే రాజాసింగ్పై తీవ్ర విమర్శలు గుప్పించారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోపై స్పందించిన ఆయన, రాజాసింగ్ రాజకీయాలపై భయాందోళనలో ఉన్నారని, ప్రజల విశ్వాసం కోల్పోయారని వ్యాఖ్యానించారు. బీజేపీ మతతత్వ జెండాతోనే గెలిచారని ఆరోపిస్తూ, ఆయనకు లీడర్షిప్ క్వాలిటీస్ లేవని అన్నారు. రాజీనామా చేసి మళ్లీ పోటీ చేయాలని సవాల్ విసిరిన శ్రీనివాస్, రాజాసింగ్ను "చంబల్ కా డాకు" అని ఎద్దేవా చేశారు.

## మాతృ మరణాల నివారణపై జిల్లా ఆరోగ్యశాఖ సమీక్ష



ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సెప్టెంబర్ 12: జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా.ఉమాగౌరి
జిల్లా మాతృ మరణాల ఉప కమిటీ సమావేశం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది.
ఈ సమావేశంలో 2025-26 ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో నమోదైన మూడు మాతృ మరణాలపై సమగ్రంగా చర్చించడం జరిగింది.
ఈ ఏడాది ఏప్రిల్-మే మాసంలో పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మాతృ మరణాలు చోటు చేసుకోవడం జరిగినది.
ఈ ఘటనలకు సంబంధించిన వైద్య సమాచారం, హెల్త్ వర్కర్ల నివేదికలు, ఆసుపత్రుల్లో అందించిన సేవల వివరాల పై సమీక్షించడం జరిగింది. మాతృ మరణాలకు గల కారణాలను విశ్లేషిస్తూ, సంబంధిత
ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు,సూపెర్వైసర్స్, మహిళా ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలతో సమీక్ష నిర్వహించడం జరిగింది.
మాతృ మరణాలను నివారించడంలో ఏవైనా లోపాలు ఉన్నాయా?
అవి నివారించదగ్గవా?లేవా? అన్న అంశాలపై లోతైన చర్చ సాగింది.
ఈ కార్యక్రమములో భాగంగా,
జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా.ఉమాగౌరి గారు మాట్లాడుతూ, "ప్రతి గర్భిణికి ప్రాథమిక స్థాయిలో నుంచే సమగ్ర సేవలు అందించాల్సిన బాధ్యత వైద్య మరియు ఆరోగ్య సిబ్బంది పై ఉందని, హైరిస్క్ గర్భిణి స్త్రీలలో సంభవించే రక్తహీనత, హై బీ.పి. ఇతర ఆరోగ్య సమస్యలు ఏమైనా ఉన్నచో ప్రాథమిక స్థాయి లోనే గుర్తించి బర్త్ ప్లానింగ్ ఉన్నత స్థాయి ఆరోగ్య కేంద్రం లో చేయవలెనని, ప్రతి మొదటి కాన్పును హై రిస్క్ కేసు గానే గుర్తించి బర్త్ ప్లానింగ్ చేయవలెనని మరియు సమయానికి రిఫెరల్ చేయడం మరియు ఎమర్జెన్సీ ట్రాన్స్‌పోర్ట్ సౌకర్యం వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అని తెలిపారు. అలాగే, భవిష్యత్తులో మాతృ మరణాలు జరగకుండా ఉండేందుకు జిల్లాలో అన్ని స్థాయిల వైద్యాధికారులు, సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించడం జరిగినది.
ఈ సమావేశంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి డా.ఉమాగౌరి, గారితో పాటు కమిటీ సభ్యులు, డిప్యూటీ డి.ఎం%ఒ%హెచ్.ఓ కీసర డివిజన్ డా.సత్యవతి,
డిప్యూటీ డీ.ఎం. అండ్ హెచ్.ఓ మల్కాజ్గిరి డివిజన్ డా.గీతా,
ప్రోగ్రాం అధికారిని డా. మల్లీశ్వరి,
డా. స్వర్ణలత, గైనకాలజిస్ట్ సంబంధిత ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారులు,సూపర్వైజర్ స్టాఫ్, మహిళ ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు మరియు సిబ్బంది పాల్గొనడం జరిగినది.

## ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల స్కాలర్‌షిప్‌ల కోసం ఎఫ్.ఆర్.ఎస్. అప్‌డేట్ తప్పనిసరి-అదనపుకలెక్టర్‌రాధిక గుప్తా



ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సెప్టెంబర్12:ఎస్సీ, ఎస్టీ ఇంటర్ విద్యార్థుల డిజిటల్ కీ ఫర్ స్కాలర్ షిప్ ఆన్ లైన్ లో ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్ అప్ డేట్ చేస్తేనే జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ వారి ఫోర్టల్ లోనికి వస్తుందని,ఈ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా ఆదేశించారు.
శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశానికి అదనపు కలెక్టర్ హాజరయ్యారు. ఇంటర్ విద్యార్థుల ఎస్సీ, ఎస్టీ స్కాలర్ షిప్ ల దరఖాస్తులకు గాను డిజిటల్ కీ ద్వారా ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్ లో ఆన్ లైన్ లో నమోదు పెండెన్సీ పై మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా జిల్లాలోని జూనియర్ కళాశాల ప్రిన్సిపల్స్ తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మండలాల వారీగా ప్రతి కాలేజీలో పెండింగ్ పై గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన డిజిటల్ థీమ్ ప్రక్రియను విజయవంతం చేయాలని సూచించారు. వారం రోజులలో పోర్టల్ లో నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. కొన్ని కాలేజీలలో ఎక్కువ శాతం పెండింగ్ ఉండడానికి కారణాలు వలన విద్యార్థుల హాజరు శాతం తక్కువగా ఉండడమే నని ప్రిన్సిపల్స్ తెలియజేసారు. ఆన్ లైన్ లో ఇన్ ఆక్టివేట్ నుండి ఆక్టివేట్ చేయడంలో, డ్రా బాక్స్ కు పంపడంలో, ఎస్ ఎస్ సి మెమో ప్రకారం ఆధార్ లో వివరాలు లేకపోవడం వలన కొంత జాప్యం జరుగుతుందని అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఆన్ లైన్ లో సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని అదనపు కలెక్టర్ తెలిపారు. ఇంతే కాకుండా మీ మీ కాలేజీలలో ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని 80 శాతానికి తగ్గకుండా ఉత్తీర్ణత శాతం ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. జూనియర్ కాలేజీలలో అవసరమైన డ్రాగునీరు, లైటింగ్, ఫ్యాన్స్, డ్రైనేజీ, వాటర్ లీకింగ్, విండోస్ వంటి సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే తప్పనిసరిగా పరిష్కరిస్తామని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రతి ఒక్క కాలేజీ ప్రిన్సిపల్స్ ను వారి వారి కాలేజీ సమస్యలను అడిగి తెలుసుకున్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియెట్ అధికారి కిషన్, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి వినోద్ కుమార్, ప్రిన్సిపల్స్ తదితరులు పాల్గొన్నారు.

## బండ నరసయ్య యాదవ్ రాజీనామాతో పార్టీకి పట్టిన పీడ పోయింది.
## పార్టీ మారినంత మాత్రాన బీఆర్ఎస్ కు నష్టం లేదు.
## పార్టీని నమ్ముకున్న వారికి భవిష్యత్తులో మంచి రోజులు.



కోనరావుపేట, ( ప్రజాబలం ), శుక్రవారం రోజున కోనరావుపేట మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ నాయకులు ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో బి ఆర్ ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య మాట్లాడుతూ2001 సంవత్సరంలో బీఆర్ఎస్ పార్టీ నుండి కోనరావుపేట మండల జడ్పిటిసిగా గెలుపొంది, ఈరోజు తన సొంత లాభం కోసం ఉన్న పదవిని కాపాడుకోవడానికి కన్నతల్లి లాంటి పార్టీని విడిచి, కాంగ్రెస్ పార్టీలో చేరిన బండ నరసయ్య యాదవ్ పార్టీని విడిచిపోవడంతో, పార్టీకి ఉన్న పీడ వదిలించని అనుకుంటున్నామని ఆయన అన్నారు. బిఆర్ఎస్ పార్టీని నమ్ముకున్న వారికి త్వరలో మంచి భవిష్యత్తు ఉంటుందని, తమ సొంత లాభం కోసం పార్టీలు మారే గుంట నక్కలు పార్టీలో ఉండే అవసరం లేదని, దాదాపు కొన్ని సంవత్సరాలుగా పార్టీలో చాలా పదవులు అనుభవించి, ఇప్పుడు అధికారంలో బీఆర్ఎస్ ప్రభుత్వం లేదని, తమ సొంత పదవులు కాపాడుకోవడానికి ఇలా కాంగ్రెస్ పార్టీలో చేరడం ఎంతవరకు సమంజసమని ఆయన విమర్శించారు. బండ నరసయ్య యాదవ్ పార్టీ మారినంత మాత్రాన మాకు జరిగే నష్టం ఏమీ లేదన్నారు.
పార్టీ మారిన నాయకులకు త్వరలో జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికలలో కోనరావుపేట మండల ప్రజలు తగిన బుద్ధి చెప్తారని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ దేవరకొండ తిరుపతి, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళలు ఆత్మ విశ్వాసంతో వ్యాపారవేత్తలుగా ఎదగాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ అన్నారు.




వికారాబాద్ ప్రజాబలం ప్రతినిధి సెప్టెంబర్ 12:మహిళలు ఆత్మ విశ్వాసంతో వ్యాపారవేత్తలుగా ఎదగాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ అన్నారు.
శుక్రవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో వీ హబ్ ఆధ్వర్యంలో జిల్లా స్వయం సహాయక సంఘాలు, మహిళా పారిశ్రామికవేత్తలకు " ర్యాంప్ వుమెన్ అక్సెలేరేషన్ ప్రోగ్రాం" పైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.
ఈ అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అదనపు కలెక్టర్ సుధీర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారత కోసం కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే లక్ష్యంగా మహిళలను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. బ్యాంకుల ద్వారా ప్రతి సంవత్సరం పెద్ద మొత్తంలో రుణాలు అందించడం జరుగుతుందని, మహిళలు పొందుతున్న రుణాలచే ఆర్థికంగా ఎదిగేందుకుగాను, కుటుంబాల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని సదుద్దేశంతో వెబ్ హబ్ ద్వారా వ్యాపారాలు చేసుకునే విధంగా శిక్షణతో పాటుగా మెలకువలను ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. బ్యాంకుల నుండి తీసుకున్న రుణాల ద్వారా ఉత్పత్తి రంగంలో రాణించి, తమ నైపుణ్యాన్ని పెంపొందించుకొని ఆదాయాన్ని సమకూర్చుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో వ్యాపారాలు చేసుకుంటూ ముందుకు వెళ్తూ గౌరవంగా బతికేలా తమ చొరవ చూపాలని ఆయన సూచించారు.
డిఆర్డిఓ శ్రీనివాస్ మాట్లాడుతూ.. మహిళల ఆర్థిక అభివృద్ధికి బ్యాంకులు, స్త్రీనిధి ద్వారా సంవత్సరానికి 610 కోట్ల రూపాయల రుణాలు అందించడం జరుగుతుందని వీటిని సద్వినియోగం చేసుకొని మహిళలు వ్యాపార రంగాల్లో రాణించాలన్నారు.
వరల్డ్ బ్యాంక్ మరియు కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ ఎంఎస్ఎంఈ ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ శిక్షణ ద్వారా మహిళలు
వ్యాపారాలు నిర్వహించుకొని ఆదాయపరంగా ఎదిగేందుకు ఎంతగానో తోడ్పాటు అందిస్తుందని ఆయన తెలిపారు. రెండు సంవత్సరాల పాటు కొనసాగనున్న ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎంపికైన మహిళా పారిశ్రామికవేత్తలకు తమ బిజినెస్ అభివృద్ధిని వేగవంతం చేసుకొని తమ ఆదాయాన్ని పెంచుకునే అవకాశం లభిస్తుందని ఆయన తెలిపారు.
వీ హబ్ డైరెక్టర్ జాహిద్ షేక్ మాట్లాడుతూ... టెక్స్ టైల్స్, ఫుడ్ ప్రాసెసింగ్, ఉత్పత్తుల తయారీ, హస్తకళలు వంటి రంగాల్లోని వ్యాపారులకు బిజినెస్ నైపుణ్యాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.
ఈ అవగాహన కార్యక్రమంలో వీ హబ్ అసోసియేట్ డైరెక్టర్ శ్రీ ఊహ, పరిశ్రమల శాఖ జిఎం మహేశ్వర్, వీ హబ్ ప్రాజెక్ట్ మేనేజర్ తాజ్, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సాయి రామ్, అడిషనల్ డిఆర్డిఓ నర్సింలు, మెప్మ పీడి రవి కుమార్, డిపిఎం కొమరయ్య, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు జానకి, మహిళా సంఘాల సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

## విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి
## ముగిసిన ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీలు.







హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి సెప్టెంబర్ 12 జమ్మికుంట పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో నిర్వహిస్తున్న 69వ ఎస్ జి ఎఫ్ పోటీలు మూడు రోజులు ఉత్సాహంగా కొనసాగాయి. శుక్రవారం రోజున ఎస్ జి ఎఫ్ క్లోజింగ్ సెర్మనీ నిర్వహించారు. ఎంఈఓ హేమలత ఆధ్వర్యంలో గెలుపొందిన జట్లకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పట్టణ సీఐ రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలతో శారీరక దృఢత్వం , మానసిక ఉల్లాసం, విద్యార్థులకు ఉపయోగపడుతుందని తెలిపారు. వివిధ పాఠశాల నుండి సుమారు 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విద్య దయ, సెయింట్ థామస్,లోటస్ పాండ్, జడ్.పి.హెచ్.ఎస్ కోరపల్లి, బాయ్స్ హై స్కూల్ , జడ్.పి.హెచ్.ఎస్ వావిలాల, సోషల్ వెల్ఫేర్ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. అండర్ 14 విభాగంలో వాలీబాల్ మొదటి స్థానంలో జడ్.పి.హెచ్.ఎస్ కోరపల్లి, రెండో స్థానంలో సెయింట్ థామస్, అండర్ 17 వాలీబాల్ జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ మొదటి స్థానం, రెండవ స్థానంలో సోషల్ వెల్ఫేర్, అండర్ 14, 17 ఖో ఖో లో మొదటి స్థానంలో సోషల్ వెల్ఫేర్, రెండో స్థానంలో జడ్పీహెచ్ఎస్ కోరపల్లి విద్యార్థులు నిలిచారు, అండర్ 14 కబడ్డీ మొదటి స్థానంలో సెయింట్ థామస్, రెండవ స్థానంలో సోషల్ వెల్ఫేర్, అండర్ 17 కబడ్డీ మొదటి స్థానంలో విద్యోదయ, రెండో స్థానంలో జడ్.పి.హెచ్.ఎస్ కోరపల్లి నిలిచాయి.గెలుపొందిన విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికైనట్లు మండల ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ శ్రీలత తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్, కోరపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, పిడి శ్రీనివాస్, ప్రేమలత, రేణుక, వివిధ పాఠశాల పీటీలు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలల సిబ్బందికి వేతనాన్ని అందించిన శ్రీరంగం ఫౌండేషన్




కూకట్పల్లి (ప్రజాబలం) సెప్టెంబర్ 12: కూకట్ పల్లి నియోజకవర్గంలోని కేపీహెచ్‌బీ కాలనీ రోడ్ నం. 2, వివేకానగర్ ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మీనాకుమారి, సృజనల అభ్యర్థన మేరకు ఉపాధ్యాయులకు వేతనం ఇవ్వమని శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా. సత్యం శ్రీరంగం ని కోరగా అందుకు శ్రీరంగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2025%-%2026 విద్యా సంవత్సరం మొత్తం ప్రతి నెల వేతనాన్నిస్తామని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఆగష్టు నెల వేతనాన్ని12 వేల రూపాయలు చొప్పున ముగ్గురు ఉపాధ్యాయులకు చెక్కుల రూపంలో మాదాపూర్ లోని కార్యాలయంలో శ్రీరంగం ఫౌండేషన్ కో చైర్మన్ ఇందుమతి శ్రీరంగం చేతులమీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరంగం ఫౌండేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సిఎం పైలెట్ ప్రజావాణి కార్యక్రమం – జిల్లా స్థాయి అప్పీల్స్ పరిశీలన

## జిల్లా పాలనాధికారి రాజర్షి షా



అదిలాబాద్ ప్రజాబలం ప్రతినిధి: జిల్లా శుక్రవారం శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సిఎం పైలెట్ ప్రజావాణి జిల్లా స్థాయి కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన అప్పీల్ దరఖాస్తులను జిల్లా పాలనాధికారి రాజర్షి షా స్వయంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా మండల్ లెవెల్ లో పరిష్కారం కాని దరఖాస్తులు జిల్లా లెవెల్ లో పైలెట్ ప్రజావాణి నిర్వహించడం జరిగింది.

ఇందులో నార్నూర్, ఉట్నూర్, జైనథ్, అదిలాబాద్ రూరల్ కు సంబంధించిన 38 మంది అర్జీదారులు తమ అర్జీలతో సమస్యల పరిష్కారానికి కలెక్టర్ కు విన్నవించారు.

ఈ కార్యక్రమం ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 3.00 గంటల వరకు కొనసాగింది.

ఆయా శాఖలకు, రెవెన్యు కు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించి దరఖాస్తుదారుని యొక్క సమస్య ను బట్టి పరిష్కారానికి వారం, పక్షం, నెల రోజులలో దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి నిర్దిష్ట కాలపరిమితి లోపల పరిష్కారం చూపాలని సంబధిత అధికారులను ఆదేశించారు.

దరఖాస్తుదారులతో జిల్లా కలెక్టర్ నేరుగా మాట్లాడి వారి సమస్యలపై వివరాలు సేకరించారు.

ఈ సందర్భంగా వివిధ రకాల ఆయా శాఖల అర్జీదారుల దరఖాస్తులు

| | |
|---|---|
| రెవెన్యు | 15 |
| వ్యవసాయ శాఖ. | 11 |
| మిషన్ భగీరథ. | 5 |
| విద్యుత్. | 5 |
| పెన్షన్. | 3 |

ఈ పైలెట్ ప్రజావాణి లో ట్రైనీ కలెక్టర్ సలోని, సీఈవో జితేందర్ రెడ్డి, %ఱ=ఙా% రవీందర్, సంబధిత అధికారులు, అర్జీదారులు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పౌర సంబంధాల అధికారిణి అదిలాబాద్ గారి చే జారీ చేయనైనది.

# శుక్రవారం జిల్లా క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా మహిళా శిశు సంక్షేమశాఖ అధికారులతో సమీక్ష సమావేశం



అదిలాబాద్ ప్రజాబలం ప్రతినిధి: శుక్రవారం జిల్లా క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా మహిళా శిశు సంక్షేమశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.

సమావేశంలో నూతన అంగన్వాడీ భవనాలు (%చీ=ఖ+ు% మరియు %ళావీ జీూలీవీూ=%% పథకాల కింద), కొత్త గ్రామ పంచాయతీ భవనాలు, కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్సులు, పాఠశాలల మరుగుదొడ్లు, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ యూనిట్లు, సెగ్రిగేషన్ షెడ్లు, తాగునీరు, విద్యుత్ వంటి అవసరమైన మౌలిక సదుపాయాలు అంశాలపై సంక్షిప్తంగా క్షేత్రస్థాయిలో సమీక్ష నిర్వహించారు

పిఎం జన్మన్ 25

చిల్డ్రన్ హోమ్,

Egs 51 కొత్త అంగన్వాడి కేంద్రాల నిర్మాణాలలో టెండర్ ప్రక్రియ, కొన్ని నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగిందని అన్నారు.

అంగన్వాడీ కేంద్రాలలో మౌలిక సదుపాయాల ప్రాముఖ్యతను కలెక్టర్ ప్రత్యేకంగా హైలైట్ చేస్తూ, అంగన్వాడీ భవనాల్లో మరుగుదొడ్లు, తాగునీరు, విద్యుత్ వంటి అవసరమైన సౌకర్యాలు తప్పకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రాలలో నిర్మిస్తున్న టాయిలెట్స్ నిర్మాణ పనులు అన్ని అంగన్వాడి కేంద్రాలలో పూర్తయిన వివరాలు, ఇంకా పెండింగ్ లో ఉన్నవివరాలను తెలుసుకొని నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు.

టాయిలెట్స్ చిన్నారులకు అందుబాటులో ఉండే విధంగా నిర్మించాలని, టెండర్లు కాని పనులకు టెండర్ల ప్రక్రియ కు చర్యలు గైకొనాలని తెలిపారు అలాగే, కొత్తగా ఏర్పాటు చేయబోయే పిల్లల సంరక్షణ సంస్థలు (%జప్రశ్రీః ఖుతీవ ×అిఛ్‌ఱశీఅం%) పై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

నిధుల మంజూరుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని అన్నారు.

ఈ సమావేశంలో DRDO రవీందర్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఇంచార్జ్ అధికారి మిల్కా %వవజూతీ% శివరాం,, పీడీఓలు, ఇంజినీరింగ్ విభాగాల అధికారులు, ఇతర సంబంధిత అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పౌర సంబంధాల అధికారిణి అదిలాబాద్ గారి చే జారీ చేయనైనది.

# 13వ తేదీన(నేడు) జాతీయ లోక్ అదాలత్

## కక్షిదారులు వినియోగించుకోవాలి

### జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్ పర్సన్, న్యాయమూర్తి పీ నీరజ

రాజన్న సిరిసిల్ల జిల్లా సెప్టెంబర్ – 12 (ప్రజా బలం ప్రతినిధి)ఈ నెల 13వ తేదీన శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించ నున్నట్లు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్ పర్సన్, న్యాయమూర్తి పీ నీరజ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జిల్లా కోర్టు కాంప్లెక్స్ లో ఉదయం 10.30 గంటల నుంచి జాతీయ లోక్ అదాలత్ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. కక్షిదారులు వారి యొక్క సివిల్, క్రిమినల్ కేసులు పరిష్కరించుకోవాలని సూచించారు. జాతీయ లోక్ అదాలత్ ను వినియోగించుకోవాలని జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్ పర్సన్, న్యాయమూర్తి పీ నీరజ పిలుపు నిచ్చారు.

# తిరుపతి చేరుకున్న తెలుగు విద్యార్థులు

రేణిగుంట నేపాల్ లో చిక్కుకున్న తెలుగు విద్యార్థులు, పర్యాటకులను ప్రభుత్వం ఏపీకి తీసుకొచ్చింది. నేపాల్ నుంచి ప్రత్యేక విమానంలో విశాఖపట్నం కు విద్యార్థులు, పర్యాటకులు వచ్చారు. రాయలసీమ ప్రాంతానికి చెందిన విద్యార్థులు, పర్యాటకులను ఇండిగో విమానంలో విశాఖపట్నం నుండి తిరుపతికి చేరుకున్నారు. రాత్రి 9.30. నిమిషాలకుగంటలకు రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయంకి 40 విద్యార్థులు, పర్యాటకులు చేరుకున్నారు. అక్కడ నుంచి ప్రత్యేక వాహనాల్లో స్వస్థలానికి చేరవేసారు.

# జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, పంచాయతీరాజ్ శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



సెప్టెంబర్ 12, 2025 – నిర్మల్ ప్రజాబలం ప్రతినిధి: జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, పంచాయతీరాజ్ శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశించారు.

శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖల పనుల పురోగతిని సమీక్షించిన కలెక్టర్, అంగన్వాడి భవనాలు, పాఠశాలల మరుగుదొడ్లు, ఉపాధి హామీ నిధుల ద్వారా చేపట్టిన పనులపై అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అధికారులు స్వయంగా పనులను పర్యవేక్షించి, ప్రజలకు ఉపయోగపడేలా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. అభివృద్ధి పనులన్నింటిని సమయానికి పూర్తి చేయడంలో ఎటువంటి అలసత్వం ప్రదర్శించవద్దని స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో డిఆర్డిఓ విజయలక్ష్మి, పంచాయతీ రాజ్ ఈఈ చందునాయక్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శుక్రవారం వివి ప్యాట్ , ఈవీఎంల గోదాము ను తనిఖీ చేశారు.



జయశంకర భూపాలపల్లి ప్రజాబలం ప్రతినిధి: జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శుక్రవారం వివి ప్యాట్ ఈవీఎంల గోదాము ను తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా గోదాములో భద్రపరచిన వివి ప్యాట్ యంత్రాలు, ఈవీఎంల భద్రత, సాంకేతిక పరమైన అంశాలను పరిశీలించారు. భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరా పర్యవేక్షణ, సీల్ వేసిన తాళాలను సమగ్రంగా పరిశీలించారు. గోదాముల వద్ద ఎలాంటి లోపాలు లేకుండా పటిష్టమైన భద్రత ఉండాలని, పర్యవేక్షణ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం పర్యవేక్షకులు అబ్బాస్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించాలి

## మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్



హుజూరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి సెప్టెంబర్ 12జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో మహిళలు ముందడుగు వేసి అభివృద్ధిని సాధించవచ్చని మున్సిపల్ కమిషనర్ అన్నారు. శుక్రవారం జీవన జ్యోతి పట్టణ సమాఖ్య సమావేశానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ పట్టణంలో మహిళలు తీసుకొనే లోన్ తో ఆర్థికంగా ఎదగాలని, జమ్మికుంట మున్సిపాలిటీ ప్లాస్టిక్ నిర్మూలనకు మహిళలు ముందడుగు వేస్తే సంపూర్ణంగా నిర్మూలించవచ్చని ఆయన అన్నారు. మహిళ సంఘాలలో ఉన్న సంఘ సభ్యులకు జ్యూట్ బ్యాగ్స్ అందించామని, మహిళలు కూరగాయలకు, ఎటువంటి షాపింగ్ లకు వెళ్లినప్పుడు వాటినే ఉపయోగించాలని ప్లాస్టిక్ కవర్లను పూర్తిగా నిర్మూలించాలని ఆయన సూచించారు. మహిళలు సంఘం నుండి తీసుకొనే లోన్ ఇప్పటి వరకు 20.00 లక్షలు, ఆది కోటి రూపాయల వరకు తీసుకోవాలని, మహిళలు ఆ లోన్ తో ఆర్థికంగా వారి కాళ్లపై వారు నిలబడే స్థాయికి ఎదగాలని కమిషనర్ మహమ్మద్ అయాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఈ శ్రీకాంత్, జీవన జ్యోతి పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు రాణి, కార్యదర్శి మౌనిక, కోశాధికారి గీత, సి.ఎల్. ఆర్పిలు జ్యోతి, మంజుల, టిఎల్ ఫ్ ఆర్పి సరళ తో పాటు సమాఖ్య అధ్యక్షులు పలువురు పాల్గొన్నారు.

# రాజన్నను దర్శించుకున్న సినీ నటుడు చిన్న.



వేములవాడ టౌన్, ( ప్రజాబలం ), శుక్రవారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లోని దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన శ్రీ రాజరాజేశ్వర స్వామిని తెలుగు చలనచిత్ర నటుడు, బుల్లితెర యాక్టర్, "చిన్న " స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం నాగిరెడ్డి మంటపంలో వేదపండితులు, అర్చకులు వేదాశీర్వచనం అందజేశారు. దేవస్థానం అధికారులు స్వామి వారి శేష వస్త్రాన్ని కప్పి, లడ్డు ప్రసాదాన్ని అందజేశారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com